
Registered No. H. 373.

ఆంధ్ర ప్రదేశ్






సంపుటి 3

సంచిక 10

ఆగస్టు, 1959 - భాద్రపదము,

శాలివాహన శకము—1881.

ఆంధ్ర ప్రదేశ్ సమాచార పౌరసంబంధముల శాఖచే



కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ 1959 వ సంవత్సరము
జూలై నెల 22 వ తేదీన హైదరాబాదు ఉస్మానియా వైద్య కళాశాలలో
నర్సింగు కళాశాలకు శంఖుస్థాపన చేశారు.

ఆంధ్ర ప్రదేశ్

సంపుటి 3 | ఆగస్టు. 1959 | సంచిక 10
భాద్రపదము, శాలివాహన శకము-1881

విషయసూచిక

ముఖచిత్రం

పల్లెటూరి పిల్లలకు ఆటల సౌకర్యాలు (హైదరాబాదు జిల్లా, ఉప్పల్ సంక్షేమ విస్తరణ ప్రాజెక్టు క్రింద సమకూర్చబడినవి).

చందా వివరాలు :

సంవత్సరానికి	2 రూపాయల 16 నయా పైసలు
విడి ప్రతి వెల	18 నయా పైసలు

Edited and Published by the Director of Information and Public Relations, Hyderabad
Printed by the Director of Printing, Andhra Pradesh, at the Government Press, Kurnool

స్వాతంత్ర్యదినోత్సవ శుభసమయంలో

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు దిగువ సందేశం యిచ్చారు.



ముఖ్యమంత్రి.

ఆంధ్ర ప్రదేశ్ ఇప్పుడు మూడవ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంటున్నది. అతి ప్రధానమయిన ఈ మూడు సంవత్సరాలలోనూ నూతన వ్యవస్థ క్రింద పరిస్థితుల స్థిరీకరణకై మనం ఎంతో కృషి చేయవలసివచ్చింది. దానితోపాటు వివిధ రంగాలలో అభ్యుదయకరమయిన చర్యలనుకూడ తీసుకున్నాం. ఇప్పుడు సింహావలోకనంలో సాధించిన ఫలితాలకు న్యాయంగా మనం గర్వించవచ్చు. మన రాష్ట్రం దేశంలోని మిక్కిలి పెద్ద రాష్ట్రాలలో నాలుగవది. ఇక్కడ మనం చేజేతుల తెచ్చిపెట్టుకున్న ఇబ్బందులేమీ లేవు. ఆ విషయంలో మన రాష్ట్రం సాటిలేనిది. ఇక్కడ పౌర సంబంధమయిన అలజడి లేదు. ఇది మన ప్రజానీకం వివేకం, శాంతిప్రియత్వం, సహనం, పరస్పర సహాయం మున్నగు సద్గుణాలను వేనోళ్ల చాటుతున్నది. అయితే ప్రకృతిమాత్రం అప్పుడప్పుడు మనని చిన్నచూపుచూస్తున్నది. ప్రకృతి శక్తుల విజృంభణవల్ల ఒక్కొక్కప్పుడు బాగా నష్టపోతున్నాము. కాని మనప్రజానీకం ఓరిమి సహనాలవల్ల అటువంటి కష్టాలను కూడా గట్టెక్కగలుగుతున్నాం. అనుభవం నుంచి గుణపాఠాలు నేర్చుకుని, భవిష్యత్తులో అట్టి నష్టాలు సంభవించకుండా ముందు జాగ్రత్తలు, నిరోధచర్యలు తీసుకుంటున్నాం.

"ఎరువుల కర్మాగారాన్ని మనం సాధించాము"

ప్రణాళికలోలేని పనులనుకూడా ప్రభుత్వం ఎట్లా జరిపిస్తున్నదో రాష్ట్ర ముఖ్యమంత్రి వివరణ

"ప్రణాళికలోవున్నపనులను చేయించడం ఏమంత గొప్పకాదు. ప్రణాళికలోలేని పనులను చేయించినప్పుడే ప్రభుత్వంయొక్క గొప్పతనం బైట పడుతుంది. తిరుపతిలో శ్రీవెంకటేశ్వర విశ్వ విద్యాలయం, కర్నూలులో వైద్య కళాశాల-ఇవి మన ప్రభుత్వం సాధించిన ప్రణాళికలో లేని కార్యాలు. వీటినిబట్టి ప్రభుత్వం ప్రణాళికలోలేని పనులనుకూడా సాధించడానికి ఎలా కృషిచేస్తూవున్నదో వ్యక్తమవుతుంది", అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు రాష్ట్ర శాసనసభలో గవర్నరు ప్రసంగంపై నాలుగు రోజులు జరిగిన చర్చకు 1959 ఆగస్టు 1 వ తేదీన సమాధానమిస్తూ అన్నారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో యింకా యిలా చెప్పారు.

"ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక ఆహారమండలం రెండు మూడు నెలల్లో ఏర్పాటుకావచ్చు. కేరళకు బియ్యం కావాలి కాబట్టి కొంత యిద్దాము. ప్రత్యేక మండలమైతే అయిదు లక్షల టన్నులవరకు రాష్ట్రం యివ్వగలుగుతుంది. చౌక దుకాణాలు అవసరమైన చోట్ల జంట నగరాలలో ఏర్పడుతున్నాయి. అక్టోబరు ఆఖరుదాకా కొంత గడ్డుగావున్నా ఒక లక్ష టన్నులు లోటుప్రాంతాల కోసం తెచ్చి యిస్తాము.

"పోచంపాడు ప్రాజెక్టు, శ్రీశైలం ప్రాజెక్టు, ఎరువుల ఫ్యాక్టరీ ఇవన్నీ సాధ్యమయ్యేవా అని విమర్శకులన్నారు. ప్రణాళికలో వున్న అంశాలను అమలు జరుపడం పెద్ద విషయం కాదు. ప్రణాళికలో లేనివి చేస్తేనే ప్రభుత్వం యొక్క పట్టుదల తెలుస్తుంది. శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయం పెడతామంటే అంతా నవ్వారు. శ్రీ వెంకటేశ్వరుని దయవుంది. వద్దన్నవారే సహాయం చేశారు. కొద్దికాలం అవుతే అది అన్ని విశ్వ విద్యాలయాలకంటే ముందుకు పోతుంది. అట్లాగే కర్నూలులో వైద్య కళాశాలకోసం కృషి చేశాము. ప్రణాళికలో అదిలేదు గనుక వీలులేదని కొందరన్నారు. కాని కేంద్ర సహాయం లేకున్నా పెడతామని ఏర్పాట్లు సాగించాము. కేంద్ర మంత్రి కర్మార్కర్‌గారు వచ్చి మంచి సహాయం యిచ్చారు. అట్లాగే భద్రాద్రివద్ద గోదావరిపై వంతెన. పడవ ప్రమాదంలో పోయిన రెండు వందలమంది ఆత్మశాంతికోసం వంతెన కడతామని నేను ఈ స్థానం నుంచే చెప్పాను. అది ప్రణాళికలో వున్నది కాదు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చాము. కేంద్రం యిప్పుడు రూ 20 లక్షలు యివ్వడానికి అంగీకరించింది. పని మొదలు పెట్టాలని ఉత్తర్వులు జారీచేశాము.

"ఎరువుల కర్మాగారం ఆంధ్ర ప్రాంతానికి అవసరమనీ, కొత్తగూడెంలోనో, బెజవాడలోనో పెట్టమని అడిగాము. మనది వ్యవసాయ రాష్ట్రం. పెద్దపెట్టుబడిదార్లు లేరు. దీనికి రూ 20 లక్షలే కేటాయించారని కొందరు ఆక్షేపిస్తున్నారు. మేము సన్నాహాలు చేస్తున్నాం. అందువలన ఈ యేడాదిలోపల యంత్రాల కోసం ఉత్తర్వులు యివ్వగలుగుతున్నాం. మనప్రయత్నం మనం చేసినప్పుడే కేంద్రం దీన్ని తృతీయ ప్రణాళికలో చేర్చడానికి సుముఖంగా మారుతుంది. శ్రీ వి. టి. కృష్ణమాచారిగారు శ్రీ జైన్‌గారు దీనికి ఆమోదం తెలుపుతున్నారు. ఎరువుల కర్మాగారాన్ని మనంసాధించాము. రెండు మూడేళ్లలో మనకు ఎరువులు లభిస్తాయి. (హర్షధ్వానాలు.)

పోచంపాడు ప్రాజెక్టు

"పోచంపాడు ప్రాజెక్టు పని త్వరలో ప్రారంభమవుతుంది. హైద్రాబాదు ప్రభుత్వం దేవనూరు ప్రాజెక్టును రెండో ప్రణాళికలో కట్టాలని నిర్ణయించింది. దీనికి ఖర్చు రూ 10 కోట్లు. రెండో ప్రణాళికలో రెండు కోట్లు దీనికోసం కేటాయించారు. నిజాం

సాగర్‌నుంచి వచ్చే విద్యుచ్ఛక్తిని స్థిరీకరించి నీటి సౌకర్యాన్ని ఎక్కువ చేయడం దీని లక్ష్యం. అయితే యింతకంటె కొంచెం హెచ్చు ఖర్చుతో గోదావరిపై పెద్ద ప్రాజెక్టు కట్టవచ్చు. వెనుకబడిన తెలంగాణాలో దీనివల్ల ఆరు జిల్లాలు సస్యశ్యామలమవుతాయని మొన్న గోష్ఠికివచ్చిన కేంద్ర ఇంజనీర్లు, మన ఇంజనీర్లు ఒప్పుకున్నారు. పోచంపాడుకు రూ 15 కోట్లు అవుతాయి. దేవనూరుకు బదులు పోచంపాడును నిర్మిస్తే ఇంకా రూ 5 కోట్లు ఎక్కువవుతాయని ప్లానింగు కమీషన్ సభ్యులు శ్రీ [illegible] [illegible] అడిగారు. అలాగే ఒప్పుదల చేసుకున్నాము. మూడు దశలుగా పెట్టుకున్నాము. మొదట ఒకటే ప్రాజెక్టుగా పోచంపాడును ఆలోచించండి అంటే వారు సుముఖ భావం వ్యక్తం చేశారు. ఈ యేడో వచ్చే యేడో ఆపని మొదలవుతుంది. ప్రతి సభ్యుడు యిది నాప్రాజెక్టు, దీనికి నేను సహాయం చేస్తాను అని చేయూత నివ్వాలి. ఇది యావదాంధ్రకూ లాభించే ప్రాజెక్టు. డెల్టా భూములకు పదిహేను రోజులు ముందుగా నాట్లకు నీరు యివ్వండి: అందుకు, ప్రాజెక్టు కట్టండి; అప్పుడు ఎకరానికి మూడు బస్తాలు ఎక్కువ పండిస్తామని కీ॥ శే॥ కళా వెంకటరావుగారు అంటూ వుండేవారు. ఇప్పుడు గోదావరి డెల్టాలో రెండో పంటకు నీరు ప్రతి యేడు సరిగా అందటంలేదు. పోచంపాడు ప్రాజెక్టు వస్తే రెండు లక్షల ఎకరాలను రక్షించామని మనం సంతోషించవచ్చు. ఈ ప్రాజెక్టురావాలని ఆంధ్ర ప్రజల, సభ్యుల అభిమతం.

"విద్యుచ్ఛక్తి సరఫరాలో మనం వెనుకబడివున్నాం. సీలేరు ప్రాజెక్టు ఒరిస్సా ప్రభుత్వంతో భేదాభిప్రాయంవల్ల ఆగిపోయింది. మొన్న జరిగిన ఇంజనీర్ల గోష్ఠిలో ఆంధ్ర, ఒరిస్సా, కేంద్ర ఇంజనీర్లు సమావేశమైనారు. సీలేరు ప్రాజెక్టుకు కావలసింది 14 వందల క్యూసెక్కులు మాత్రమే. ఇంకా రెండు వేల క్యూసెక్కులు మిగిలివుంటుంది. కాబట్టి దీన్ని వాడుకోవడానికి ఎవరికి అడ్డు అక్కరలేదు. ఈ విషయమై వ్రాశాము. ఒరిస్సా ప్రభుత్వం అంగీకరిస్తుందని నా విశ్వాసం.

శ్రీశైలం ప్రాజెక్టు

"ఇచ్చంపల్లి గోదావరిపై పెద్ద ప్రాజెక్టు. ఇది మూడు రాష్ట్రాలకు సంబంధించిన వ్యవహారం. దీనివల్ల బొంబాయి రాష్ట్రంలో మధ్య ప్రదేశ్‌లో కొంత ప్రాంతము మునుగుతుంది. ఏరాష్ట్రంతో సంబంధించని విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు మనకులేదు. శ్రీశైలం ప్రాజెక్టుతో మనకు ఎవరితోనూ తగాదాలేదు. కృష్ణా జలాలు మనకు పూర్ణంగా వినియోగం కావాలి. ఇచ్చంపల్లి తరువాత కట్టుకోవచ్చు. మన ఇంజనీర్లు పథకం తయారుచేశారు. ఈ పథకం అచ్చు ప్రతి అందగానే నేను, మన నీటి పారుదల మంత్రి ఢిల్లీకి వెళ్లి మాట్లాడి వస్తాం. సిద్ధేశ్వరం ప్రాజెక్టువల్ల ప్రయోజనం పొందే ప్రాంతాలకు కూడా దీనిద్వారా ప్రయోజనం కలిగించవచ్చు.

"నాగార్జున సాగర్ ఆంధ్రులందరు గర్వించదగిన ప్రాజెక్టు. ఆంధ్రలో పుట్టిపెరిగిన ఇంజనీర్లు దీన్ని కడుతున్నారు. ఇంకా రూ 4 కోట్లు హెచ్చుగా కేటాయించినా ఖర్చుచేయగల స్థితిలో పని జరుగుతూవుంది. ఇంతలో గాడ్గిల్ సంఘం వచ్చింది. శ్రీశైలం ఎత్తు పెంచాలి, నాగార్జునసాగరం ఎత్తు తగ్గించాలి అని వారన్నారు. అందువల్ల ఖర్చు కలిసివస్తుందట. కాని శ్రీశైలం ప్రాజెక్టు ఎత్తు పెంచినందువల్ల కొన్ని వేల ఎకరాలు నీట మునుగుతాయి. కాని [illegible] వారు ఆలోచించి ఎల్లాగైనా నాగార్జున సాగరం, శ్రీశైలం ప్రాజెక్టులు అనుకున్న ప్రకారం ముగించవలసిందే.

"కృష్ణలో నీరువుంటేనేగదా సంజీవరెడ్డి అయినా మరెవ్వరైనా యింకోచోటికి ఇవ్వగలిగేది? కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు పోయింది. దాన్ని మరచిపోయాం. కృష్ణా గోదావరి జలాల సద్వినియోగ పథకాన్నిగురించి ఒకపరిష్కారమార్గం చెప్పమని మొన్న గోష్ఠికి వచ్చిన ఇంజనీర్లను కోరాను. దానిపై కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు అని కొందరు ఆపోహపడుతున్నారు. ఎవ్వరైనా నీరు ఇవ్వమన్నా అంత తేలికా? మన ప్రభుత్వం నిద్రపోవటం లేదు. ఈ విషయంలో ఆపోహలు వద్దు.

సహకార వ్యవసాయం

"సహకార వ్యవసాయాన్ని పెద్దభూతంగా చూపుతూవున్న మిత్రులు కొందరు వేరే పార్టీపెట్టారు. పోయిన కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో ఈ సహకార వ్యవసాయం ప్రస్తావనవుంది. ఇది కొత్తది కాదు. అయితే ఏదో కారణం చెప్పి పార్టీలు మారుస్తూ వుంటారు. నేను రైతును. మనం సహకారసంఘంలో చేరితే మన వాటాలు యిష్టంవచ్చినప్పుడు అమ్ముకోవచ్చు, అట్లాగే కొద్ది భూమివున్నవారుచేరినా ఇష్టంలేకుంటే బయటకువచ్చి వేయవచ్చు, నిర్బంధంవుండదు. కాబట్టి నినాదాలకు మోసపోవద్దని విన్నవించుకుంటున్నాము.

"గోదావరి జిల్లాలో తమ్మిలేరుకు రిజర్వాయరు మంజూరవుతుంది. బుడమేరు పని సాగుతున్నది. గోదావరి వరదల విషయం చర్చించి కావలసిన సహాయం చేద్దాం. సోమశిల ప్రాజెక్టు, కావలి-కనుపూరు కాలువకూడా వస్తాయి, నిరాశ వద్దు. కాస్త ఆలస్యం అవుతుంది. అన్ని నదులను అదుపుచేసి వినియోగిస్తాం.

"రాష్ట్రంలో వస్తున్న ఆదాయంలో సగ భాగం నూటికి ఒకరు అయిన ఉద్యోగులపైననే ఖర్చు అవుతూవుంది. ఈ సంగతి బాగా గమనిస్తే ప్రజలు హర్షించరు. కనుకనే నేను ఉద్యోగులపై ఖర్చు మరీ పెరగకూడదని అంటూవుంటాను.

"మీరంతా యీ తీర్మానాన్ని బలపరచి ఆమోదించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

—⁎—

చెఱకుపంట అభివృద్ధి

అఖిల భారత చెఱకు పంట పోటీలో కృష్ణా, తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన అభ్యుదయ రైతులు శ్రీ వై. వెంకటాచలం, శ్రీ ఎమ్. సత్తిరాజులకు వరుసగా ప్రథమ, ద్వితీయ బహుమతులు వచ్చినవి. సఫలమయిన వారి అనుభవం ఆధారంగా వారు తోటిరైతులకు మిక్కిలి వుపయోగకరమయిన కొన్ని సూచనలు చేస్తున్నారు.

(శ్రీ యలమంచిలి వెంకటాచలం, బొడ్డపాడు, కృష్ణా జిల్లా).

చెఱకు పంట ముఖ్యమగు వాణిజ్య పంటలలో నొకటి. సరియైన పద్ధతిలో వ్యవసాయము చేసినచో దీనివలన రైతుకు మంచి ఆదాయము లభించగలదు. కాని సంవత్సరము పొడవునా ఈ పంటకు సరియైన దోహదముచేసి తగిన శ్రద్ధ చూపించవలయును.


కృష్ణా జిల్లాలో ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీ స్థాపించిన తరువాత రైతులకు చెఱకు వ్యవసాయము అలవాటయినది. ముఖ్యముగా ఫ్యాక్టరీకి పంపించుటకే చెఱకును రైతులు పండించుచున్నారు. సారవంతమైన భూమి, మంచి నీటి వసతులు కలిగి మురుగు పోవుటకు అవకాశముకలిగిన పరిస్థితులలో ఎక్కువైన చెఱకు పంట లభించగలదు. గవర్నమెంటు చెఱకు అభివృద్ధి శాఖవారు చెప్పిన సలహాలను పాటించి శాస్త్రీయ పద్ధతులలో చెఱకును సాగుచేసి **1956-57** సంవత్సరములో ఎకరమునకు **115** టన్నుల చెఱకు పంటను పండించగలిగితిని. దానికి ప్రతిఫలముగ రాష్ట్రమందలి మొదటి బహుమానము, దక్షిణ భారతదేశమునందలి మొదటి బహుమానము నూతు లభించినవి.

ఈ చెఱకు వేయుటకు కొంచెము ఎత్తైన సారవంతమగు భూమిని చూసి కృషిచేయనారంభించితిని. ఈ చేను సాధారణముగ వరి నారుమళ్లువేయు సారవంతమగు నేల కలిగియున్నది. మన్ను అచ్చమగు రేగడి కాక కొంచెము యిసుకపాలుతో కలసినది. అందుచేత నీరు త్వరితముగా యింకిపోవుటకు అవకాశముండెను. వరిపంట కోతలవగానే డిశంబరు నెల నుంచి జనవరి నెల వరకు ఏడుసార్లు దుక్కి చేసితిని. ఇందులో మొదటి రెండుసార్లు లోతుగా పోవు యినుప నాగళ్లతోను (విక్టరీ నాగలి) తరువాత దేశవాళీ నాగలితోను దున్నడం జరిగింది. తరువాత రెక్కల నాగలితో 3′–4″ దూరమున లోతైన సాళ్లుతీయబడినవి. అనువైనచోట్ల మురుగు పోవుటకు అవకాశముగా లోతైన కాలువలుకూడా త్రవ్వబడినవి.

ఈ సాళ్లలో ఎకరమునకు 20 బళ్ల చొప్పున బాగుగా చివికిన పశువుల ఎరువునువేసి మట్టిలో కలిపినాము. ఫిబ్రవరి నెల మధ్య భాగములో ఎకరమునకు 15,000 ముచ్చెలను కాలువలలో నాటినాము. ఈ విత్తనపు ముచ్చెలు పురుగు పుట్రలేని లేవడితోట నుండి యెంచితీసుకొనబడినవి. నాటుటకుముందు యీ ముచ్చెలను మైలతుత్తపు ద్రావకములోముంచి తీసినాము.

ఈ పంటకు 45 వ రోజున 220 పౌ॥ అమోనియం సల్ఫేటును, 640 పౌ॥ ఆముదము పిండిని మిశ్రమములో కలిపి మొక్కల మొదళ్ల నేలలోను వేయించినాము. తిరిగి రెండవ దఫా 1,600 పౌ॥ వేరుశనగ పిండిని, 240 పౌ॥లు యూరియాను కలిపి జూన్ నెలలోవేసి కొంచెము మన్ను ఎగ తోయించినాము.

నాటినది మొదలు కలుపుతీతగొప్పు సకాలములోచేసి నీటి ఎద్దడి ఏమి తగులకుండ పంటను కాపాడితిమి. ఏప్రిల్ నెలలో 2 తూర్లు D. D. T. అను మందును పురుగుల బాధలులేకుండా ఉండుటకు చల్లించినాము. జూలై నెలలో మురుగుకాలువలు లోతుచేసి ప్రతి వరుసకు హెచ్చుగా మన్ను ఎగతోసి చెఱకు పడిపోకుండావుండునట్లు చూడవలెను. చెఱకు బాగా పెరిగిన తరువాత ఆగస్టు నెలాఖరునను, అక్టోబరు మొదటి వారములోను రెండు వరుసలను దగ్గరగా చేర్చి జడ చుట్టుఅల్లించి చెఱకును నిలబెట్టితిమి. చెఱకు బాగా పెరుగుటచేత అక్కడక్కడ వెదుళ్లను యీ జడవరుసలో ఎకరము



శ్రీ వెంకటాచలం మొదటి బహుమతిని స్వీకరిస్తున్నారు (బహుమతులు మైసూరులో జరిగిన 5 వ జాతీయ కర్షక మహాసభ సందర్భంలో కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎ. పి. జెయిన్ పంచిపెట్టారు.)

నకు వెయ్యి వెదురు వాసములు నాటించినాము. అవసరమైనప్పుడల్లా నీరుపెట్టుచూ, చెఱకు పడిపోకుండా జాగ్రత్తవహించుటచేత చక్కని పంట తయారయి, ఎకరమునకు 115 టన్నుల ఫలితము నిచ్చినది వేసిన రకము కో 527. ఈ తోటను ఏప్రెల్ నెలలో కొట్టించినాము.

ఈ పైనచెప్పిన వివరములు ప్రత్యేక చెఱకు సిబ్బందివారి ఆదేశము ననుసరించి పంటను పండించుటకు కృషిచేసినాము. ఈ తోటను సాగుచేయుటలో సుమారు రూ 2,000 లు ఖర్చయి రూ 2,600 లు నికరాదాయము లభించినది. కావున తోటి రైతుసోదరులు యీ పై అనుభవములను గమనించి లాభమును పొందుదురని ఆశించుచున్నాను.


(శ్రీ మన్యం సత్తిరాజు, సామర్లకోట,
తూర్పు గోదావరి జిల్లా).

గోదావరి ప్రాంతంలో చెఱకు అనాదినుండి వచ్చుచున్న ముఖ్యమగు పంట. ఈ జిల్లాలోని బెల్లపు అచ్చులు వానిని నిలువచేయు గోదాములు ప్రసిద్ధమైనవిగా అందరకు తెలిసినవే.

చెఱకు పంట పండించుటకు చక్కని వ్యవసాయము అత్యవసరము. సామర్లకోట చెఱకు ప్రసార కేంద్రము వచ్చినప్పటినుండియు రైతులు క్రొత్త చైతన్యమును పొంది శాస్త్రీయ పద్ధతులను పరిస్థితుల కనుగుణముగా అవలంభించి ఎక్కువ లాభమును పొందుట కారంభించిరి. నేను కూడా అట్టి వారిలో ఒకడను. 1951-52 సంవత్సరము నుండియు రాష్ట్రములో మూడు సార్లు నాకు ప్రథమ బహుమానము లభించినది. ఈ రీతిగా వేయు చెఱకు పంటలో 1956-57 సంవత్సరములో ఎకరమునకు 113·42 టన్నులు పండించి దక్షిణ భారత మండలమునకు ద్వితీయ బహుమతి పొందగలిగితిని.

ఈ చెఱకు వేయుటకు ఏర్పరుపబడిన భూమి చక్కనిగరపనేల, ఎల్లప్పుడును నీరు వచ్చుటకు అనుకూలము కలిగిన పిల్లరు పాయింట్లు కలవు. ఈ భూమి ఎత్తైన ప్రదేశములో నుండుటచే మురుగు దిగిపోవుటకు చాలా సులువున్నది.

వరి కోత లయినతరువాత 9, 10 సార్లు లోతుగా నాగళ్లతో దున్నించినాము. ఇందులో మొదటి రెండుసార్లు



రెండవ బహుమతిని స్వీకరిస్తున్న శ్రీ మన్యం సత్తిరాజు (అదే సందర్భంలో)

యినుపనాగళ్లు ఉపయోగింపబడినవి. నాలుగుసార్లు దుక్కి చేసిన తరువాత సుమారు 4,500 పౌనుల సెస్బేనియా ఆకును వచ్చి ఆకు ఎరువుగా భూమిలో దున్నించి తిరిగి కప్పించినాము డిశంబరు నెలాఖరులో పారలతో కూలీలచేత 3' - 4" దూరములో చాళ్లు చేయించినాము ఈ లోతైన చాళ్లు చేయునప్పుడే నీరు పెట్టు కాలువలు, యివకతీయుటకు కాలువలు అక్కడక్కడ తీయించి ఏర్పాట్లు చేసినాము

ఎకరమునకు 15,000 మూడు కన్నులుగల ముచ్చెలను పురుగు పుట్రా లేని పుష్టికరమైన కో 419 తోటనుండి కొట్టించి నాటించినాము. నాటునప్పుడు నీరు నిలువ యుండకూడదు నీరు నిలువ యున్నయెడల మొలక తగ్గిపోవును నాటిన వారము రోజులకు ఎకరమునకు 20 బళ్ల చొప్పున మంచి పశువుల గెత్తమును, 224 పౌనుల సూపరు ఫాస్ఫేటును కాలువలలో వేయించి నీరు పెట్టించినాము చెఱకు నాటిన 30 రోజుల తరువాత 224 పౌనుల అమ్మోనియం సల్ఫేటు మొక్కల మొదళ్లలో వేసినాము. తరువాత జూన్ నెలలో అనగా చెఱకు నాటిన 4, 5 నెలలకు 960 పౌనుల వేరుశనగ పిండిని, 450 పౌనుల అమ్మోనియం సల్ఫేటును మిశ్రమముగా కలిపి మొక్కల మొదళ్లలో గోతులలో వేయించి మన్ను ఎగదోయించినాము

చెఱకు నాటినప్పటినుండియు సకాలములో కలుపు తీసి గొప్పు చేయించి చెఱకుకు సరియైన దోహదము యివ్వడమైనది ఆగస్టు నెలలో ఎకరమునకు 1,000 వెదురుల బొందవాసము వేయించి తోటను జడచుట్టు పద్ధతిలో కట్టించి నిలబెట్టితిమి తోటకు 3 సార్లు యీ రకముగ చుట్టించినాము తోట మార్చి నెలలో కొట్టినపుడు 113 42 టన్నులు దిగుబడి నిచ్చినది పంట మొత్తములో 20 సార్లు నీటి తడిని చెఱకునకు పెట్టినాము చెఱకు సిబ్బందివారు అమూల్యమగు సలహాలను యిచ్చి యిట్టి పెద్ద పంటను పండించుటకు సహాయముచేసినారు వారికి నేనెంతయూ కృతజ్ఞుడను కావున రైతులందరూ శాస్త్రీయ పద్ధతిని చెఱకు సాగు చేసినచో ఎక్కువ లాభమును పొందగలుగుదురని మనవి చేయుచున్నాను.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో :

మెక్సికో దేశానికి చెందిన కొత్త వృక్షజాతి

మెక్సికో దేశానికి చెందిన ఒక అమూల్యమైన వృక్షజాతి కొత్తగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రవేశపెట్టబడింది. రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు వన మహోత్సవం సందర్భంలో 1959 జూలై 7 వ తేదిన రాజేంద్రనగర్ అటవీ మొక్కల క్షేత్రంలో ఈ కొత్తజాతి మొక్కను నాటారు. ఈ జాతిపేరు బర్సెరా దల్‌పీచియానా. తెనుగులో దీనికింకా పేరు పెట్టబడలేదు. ఈ జాతిని గూర్చిన వివరాలను రాష్ట్ర అటవీవృక్ష శాస్త్రజ్ఞుడు ఈ దిగువ విధంగా తెలియజేస్తున్నారు.

లీనాలో వృక్షజాతికి మన దేశంలో మంచి భవిష్యత్తు వుంది. అయితే ఇప్పుడీ జాతి బెంగుళూరు సమీపంలోని ఒక ఎస్టేటులోనే పరిమితమై, ఇతర ప్రాంతాలకు పోవీలులేకుండా వుండిపోయింది. ఈ ఎస్టేటు యజమాని ఈ వృక్షజాతి వ్యాపించకుండా దాదాపుదాన్ని బంధించేశాడనే చెప్పాలి. కాని ఇటువంటి ముఖ్యమైన వృక్షజాతి ఎంతో కాలం ఇనుపతెరల వెనుక మరుగున పడివుండలేదు. క్రమేపీ ఇది ఆ ఎస్టేటు ఆవరణం దాటి బైటికి వస్తూంది. అయినా బెంగళూరును దాటి ఇది ఇంకాదూరం పోలేదు. బహుశా ఒక్క మైసూరు రాష్ట్ర అటవి శాఖవారి ఆధీనంలో మాత్రమే ఈ జాతికి సంబంధించిన చెట్లు అవికూడా కొన్నేవున్నాయి. అయితే ఈ విషయంలో ఆసక్తిగల కొందరు కుప్పంవాసులు ఆ ఎస్టేటు నుంచి కొన్ని విత్తనాలనూ, మొక్కలనూ బైటికి చేరవేసి తీసుకువెళ్ళగలిగారు. ఇక ఈ జాతి కొద్ది సంవత్సరాలలోనే కుప్పం పరిసర ప్రాంతాలలో కూడా వ్యాపించగలదు. సహాయక ప్రధాన అటవీ సంరక్షణాధికారి శ్రీ సి. వి. కొండారెడ్డి గారు తెలియజేసిన సమాచారాన్ని పురస్కరించుకొని రాష్ట్ర అటవీ వృక్ష శాస్త్రజ్ఞుడు కుప్పం సమీపంలో ఈ జాతికి సంబంధించిన చెట్లను ఒక తోటలో పెంచవలెనని ఆలోచిస్తున్న ఒక భూస్వామిని కలుసుకొని ఆయన వద్ద నుంచి ఎంతో కష్టంమీద అయిదు అంట్లను పొందగలిగారు.

ఈ వృక్షజాతికి సంబంధించిన ఈ దిగువ సమాచారం భారత దేశంలో దీని విషయమై అక్కడక్కడా చెదురువాటుగా లభించగల సారస్వతమును సంకలనం చేయగా, ఈ జాతిచెట్లను పెంచవలెనని ఆలోచనలు చేస్తూవున్న పెద్దల మూలకంగా లభించింది. అయితే ఈ జాతి మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టబడిన తరువాత దాని పెంపకం, వ్యాప్తి, వినియోగముల విషయంలో చేయవలసిన పని ఎంతో వుంటుంది.

భారత దేశంలో దీని ప్రవేశం

దాదాపు 30 యేళ్ల క్రితం మిస్టర్ పి. జె. అండర్సన్, అతని సోదరుడు (వీరు స్కాట్లండు దేశీయులు) బెంగళూరుకు 11 మైళ్ల దూరంలోవున్న తాత్తుని అనుచోట ఒక చిన్న తోటలో ఈ జాతి మొక్కను మొదట ప్రవేశ పెట్టారు. ఆ తరువాత తాత్తుని ఎస్టేటు యాజమాన్యం సుప్రసిద్ధ సినిమాతార శ్రీమతి దేవికారాణి భర్త అయిన మిస్టర్ రోరిచ్ అనే రష్యాదేశీయునికి సంక్రమించింది. ఆయన గత పదేళ్లనుంచీ ఆ తోటను చక్కగా పెంచినేటి స్థితికి తెచ్చాడు. ఈ తోట విస్తీర్ణం 250 ఎకరాలు కాని ఇప్పుడీ జాతి చెట్లు పెరిగే భూమి విస్తీర్ణం 40 లేక 50

ఎకరాలు మాత్రమ్నే వుంటుంది. మిగిలిన విస్తీర్ణమంతా చిన్నచిన్న మొక్కలున్నాయి. ఈ 40 లేదా 50 ఎకరాల విస్తీర్ణంలోని చెట్ల వల్ల మిస్టర్ రోరిచ్‌కు యేటా సుమారు మూడు లక్షల రూపాయల ఆదాయం లభిస్తుంది. దీనిని బట్టి ఈ జాతి వృక్షము లభిగల విలువ ఎట్టిదో [illegible], [illegible] ఈ జాతి తోటలు లేవు.

పుట్టు పూర్వోత్తరాలు

బెర్సెరా దల్పిచియానా పాయిస్ అను మొక్క బర్సెరాస్ అను వృక్ష కుటుంబము నకు చెందినది. దీని పుట్టిల్లు మెక్సికో దేశం. ఈ జాతిలో అమెరికా ఉష్ణమండల భూములలో హెచ్చుగా కన్పించే బాలాస్మి ఫెరస్ చెట్లు లేదా గుల్మములకు చెందిన దాదాపు 45 జాతులు చేరివున్నాయి. కర్పూర వృక్షమని వ్యవహరింపబడే బర్సెరా గమ్మిఫెరాలిస్ అను చెట్టువల్ల బాలాస్మినెసిస్ లభిస్తుంది. బర్సెరా అలోక్జైలస్ ఎంగల్, బర్సెరా దల్పిచియానా అను జాతులవల్ల లినాలో, లిగ్నాలో, లేదా బోయిస్-డి-రోజ్ ఆయిల్ అనబడే ఒక సువాసన ద్రవ్యం లభిస్తుంది. ఈ సువాసన ద్రవ్యమును అత్తర్లలో సబ్బులలో ఇతర భోగపదార్థాలలో కలుపుతారు. అంతేగాక ఆహార పదార్థములను త్రాగెడు పానీయములనూ రుచికరంగాను, సువాసనాయితంగానూ చేయుటకు కూడా ఉపయోగిస్తారు. ఇది లవెండర్ కాదు. దీన్ని కొందరు ఇండియనులవెండర్ అని అంటారు కాని అది సరికాదు. ఎందుచేతనంటే ఇది ఇండియాకు సంబంధించిన వృక్షము కాదు, లవెండరూ కాదు. దీనికి సరియైన పేరు లినాలో లేదా లిగ్నాలో చెట్టు. ఈ నూనెను మైసూరు రాష్ట్రంలో మాత్రమే తయారు చేస్తారు గనుక దీనిని 'మైసూరు లినాలో ఆయిల్' అని అంటారు.



కొత్తజాతి మొక్క—వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నాటుతున్న దృశ్యం.

పెరుగుదల ప్రదేశం

ఈ జాతి చెట్లు బెంగళూరు ప్రాంతంలో బాగా వర్ధిల్లినవి. బెంగళూరు సముద్రమట్టానికి దాదాపు మూడు వేల అడుగుల ఎత్తున వుంది. అక్కడి నేల ఎర్రనేల. అచ్చట వర్షపాతం దాదాపు 30 అంగుళములు మొదలు 45 అంగుళముల వరకూ వుంటుంది. ఇటువంటి శీతోష్ణస్థితిగల ప్రదేశం మరెక్కడైనా వుంటే అక్కడ కూడా ఈ జాతిచెట్లు చక్కగా పెరుగుతాయి. బెంగళూరు వంటి భూ వాతావరణస్థితి, శీతోష్ణస్థితి, భౌతిక స్వభావంగల ప్రాంతాలు మన ఆంధ్ర ప్రదేశ రాష్ట్రంలో కూడా చాల వున్నవి. ఉదాహరణకు హైదరాబాదునగరం చుట్టుపక్కల ప్రాంతం, ఆంధ్ర ప్రదేశ మైసూరు పీఠ భూమికి చెందిన ప్రదేశాలు, హార్సులేకొండ, నల్లమల, అరకు ప్రాంతాలు. ఈ చోట్ల ఈ జాతి మొక్కలను పెంపుదలచేయవచ్చు. ఈ జాతి చెట్లు ఎట్టి భూ వాతావరణ శీతోష్ణస్థితులకైనా తట్టుకొని నిలవగలదు. ఇంకా అననుకూలమైన స్థితిగతులుగల ప్రదేశంలో కూడా ఇది చావదు. మెక్సికో దేశంలో ఇది రాతి భూములలో కూడా చక్కగా పెరుగుతుందని అంటారు.

చెట్టుస్వభావం, ఇతర లక్షణాలు

బర్సెరాడెల్పిచియానా చెట్టు 30 లేక 40 అడుగుల ఎత్తు పెరుగుతుంది. చాలా ఎత్తున కొమ్మలు వేస్తుంది. చెట్టు మొదలు ఎరుపు, గోధుమ వర్ణము కలయిక రంగులో వుంటుంది. చెట్టు అన్ని భాగములలోనూ నూనె వుంటుంది. ఈ చెట్టును గుర్తించాలంటే చెట్టు ఏభాగంలోనైనా చిన్నగాటు పెట్టినట్లయితే నూనె వెలికి వస్తుంది. అది మంచి సువాసనతో కూడి వుంటుంది.

సాధారణ వాతావరణంలో నైతే మొక్క నాటిన ఆయిదేండ్ల తరువాత చెట్టు పుష్పిస్తుంది. పదవ యేటినుంచీ హెచ్చుగా దీనికి పూవులు కాయలు పడతాయి. మే—జూన్ నెలలో ఇది పూలు పూయడం అరంభిస్తుంది. పూలు పూయడం ఆరంభించిన రెండు మూడు నెలల్లో కాయలు పడుతాయి. ఆ పండ్లను చెట్టుమీద అలాగే వుంచేస్తే అవి యెండి క్రిందరాలిపోతాయి. ఈ చెట్టు జనవరి నుంచి మార్చి వరకు ఆకులు రాలిపోయి మోడై వుంటుంది.

ప్రవర్ధనము

ఈ జాతిని విత్తనంవేసి గాని లేదా అంటుతొక్కిగాని మొలిపించవచ్చును. కొత్తగా ఈ జాతిని ఎక్కడైనా ప్రవేశ పెట్టదలచుకున్నప్పుడు అంటు తొక్కే పద్ధతి మంచిది, దాని వల్ల నమ్మకంగా చెట్టు మొలుస్తుంది.

మామూలు పద్ధతిన విత్తనం వేసికూడా చెట్టు మొలిపించవచ్చు, కాయలు పగుల గొడితే విత్తనాలు లభిస్తాయి. ఆ విత్తనాలు ఒక సంవత్సరం వరకూ చెడిపోకుండా నిలువ వుంటాయి. మొక్కల పెంపకానికి ఎత్తయిన నారుమళ్లు వేయడం మంచిది. విత్తనం వేసిన 15 రోజులలో అంకురోత్పత్తి జరుగుతుంది. తొమ్మిది నెలలు మొదలు ఒక సంవత్సరపు మొక్కలను పెరికి తోటలో ఒక్కొక్కటి 20 అడుగుల ఎడం వున్నగోతులలో నాటవలెను.

ఆరు అంగుళముల మొదలు 9 అంగుళముల కాండముల అంట్లు మంచి ఫలితాల నివ్వగలవు. వాటిని మొదట నారు మళ్ళలో గాని లేదా కుండీలు లేక తొట్లలోగాని నాటవలెను. అట్లు నాటుటకు ముందు వాటిని జీవశక్తి నొసగు ఔషధ ద్రవ్యము లతో కడగవలెను. ఆ తరువాత అట్టి మొక్కలను వర్షాకాలంలో తోటలలో తిరిగి నాటవలెను. బాగా 5 అడుగుల పెద్ద అంట్లను కూడా వేయవచ్చు, చెట్టు బాగా పెరగడానికి అంటు పెద్దగా వుండడం ప్రధానంకాదు.

వినియోగం

మెక్సికోదేశంలో కర్రవల్ల, అడవి చెట్ల పండ్లనుంచి లినాలో నూనె తీయబడుతుంది. ఎక్కువగా చెట్లనుంచే నూనెతీస్తారు. సాధారణంగా 40 లేక 50 యేండ్ల వయస్సుగల చెట్టు యొక్క చేవకర్రనుంచి నూనె తీస్తారు. మెక్సికోలో నూనెదిగుబడి 2.5 శతి మొదలు 3 శతి వరకు వుంటుందని తెలుస్తున్నది. చెట్టులో చేవకర్ర మిక్కిలిగా సువాసన ద్రవంవుండే భాగం. చెట్లు వయస్సులో చిన్నవైతే మొదలుకు గాటు పెట్టి తద్వారా నూనె దిగుబడిని పెంచడానికి ప్రయత్నిస్తూవుంటారు. కాండమునకు నిలువుగా గాని లేక మూలలుగా గాని, బెరడును తీసేస్తారు. నూనె దిగుబడి హెచ్చుగా వుండడం ఒక విశేషంగా భావింపబడుతూవున్నది.

తెంగణాడలో చెట్లు అంత ఏపుగా పెరగవు. కాబట్టి కాయల గుత్తులనుంచే నూనె తీయవలసివుంది. నూనె దిగుబడి 1శాతందాకా వున్నట్టు తెలుస్తూవుంది. పండిన కాయలు రాలి పడిపోయిన తరువాత వాటిని ప్రోగుచేసి రంధ్రములు గొలిపిన పెనములపై పెట్టి, ఆ పెనములను తంతెలలో పెట్టి సీడన అంనిస్తారు. వాటికి గాలి బాగా తగిలే ఏర్పాటు వుండాలి. కాయలను ప్రోగు చేయడం రెండు న్నర నెలలు మొదలు మూడు నెలల వరకు పడుతుంది. గుల్లలను వేరుచేసి ఆ తరువాత వాటిపై ఆవిరితో స్వేదనం కలిగిస్తారు. ఈ పనికై తాళ్లుని ఎస్టేటులో మూడు యంత్రాలున్నాయి. బాగా పండినటువంటి ఆరు పౌనుల కాయల వల్ల దాదాపు ఒక పౌను గుల్ల లభిస్తుంది.

మైసూరు లినాలో నూనె తేలిక రంగుద్రవపదార్థం. ఇది తెల్లతామర రంగులో వుంటుంది. సాధారణమైన మెక్సికో లినాలో నూనె కంటె యిది సమగ్రంగా, ఎక్కువ కాలం నిలకడగా వుండగలదు.

మెక్సికో కర్రనూనెలో లినాలోల్ 60—75 శతి వుంటుంది. అందులోని ఇతర పాళ్లు ఇవి. జెర్మియోల్, టెర్పినోయ్ల్, మిథెల్ హెప్టెనోన్, లినాలోల్, మానోక్సైడ్, నెరోల్ సిస్క్విస్టర్ పెనెస్, అక్సైలిన్, నానెలిన్. మెక్సికోగింజల నూనె రసాయనిక సంఘటన రీత్యా కర్ర నూనెనుపోలి వుంటుంది. అయితే గింజల నూనెలో ముఖ్యమైన పాళా డెక్స్ట్రోరోటరీ లినాలోల్. అది కర్ర నూనెకు మిశ్రమించు పదార్థంగా ఎప్పుడైనా ఉపయోగింపబడుతూవుంటుంది. కాని మైసూరు నూనెలో లినెల్ ఎసెటెట్ 35–44 శతి వుంటుంది. ఇది అత్తర్లు తయారు చేయు వారికి చాలా అమూల్యమైనది. మైసూరు నూనెలో ఇతర పాళాలు ఇవి. మెథెల్ హెప్టెనెల్ (1.5 శతి), లినోలోల్ (47.7 శతి), సెస్కిటెర్ పెనెస్, మైనము, రెసిన్ పదార్థాలుంటాయి.

ఈ నూనెను లిలీ, లిలాక్, లవెండరు, లిండెన్ లీ బ్లాసం, కానాగా, స్వీట్ పీసోపులను పరిమళితం చేయడానికి మిశ్రమ ద్రవ్యంగా ఉపయోగించవచ్చును.

తాళ్లుని ఎస్టేటులో సగటున యేట 6,000 మొదలు 7,000 పౌనులు నూనె ఉత్పత్తి అవుతుంది. అందులో నుంచి 1,000 పౌనులను మనదేశ మార్కెట్లలో అమ్ముతారు. మిగిలింది విదేశాలకు ఎగుమతి చేస్తారు. ముఖ్యంగా లండను పంపుతారు. ఈ నూనె ఖరీదు 1941 లో పౌను 1-కి రూ 12 లు. ఇప్పుడు పౌను ఖరీదు రూ 40 లు. భారత దేశంలో ముఖ్యంగా లెవర్ బ్రిదర్సు కంపెనీవారు ఈ నూనెను కొంటారు.

తాక్షుని ఎస్టేటులో ఉత్పత్తి అయిననూనెలో నూటికి 80 వంతులు లండనుకు ఎగుమతి చేయబడుతుంది. కాబట్టి ఈ వృక్షజాతి ఎంత ప్రాముఖ్యం కలదో, దీనివల్ల ఎంత విదేశ మారక ద్రవ్యం సంపాదించవచ్చో, దేశానికి దీనికి ఆర్థిక ప్రాముఖ్యమెట్టిదో గమనించవచ్చు. మన రాష్ట్రంలో చెట్లు లేకుండా పోయిన అటవీ ప్రాంతాలలోను, నానిరకం భూములలోను చెట్లు పెంచవలసిన అవశ్యకత ఎంతైనా వుంది. అటువంటప్పుడు గట్టిదనమూ, సులభంగా పెరిగే గుణమూకల ఈ జాతి చెట్లనే పెంచినట్లయితే మన అటవీ పెంపకపు సమస్య పరిష్కారం కావడమే గాక ఆర్థికంగా కూడా మన దేశం లాభపడేందుకు ఎన్నో అవకాశాలున్నాయి.

రచయితలకు

ఈ పత్రికలో ప్రకటనార్థం సంస్కృతి, సాహిత్యం, కళలు, శిల్పం, దర్శనీయమైన స్థలాలు మొదలైన వాటిపై స్వతంత్ర రచనలు కావాలి. విషయం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రాముఖ్యంకలదై వుండాలి. వీలైనప్పుడల్లా వ్యాసాలతోపాటు ఛాయాచిత్రాలు లేక రేఖాచిత్రాలను పంపవచ్చు. అంగీకరించబడిన రచనలన్నిటికి పారితోషికం యివ్వబడుతుంది.

సమాచార పౌర సంబంధములశాఖ డైరెక్టరు

వరంగల్లు వైద్య కళాశాల

వరంగల్లులో ప్రైవేటు సంస్థగా నెలకొల్పబడిన వైద్య కళాశాలకు కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్, 1959 వ సం॥ జూలై నెల 23 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. ఈ కళాశాలలో 100 సీట్లు వున్నాయి.

ఈ కళాశాల ఉత్సాహపూరితమయిన ప్రజల కృషితో ఆవిర్భవించింది. తెలంగాణా ప్రాంతంలో సుశిక్షితులయిన డాక్టర్లకు కొరతగావుంది. ఈ కొరతను తీర్చటానికి యిట్టి కళాశాలను స్థాపించాలనే సంకల్పంతో వరంగల్లు వైద్య-విద్యా సంఘం అని రిజిష్టరు చేయబడిన సంఘం ఒకటి యేర్పాటుచేయబడింది. వరంగల్లు జిల్లా ప్రజలు ంవా విజ్ఞప్తిని ఔదార్యంతో మన్నించారు స్వల్పకాలంలోనే రూ 8 51 లక్షల విరాళాలు సేకరించబడ్డాయి. ప్రజాసంస్థలు, అబ్కారీ అడవుల కంట్రాక్టర్లు అందరూ సమయోచితంగా తోడ్పడ్డారు ప్రభుత్వోద్యోగులు, సంపత్తిదానం రూపంలో మూడు రోజుల జీతాన్ని విరాళంగా యిచ్చారు.




ఆ సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సభికులనుద్దేశించి ప్రసంగిస్తున్న దృశ్యం

పింగళి కుటుంబం వడ్డేపల్లిలో ఒక పెద్ద భవనాన్ని విరాళమిచ్చింది. ప్రీప్రొఫెషనల్ కాలేజీని, విద్యార్థుల వసతి గృహాన్ని ప్రారంభించటానికది యెంతో వుపకరించింది.

ఈ కళాశాలకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ కర్మార్కర్ తెలుగు [illegible] గురించి ప్రస్తావించారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో 8 ప్రభుత్వ వైద్య కళాశాలలు, 3 ప్రైవేటు కళాశాలలు ప్రారంభింపబడినవని చెబుతూ తృతీయ పంచవర్ష ప్రణాళిక క్రింద మొత్తం 1,000 స్థానాలు గల మరి కొన్ని కళాశాలలు ప్రారంభింపబడగలవన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు. ద్వితీయ ప్రణాళిక కాలంలోనే 2 లేక అంతకంటె యెక్కువ కళాశాలలు ప్రైవేటుగా ప్రారంభింపబడగలవని కూడా ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

ప్రైవేటు యాజమాన్యం క్రింద వైద్యకళాశాలలను ప్రారంభించే విషయంలో ఆంధ్రప్రదేశ్ కనిపెట్టిన కొత్త పద్ధతిని అవలంబించమని యితర రాష్ట్రాలకు చెప్పారు. ఈ ప్రైవేటు కళాశాలలకు సర్వసహాయం చేయబడుతుందని చెబుతూ వరంగల్లు వైద్య కళాశాలకు కూడా అడ్‌హాక్ సహాయం యిచ్చే విషయం ప్లానింగు కమిషన్ పరిశీలనలో వుందని వెల్లడించారు. కళాశాల పూర్తి అభివృద్ధికై ఆరంభదశలో అనధికారులు వహించవలసిన పాత్ర ప్రాముఖ్యాన్ని గురించి నొక్కి చెప్పారు. వైద్య కళాశాలకు భవనాన్ని విరాళమిచ్చిన పింగళి సోదరులను ఆయన అభినందించారు. వైద్య కళాశాల శాశ్వత భవనం పూర్తి అయిన పిమ్మట యీ భవనాన్ని జబ్బు కుదిరిన వారిని బలంచేరేవరకూ వుంచే సదనంగా వాడాలని సూచించారు.



శ్రీ కర్మార్కర్ కళాశాలను ప్రారంభిస్తున్నారు.

ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి మాట్లాడుతూ గాంధీ వైద్య కళాశాల, కర్నూలు వైద్య కళాశాల, గుంటూరు వైద్య కళాశాలల ఒక్కొక్క దానిలో స్థానాల సంఖ్యను 25 చొప్పున హెచ్చించటానికి శ్రీ కర్మార్కర్ హామీనిచ్చినట్లు వెల్లడించారు. శాశ్వత కళాశాలాభవనం నిర్మాణాన్ని త్వరలో చేపట్టమని ఆయన వైద్య కళాశాలా సంఘాన్ని కోరారు. ఆ భవన నిర్మాణానికై రాష్ట్ర ప్రభుత్వ సహాయం లభించగలదని హామీ యిచ్చారు. వచ్చే సంవత్సరం తిరుపతిలో ప్రైవేటు యాజమాన్యం క్రింద మరొక వైద్య కళాశాల ప్రారంభం కాబోతున్నదని కూడా ఆయన చెప్పారు.

ఈ సందర్భంలో వైద్య శాఖ డైరెక్టరు మేజర్ కె. యస్. రావు కూడా ప్రసంగించారు.

అంతకు ముందు వరంగల్లు ప్రాంతీయ వైద్య కళాశాలా సంఘం అధ్యక్షుడు శ్రీ మొహసిన్‌బిన్ షబీర్, ఐ. ఎ. ఎస్. కేంద్ర మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రులకు స్వాగతంచెబుతూ విరాళ కర్తకు కృతజ్ఞత తెలిపారు. వరంగల్లులో వైద్య కళాశాల స్థాపనకు తగిన స్థలం

మున్నగు సౌకర్యాలు వున్నాయనీ, అందువల్లనే అందుకు అది మెచ్చుకోదగినదే ఆయన అన్నారు. ఆ కళాశాల మొత్తంమీద ఆంధ్ర ప్రదేశ్‌కు, ప్రత్యేకించి ఖమ్మం, నల్గొండ, కరీంనగరం, ఆదిలాబాదు, వరంగల్లు జిల్లాలకు వుపకరించ గలదన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు, "తెలంగాణా ప్రజలకు వైద్య విద్యా సౌకర్యాలను కలిగించటం యీ కళాశాల స్థాపన మూలా కలుగుతుంది. కాని మొత్తంమీద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, ముఖ్యంగా తెలంగాణకు అభివృద్ధి చెందుటకు అవసరం. ప్రవేశానికి మొత్తం 178 దరఖాస్తులు రాగా అందులో మేము 100 అభ్యర్థులను యెన్నిక చేశాం. 90 మంది అభ్యర్థులు ఆంధ్ర ప్రదేశ్‌కు చెందినవారు. అందులో 6 గురు స్త్రీలు. బొంబాయి, ఢిల్లీ, పంజాబు, కేరళ, మైసూరు, మద్రాసు రాష్ట్రాలనుంచి వచ్చిన అభ్యర్థులకుకూడా 10 స్థానాలు యివ్వబడినవి. పదవీ విరమణచేసిన హైదరాబాదు వైద్య శాఖ డైరెక్టరు డా॥ ఎల్. డి. ఖత్రీగారిని యీ కళాశాలకు ప్రిన్సిపాలుగాచేయ గలిగింది వైద్య సంఘం. బోధనా సిబ్బందిలో అర్హులయిన సీనియర్ లెక్చరర్లు నియమించబడ్డారు.

"వైద్య కళాశాలకు వసతిగృహానికి శాశ్వత భవనాల నిర్మాణానికై ప్రత్యేకం 133 ఎకరాల భూమి సంపాదించబడింది. మాస్టర్ ప్లాన్ తయారుచేయబడింది. దాని తయారీలో రాష్ట్ర వాస్తు శాస్త్ర వేత్త సహకారం, వైద్యశాఖ డైరెక్టరు మేజర్ కె. ఎన్. రావు ప్రోద్బలం, సహాయం లభించాయి పని ప్రారంభానికై రూ 5·00 లక్షలు అప్పుడే నిర్మాణ నిధిగా కేటాయించబడ్డాయి. నిర్మాణం త్వరలోనే ఆరంభించబడుతుంది. 1960 జూలై నుంచి ప్రీక్లినికల్ కోర్సులకు అవసరమయిన భవనాలు నిర్ణీత కార్యక్రమం ప్రకారం పూర్తిచేయబడతాయి.

"ఎమ్. జి. ఎమ్ ఆస్పత్రిని బోధనా సంస్థగా అభివృద్ధిచేసే వుద్దేశంతో దాని అనుబంధశాఖలను విస్తరించటానికి ప్రభుత్వం అంగీకరించింది. పథకం ప్రకారం ఆ ఆస్పత్రి మంచాల సంఖ్య 220 నుంచి 600 కు పెంచబడుతున్నది. క్షయ రోగులకు మరొక 100 మంచాలు యేర్పాటు చేయబడుతున్నాయి.

"ప్రభుత్వ ఆమోదంతో మేము వరంగల్లు ప్రాంతీయ వైద్య విద్యా సంఘానికి సౌష్ఠవము, పటిష్ఠము అయిన సూత్రాలను రూపొందించాము, వాటిని రిజిష్టరు చేయించాము.

"ఈ కళాశాలను సుదృఢము, నమ్మకము అయిన ప్రాతిపదిక పై ప్రారంభిస్తున్నాము. సకాలంలో అది ప్రభుత్వం స్వాధీనంచేసుకొనబడగలదనే హామీవుంది మాకు. అంతవరకూ మేము దీనిని ఉస్మానియా విశ్వ విద్యాలయము నిర్ణయించే ప్రమాణాల ననుసరించి నడిపిస్తాం, అందుకు తగినవన్నీ సౌకర్యములు మాకు వున్నాయి.

"మొదట మేము పని ప్రారంభించేసరికి చేతిలో చిల్లిగవ్వ లేదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపటానికి కావలసిన స్టాంపులు కొనలేక జిల్లా కలెక్టరు కార్యాలయం ప్లానింగ్ సెక్షన్ నుంచి రూ 25 ఖరీదుచేసే స్టాంపులను బదులు తీసుకొన్నాం. మేము పని ఆరంభించినప్పుడు పరిస్థితులన్నీ బాగులేవు. కాని మంచి పరిస్థితుల్ని కల్పించవచ్చు. అల్లావుద్దీన్‌కు అద్భుతమయిన లాంతరు దొరికినట్టు మాకు ముఖ్యమంత్రి పోషణ లభించింది. దానితో మాపని తేలికయింది.

"వరంగల్లులో యీ కళాశాలను నెలకొల్పినందుకు తెలంగాణా ప్రజలు ఆయనకు సర్వదా కృతజ్ఞులై వుంటారు. దానిని యీ ప్రాంతం ప్రజలకు వ్యక్తిగతంగా ఆయన యిచ్చిన కానుకగా భావిస్తారుకూడా. ఆయన వల్లనే మేము యీ పనిని సాధించగలిగాం. ఇకముందుకూడా ఆయన తోడ్పాటు మాకు లభిస్తుందనడంలో సందేహం లేదు.

"ఇప్పుడు కేంద్ర ఆరోగ్య మంత్రి ఆశీర్వాదం లభించటంవల్ల యీ కళాశాల భవిష్యత్తు భద్రంగావున్నదని నేను నమ్మకంగా చెప్పగలుగుతున్నాను." కళాశాల వ్యవస్థా నిర్మాణంలో తోడ్పడిన ఉస్మానియా విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షుడు డా॥ డి. యస్. రెడ్డి ప్రభృతులకు ఆయన కృతజ్ఞత తెలిపారు.

వరంగల్లు ప్రాంతీయ వైద్య కళాశాలా సంఘం కార్యదర్శి శ్రీ ఎన్. యతిరాజరావు వందన సమర్పణతో ఉత్సవం సమాప్తమయింది.

తాండవ జలాశయం

తాండవ జలాశయ నిర్మాణ పథకం ప్రభుత్వంచే చేపట్టబడింది. దీనివల్ల వరదనివారణ జరగటమేకాక, విశాఖపట్నం జిల్లా నరిసీపట్నం, ఎలమంచిలి తాలూకాలలోని మెట్ట ప్రదేశాలకు ఎంతో అవసరమైన నీటి పారుదల సౌకర్యంకూడా కలుగుతుంది. ఈ పథకాన్ని గంటావారి కొత్తగూడెంలో 30-6-'59 న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు.

బొడ్డేరు నది దిగువ భాగాలలో తాండవ నది అని వ్యవహరించబడుతుంది. బొడ్డేరునది గూడెం ఏజన్సీ బోయిస్‌తీ రిజర్వు అడవిలోని కొండలలో పుడుతుంది. దాని పొడవు 56 మైళ్లు. అది విశాఖపట్నం జిల్లా చింతపల్లి, నరిసీపట్నం, ఎలమంచిలి తాలూకాలగుండానూ, తూర్పు గోదావరి జిల్లా, తుని తాలూకాగుండానూ ప్రవహిస్తుంది. గంటావారి కొత్తగూడెం సమీపంలో అది ఇరుకయిన లోయగుండా ప్రవహిస్తుంది.

ఈ నది పొడుగునా ఇంచుమించు 23,300 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం లభిస్తుంది. ఈ ఆయకట్టులో అధిక భాగం వివృతముఖంలో ఉంది. కాలువల ముఖద్వారంవద్ద లాకులు వగైరా ఏర్పాట్లు ఏమీలేవు. అవి ఈ నదిపైగల రాతి ఆనకట్టల నుంచి బయలుదేరుతాయి. ఆనకట్ట స్థలానికిపైన నదీ కాలువల క్రింద ప్రస్తుతం ఇంచుమించు 2,000 ఎకరాల ఆయకట్టువుంది.

తాండవ నది వరద నీరంతా దిగువ మైదానాలలోనికి ప్రవహించటంవల్ల అక్కడ పైరుచేలకు, గ్రామాలకు, ఆస్తికి నష్టం కలుగుతూవుంటుంది. 1928, 1949, 1956 వ సంవత్సరాలలో ఈ నది వరదలవల్ల తాలూకా ముఖ్యపట్టణమయిన తుని పట్టణంచుట్టూ ప్రాణధనాలకు చాలా నష్టం కలిగింది. ఈ విషయం అందరికీ బాగాతెలిసినదే. ఇతర సంవత్సరాలలోకూడా వరదలువచ్చి పొలాలకు నష్టం కలిగింది. అయితే అందుకు సంబంధించిన వివరాలు అందుబాటులోలేవు. అప్పుడు అధిక గ్రామాలు జమీన్ జెన్యూర్ క్రింద ఉన్నందునా, వాటిరక్షణ అప్పటి ప్రభుత్వ బాధ్యత కానందునా నష్టం వివరాలు తెలుసుకుని వ్రాసివుంచడం జరగలేదు. 29-10-49 న తుని వీధులలో నీరు 7 అడుగుల లోతున ప్రవహించింది. ప్రభుత్వ కార్యాలయాలు జలమయమయ్యాయి. చాల పక్కా భవనాలు కూలిపోయినవి. [illegible] 1949-50 లో రూ. 20 4 [illegible]

స్థల నిర్ణయం

నరిసీపట్నం, ఎలమంచిలి తాలూకాల మెట్ట ప్రదేశాలకు నీటి పారుదల సౌకర్యాలు కల్పించటానికయి, వరదల నివారణకయి ఈ ప్రాంతంలో తాండవ నదికి జలాశయం నిర్మించటం అవసరమని భావించబడింది. 1913 నుంచి పెక్కు ప్రతిపాదనలు రూపొందించబడినవి. 1913, 1915, 1952 సంవత్సరాలలో రూ. 57 లక్షల ఖర్చుపై గుమ్మడికొండ సమీపంలో జలాశయాన్ని నిర్మించాలన్న ప్రతిపాదన పరిశీలించబడి మళ్లీ విరమింపబడింది. హెచ్చు ఖర్చు దృష్ట్యాను, జమీందారుల అభ్యంతరాలవల్ల అలా విరమించటం జరిగింది. జమీందారీల రద్దు తర్వాత జలాశయ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు తిరిగి చేపట్టబడ్డాయి. గోడిగుమ్మి, గంటావారి కొత్తగూడెం, రేకవాని పాలెములవద్ద మూడు స్థలాలు పరిశోధించబడినవి. ఈ మూడింటిలోను గంటావారి కొత్తగూడెం సమీపంలో స్థలం బాగున్నదని నిర్ణయించబడింది. అక్కడ తక్కువ ఖర్చుతో జలాశయాన్ని నిర్మించవచ్చు. అందువల్ల నీటి పారుదల సౌకర్యాలు, వరద నివారణల విషయంలో తక్షణ ఫలితాలు సమకూరుతాయి.

గంటావారి కొత్తగూడెంవరకు ఈ నది ఆరగాణి 173 చ॥ మైళ్లు. దానికి లభించే సగటు వర్షపాతం 34·36 అం. ఆరగాణి పనులనుంచి మొత్తం 4339 ఎమ్. సి. ఎఫ్. టి. నీరు లభిస్తుంది. అందులో ప్రస్తుతపు నీటి పారుదలకు, గడిగుమ్మ వద్ద తలపెట్టిన జలాశయానికి కొంత తీసివేస్తే నికరం 3,500 ఎమ్. ఎఫ్. టి. ఉంటుంది. ఈ నది వరద నీటి (Flood discharge) గరిష్ఠం 1,11,000 క్యూసెక్కులు.

ఇప్పుడు తలపెట్టిన జలాశయం 2,500 ఎమ్. సి. ఎఫ్. టి. పట్టేరాతి ఆనకట్ట.

ఆనకట్ట నదీ గర్భానికి పైన 90 అ. ఎత్తువుంటుంది. గరిష్ఠ వరద నీటిని వదలటానికి 40 అ. × 20 అ. కొలతలుగల 6 రెగ్యులేటరు గేట్లు ఏర్పాటు చేయబడుతాయి.

రెండు ప్రక్కలలో రెండు ప్రధాన తూములు ఉంటాయి. కాలువలు వాటినుంచి బయలుదేరుతాయి. కుడి కాలువ 10 మైళ్ల పొడుగు ఉంటుంది. దాని క్రింద ఇంచుమించు 5,500 ఎకరాలకు నీటి పారుదల లభిస్తుంది. ఎడమ కాలువ 8 మైళ్ళ,

3 పర్యాయాలు పూర్తిగుండి ఇందుమూలంగ 8,500 ఎకరాలకు నీటి సౌకర్యం [illegible]

ఖర్చు

పరోక్ష ఖర్చులతో సహాయపథకానికి మొత్తం రూ. 118·85 లక్షలు ఖర్చు కాగలదని అంచనా. [illegible] ఎకరాకు [illegible] రూ. [illegible] ప్రకారం పడుతుంది

ముఖ్యాంశాలు


ఆనకట్ట స్థలం

అక్షాంశం	17° 38'
దీర్ఘాంశం	82° 28'
తాలూకా	నరసీపట్నం
జిల్లా	విశాఖపట్నం
ఆరగాణి	173 చ మైళ్ల (Free)
గరిష్ఠ వరద నీరు	1,10,000 క్యూసెక్కులు
నదీగర్భం సగటు మట్టం	+ 288·00
పూర్తి జలాశయ మట్టం	+ 370·00
ఎమ్ డబ్ల్యు ఎల్.	+ 370·00
టి. బి. ఎల్	+ 378·00

మిగులు ఏర్పాట్లు.

రెగ్యులేటరు, 6 నిర్గమన ద్వారాలుంటాయి. ఒక్కొక్క ద్వారం కొలతలు 40 అ. X 20 అ. [illegible] నిర్గమన ద్వారాలుంటాయి. ఒక్కొక్క ద్వారం [illegible] 8 అ. X 10 అ.

హెయిల్ నీటి మట్టం	+ 315·00
గొయ్యి ద్వారాల సిల్ మట్టం	+ 295
రెగ్యులేటర్ క్రెస్టు	+ 350 00
ఆనకట్ట పొడవు	663 అ.
ప్రధాన తూము సిల్ ఎడమవైపు	+ 310·00
డిటో కుడివైపు	+ 305·00
ఎడమవైపు పెద్దకాలవ పొడుగు	8 మై. 3 ఫ.
శక్తి	156 క్యూసెక్కులు
గర్భం వెడల్పు	12 అ.
ఎఫ్. ఎస్. ఎల్. లోతు	5 అ.
ఆయకట్టు	8,500 ఎకరాలు



తాండవ ప్రాజెక్టు స్థలం.

కుడివైపు పెద్దకాలవ పొడుగు	10 మైళ్లు	కాలువలు	10 లక్షలు.
శక్తి	107 క్యూసెక్కులు	పంపిణీ కాలువలు	11·2 ,,
గర్భం వెడల్పు	10 అ.	టి. అండ్ పి.	1·50 ,,
ఎఫ్. ఎస్. ఎల్. లోతు	4·5 అ.	పరోక్ష ఖర్చులు	15·15 ,,
ఆయకట్టు	5,500	నీటి పారుదలవల్లవచ్చే ప్రతిఫలం	5·92 శాతం
	ఖర్చు రూ.	ఎకరా ఖర్చు.	
ఆనకట్ట పనులు	81 లక్షలు	01·25/14,000	రూ. 438·00

ఆదిలాబాదు


ఆదిలాబాదు జిల్లాలో 10 తాలూకాలు ఉన్నాయి. అవి ఇవి.—ఆదిలాబాదు, వుట్నూరు, బోత్, నిర్మల్, మధోల్, ఖానాపురం, లక్సెట్టిపేట, చిన్నూరు, అసిఫాబాదు, సిర్పూరు.

జిల్లా ముఖ్య పట్టణం ఆదిలాబాదు. రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ల ముఖ్యకార్యస్థానాలు ఆదిలాబాదు, నిర్మల్, అసిఫాబాదులలో ఉన్నాయి.

విస్తీర్ణం, జనసంఖ్య.—ఈ జిల్లా విస్తీర్ణం 6265–61 చ.మై 1951 జనాభా లెక్కల ప్రకారం జనాభా 8·32 లక్షలు. ఇందులో 7·09 లక్షలమంది పల్లె ప్రాంతాలలోనూ, 1·23 లక్షలమంది పట్టణ ప్రాంతాలలోనూ ఉంటారు. ఈ జిల్లాలో మొత్తం 1,717 గ్రామాలున్నాయి.

కొండలు, నదులు.—సహ్యాద్రి పరత్వం లేక సాత్మల శ్రేణి యీ జిల్లా వాయువ్యమూల నుంచి ఆగ్నేయమూల వరకు 176 మైళ్లు వ్యాపించివుంది.

ఈ జిల్లాలో ప్రవహించే మిక్కిలి ముఖ్యమయిన నది గోదావరి. ఇది యీ జిల్లా దక్షిణభాగంలో ప్రవహిస్తూ దానిని నిజామాబాదు, కరీం నగరం జిల్లాలనుంచి విడదీస్తుంది. పెన్ గంగ నది పశ్చిమ, వుత్తర సరిహద్దులలో ప్రవహించి వార్ధా,



[illegible] కలుస్తుంది. పెద్దవాగు అనే మరొక నది జిల్లా [illegible] ప్రవహించి ప్రాణహితలో కలుస్తుంది.

ఖనిజాలు.—ఈ జిల్లాలో ముఖ్యంగా బొగ్గు దొరుకుతుంది. అసిఫాబాదు తాలూకా తాండూరు బొగ్గు గనులనుంచి లక్సెట్టిపేట తాలూకా మందమర్రి గనులనుంచి బొగ్గు తవ్వబడుతున్నది.

[illegible] లక్సెట్టిపేట తాలూకాలలో [illegible] (సు. 10 [illegible]) [illegible] ఉంది.

[illegible] వర్షపాతము.—ఈ జిల్లా [illegible] ప్రదేశము. [illegible] నెలలో నెలసరి సగటు ఉష్ణోగ్రత 42 సెంటిగ్రేడు. డిసెంబరులో అది 15·6° కు పడిపోతుంది. సగటు వర్షపాతం 40 అం. ఉట్నూరు, అసిఫాబాదు, సిర్పూరు తాలూకాలలో ఎప్పుడూ మలేరియా వ్యాప్తిలో ఉంటుంది. వెదురు పొదల ఋతువు తరువాత అడవిజ్వరం సంభవిస్తుంది.

భూమి.—ఈ జిల్లాలో ఇసుక నేలలు, ఎర్రనేలలు ఉంటాయి. అయితే నిర్మల్, మధోల్, ఉంటూరు, అసిఫాబాదు తాలూకాలలో కొన్ని చోట్ల నల్ల. రేగడి భూములు, బోత్‌లో మిశ్రమ రేగడి భూములు ఉంటాయి.

నీటి పారుదల.—నీటి పారుదలకు ప్రధానంగా చెరువులు, బావులు ఆధారం. నీటి పారుదల లభించే మొత్తం భూమి అధిక భాగంలో వరి, గోధుమ పండించ బడతాయి. తొలి పంచ వర్ష ప్రణాళికకాలంలో దిగువ ప్రాజెక్టులు చేపట్టబడినవి.—

ప్రాజెక్టు పేరు.	ఖర్చు.	ఆయకట్టు. (ఎకరాలు)
(1)	(2)	(3)
కడం ప్రాజెక్టు	రూ 441·00 లక్షలు	85,000
సీరాల ప్రాజెక్టు	రూ 1·89 లక్షలు	3,000

కడం ప్రాజెక్టు దాదాపు పూర్తి అయింది. పెద్ద కాలువలోకి నీరు 1956 లో వదల బడింది. 1958 లో ఖరీఫ్ ఋతువులో ఇంచుమించు 8,500 ఎకరాలు అభివృద్ధి చేయబడినవి. కాని గడచిన ఏడాది ఆనకట్టకు గండిపడటంవల్ల నీటి పారుదల దెబ్బతిని అభివృద్ధి ఆగిపోయింది. ఆతరువాత ఆనకట్ట పునర్నిర్మాణం మంజూరయింది. పనిచేపట్ట బడింది. సీరాల ప్రాజెక్టు పని యింకా జరుగుతున్నది.

ఇటీవల స్వర్ణ ప్రాజెక్టు మంజూరైంది. దానికి శంకుస్థాపన జరిగింది. పని యింకా చేపట్టవలసి ఉంది.

తొలి పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన పై ప్రాజెక్టులుకాక యీ జిల్లాలో దిగువ ప్రాజెక్టులు ఉన్నాయి. 1. లక్ష్మన్‌చందా ప్రాజెక్టు—ఆయకట్టు 1,100 ఎకరాలు. 2. బాలినల ప్రాజెక్టు—ఆయకట్టు 3,700 ఎకరాలు. ఖానాపురం కాలువ—ఆయకట్టు 6,000 ఎకరాలు. ఈ మూడు యిప్పుడు పూర్తి వినియోగంలో ఉన్నాయి.

100 ఎకరాలు అంతకుమించిన ఆయకట్టుగల చెరువులు 88 ఉన్నాయి. 100 ఎకరాలలోపు ఆయకట్టుగలవి 1,073 ఉన్నాయి.

పంటలు.—ఈ జిల్లాలో ప్రధానంగా వరి, గోధుమ ధాన్యాలు పండించబడతాయి. సగటున వరిక్రింద 1·02 లక్షలు, గోధుమ [illegible] అన్ని [illegible] 76 లక్షల ఎకరాలు ఉన్నాయి. [illegible] విస్తీర్ణం [illegible] మొత్తం భూమిలో 71·5[illegible] శాతం.

పరిశ్రమలు.—ఈ జిల్లా పరిశ్రమలలో కాగితం పరిశ్రమ ముఖ్యమైంది. సిర్పూరు కాగితం మిల్లులో అన్ని రకాల కాగితం సాలుకి 15,000 టన్నులకు పైగా ఉత్పత్తి అవుతుంది. కాగజ్ నగర్‌లో గల సిల్కు ఫ్యాక్టరీ సింథటిక్ సిల్కును తయారు చేస్తుంది. బెల్లంపల్లిలో రసాయనాలు, రసాయన ఎరువులఫ్యాక్టరీ, మంచిర్యాలలో అసోసియేటెడ్ సిమెంటు ఫ్యాక్టరీ ఉన్నాయి. ఈ జిల్లాలో బియ్యంఆడే ఫ్యాక్టరీలు 7, తృణధాన్యాలు ఆడే ఫ్యాక్టరీలు 14, పత్తిపట్టే ఫ్యాక్టరీలు 11 ఉన్నాయి.

కుటీర పరిశ్రమలు.—నిర్మల్ బొమ్మల పరిశ్రమకు, చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి. ముతక బట్టలు, తోలు వస్తువులుకూడా చిన్నయెత్తున తయారు అవుతాయి. ఈ జిల్లాలో 3,000 పైగా నూలు నేత యూనిట్లు, 10 రంగుల అద్దకం యూనిట్లు, 79 జనపనార తయారీ యూనిట్లు, 105 ఉన్ని తయారీ యూనిట్లు, 11 పట్టునేత, 118 తాడునేత యూనిట్లు ఉన్నాయి.

దర్శనీయమయిన స్థలాలు.—బోత్ తాలూకాలోగల కుంటాల జలపాతం ముఖ్యమైనది. దానియెత్తు ఇంచుమించు 110 అ. అది ఆదిలాబాదు–నిర్మల్ రోడ్డుకు తూర్పున 7 మైళ్ల దూరంలో ఉంది. అది రమణీయమైన ప్రదేశం. దానిని యాత్రిక కేంద్రంగా అభివృద్ధి పరచే విషయం ఆలోచనలో ఉంది. కడం ఆనకట్ట, అది నిర్మించబడిన స్థలం చాల బాగుంటాయి. ఆ ప్రదేశాన్ని సౌందర్య నిలయమనవచ్చు. అయితే ఆనకట్ట గండివల్ల యిప్పుడు దానిఅందం చెడిపోయింది. కాని ఆ గండి పూడ్చినమీదట అది దర్శనీయమైన ప్రదేశం కాగలదు.

స్థానిక పరిపాలన.—ఈ జిల్లాలో 9 మునిసిపలు పట్టణాలు ఉన్నాయి. అవి ఇవి.—అసిఫాబాదు, సిర్పూరు, కాగజ్ నగర్, మంచిర్యాల, ఖానాపురం, బోత్, మధోల్, భైంసా, ఆదిలాబాదు. గ్రామ పంచాయతీలు 470 ఉన్నాయి.

తంతి తపాలా కార్యాలయాలు.—ఈ జిల్లాలో 18 సబ్-ఆఫీసులు, 69 బ్రాంచి ఆఫీసులు, 8 తంతి కార్యాలయాలు ఉన్నాయి.

రోడ్లు.—ఈ జిల్లాలో 306 మైళ్ల రోడ్లు ఉన్నాయి. అందులో 297 మైళ్ల కంకర రోడ్లు, 9 మైళ్ల తారు రోడ్లు.

రైలు మార్గాలు.—బ్రాడ్ గేజ్ రైలు మార్గం యీ జిల్లాలో దక్షిణంనుంచి ఉత్తరానికి వ్యాపించి ఉంది. ఈ జిల్లాలో అసిఫాబాదు ముఖ్యమైన రైలు స్టేషను, బెల్లంపల్లి, రాచ్నీ రోడ్డు, మంచిర్యాల, కొల్హాపేట, కాగజ్ నగర్, మక్డి, సిర్పూరు పట్టణాలలోకూడా రైలు స్టేషన్లు ఉన్నాయి. ముఖేడ్‌నుంచి ఆదిలాబాదుకు ఒక మీటర్ గేజ్ మార్గంకూడా ఉంది. దానిపై 6 స్టేషన్లు ఉన్నాయి.

నీటి సరఫరా.—ఆదిలాబాదు పట్టణానికి రక్షిత నీటి సరఫరా ఏర్పాట్లు ఉన్నాయి. మిగిలిన అన్ని ప్రాంతాలలోనూ బావి నీరే ఆధారం. నదులు, వాగులు, దొరువులు, సరస్సుల నీరుకూడా గృహావసరాలకు వాడుకొన బడుతుంది.

సహకారం.—ఈ జిల్లాలో 57 వ్యవసాయేతర సహకార సంఘాలు, 929 వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. వాటి సభ్యుల సంఖ్య వరుసగా 4,983, 49,271 (1955–56).

విద్య.—ఈ జిల్లాలో విద్యా సంస్థల వివరాలు యివి.—

పాఠశాలలు.—ఉన్నత పాఠశాలలు-3, మాధ్యమిక ఉన్నత పాఠశాలలు-5, ప్రాథమిక పాఠశాలలు-752, వయోజన విద్యా కేంద్రాలు-25, ప్రత్యేక వృత్తి విద్యా పాఠశాలలు లేవు.

కళాశాల.—1. ఆర్ట్సు, సైన్సు కళాశాల.

సమాజాభివృద్ధి.—ఈ జిల్లా మొత్తంను 14 అభివృద్ధి కేంద్రాలుగా విభజించబడింది. ప్రస్తుతం పుట్నూరు తాలూకా అంతటా బహూళార్థ సాధక ప్రాజెక్టు ఒకటి ఉన్నది. అక్కడి ప్రజలలో ఎక్కువమంది గోండ్లు. ప్రస్తుతం 15 సమాజాభివృద్ధి కేంద్రాలు (మొదటి అంచె), ఒక పంచాయతీ సమితి, 2 పూర్వ విస్తరణ అభివృద్ధి కేంద్రాలు ఉన్నాయి.

ప్రజా ప్రతినిధులు.—శాసన సభ ప్రయోజనాలకై యీ జిల్లా 6 నియోజక వర్గాలుగా విభజింపబడినది. నియోజక వర్గాల వివరాలు, సభ్యులపేర్లు దిగువ ఇవ్వబడినవి.

నియోజకవర్గం.పేరు. (1)	దానిలోగల ప్రాంతాలు. (2)	సభ్యుల పేర్లు. (3)
1. ఆదిలాబాదు	ఆదిలాబాద్ తాలూకా.	డా. రంగనాథ బాలాన్వార్
2. నిర్మల్	లొహెసేరా సర్కిల్ మినహా నిర్మల్ తాలూకా.	శ్రీ ముత్యం రెడ్డి.
3. లక్సెట్టిపేట	లక్సెట్టిపేట తాలూకా, ఖానాపురం తాలూకా దస్తురబాదు సర్కిలు.	శ్రీ జి. వి. పీతాంబరరావు
4. మథోల్	మథోల్ తాలూకా, నిర్మల్ తాలూకాలో లొహెసేరా సర్కిలు.	శ్రీ జి. గంగా రెడ్డి.
5. సిర్పూరు	సిర్పూరు, చిన్నూరు తాలూకాలు,	శ్రీ కె. రాజ్‌మల్లు.
	అసిఫాబాదు తాలూకా వెంక్డి సర్కిలు.	శ్రీ వెంకటస్వామి, కె.
6. అసిఫాబాదు	బోత్, వుట్నూరు తాలూకాలు, ఖానాపురం తాలూకా, వెంక్డి సర్కిల్ మినహా అసిఫాబాద్ తాలూకా.	శ్రీ కాశీరాం.

లోక సభ, శాసన మండలుల సభ్యుల వివరాలు.—

లోక సభ.—1. శ్రీ ఆశన్న.

శాసన మండలి.—1. శ్రీ మహమ్మదు అసఫ్ ఖాన్

2. శ్రీ బి. సి. గంగారాం.

రాజోలిబండ మళ్ళింపు పథకం

రాజోలిబండ మళ్ళింపు పథకం రక్షణ చర్యగా చేపట్టబడింది. దీనివల్ల వర్షాలులేని ప్రాంతాలు సుభిక్షం కాగలవు. ప్రాజెక్టు పని ఇంకా జరుగుతూండగానే ఈ పథకంవల్ల ఉపయోగం కలుగుతున్నది. ఇటీవల పెద్దకాలువలో 52 వ మైలు వరకూ నీరు వదలబడింది.

తుంగభద్రా నదినుంచి 850 క్యూసెక్కుల నీటిని మళ్ళించటం ఈ పథకం లక్ష్యం. ఈ నీరు కర్నూలు-కడప కాలువక్రింద పూర్వ మద్రాసు రాష్ట్రం పొందిన లాభాలకు ప్రతిగా పూర్వ హైదరాబాదు రాష్ట్రానికి ఇవ్వబడింది. ఈ పంపిణీకి ఒప్పందం జరిగిన మీదటనే, మల్లాపురం వద్ద తుంగభద్ర జలాలను పంచుకొనటం విషయంలో అప్పటి మద్రాసు, హైదరాబాదు ప్రభుత్వాలు ఒక నిర్ణయానికివచ్చి ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఆ ఒప్పందం ఫలితమే ప్రస్తుత తుంగభద్రా ప్రాజెక్టు.

ఈ పనిని పూర్వ హైదరాబాదు ప్రభుత్వం 1944 లో రూ. 162·86 లక్షల అంచనాపై ప్రారంభించింది. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కారణంగా ఆనకట్ట తూములు పెద్దకాలువలో 26·42 మైళ్ళ భాగం మైసూరు ప్రభుత్వానికి కేటాయించబడినవి. ఇందువల్ల పెద్దకాలవలో కొంత భాగం మాత్రమే—26·42 మైలునుంచి 85 మైలు వరకూ—ఆంధ్ర ప్రదేశ్ భూభాగంలో ఉంటుంది. దానినుంచి ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వర్షాకాలంలో 771 క్యూసెక్కుల నీరు లభిస్తుంది.

ఈ పథకాన్ని ప్లానింగ్ కమిషన్ ఆమోదించింది. పూర్వ హైద్రాబాదు రాష్ట్ర తొలి పంచవర్ష ప్రణాళిక పథకాలలో అది చేర్చబడింది.

వివరాలు

ఈ పథకంలో.—

(అ). తుంగభద్రా నదిలో 2,690 అ. పొడుగుగల ఆనకట్ట. దానికి తగినన్ని గొయ్యి తూములు, వరద కట్టలు, ఎడమవైపున తూములు, కుడిప్రక్కన నదితూములు, వరదకట్ట ఉంటాయి. ఇందువల్ల నదిలో ప్రవాహ మట్టం పెరిగి నీటిని ఎడమవైపు ప్రధాన కాలవలోనికి మళ్ళించటానికి వీలవుతుంది.

(ఆ). 85 మైళ్ళ పొడుగు ప్రధానకాలవ నిర్మాణం. ఇది ఆనకట్ట ఎడమవైపునుంచి బైలుదేరి, రాయచూరు జిల్లా మాన్వీ తాలూకాను, మహబూబ్‌నగరం జిల్లా గద్వాల, అలంపురం తాలూకాలను సస్యశ్యామలం చేస్తుంది.

కాబట్టి ఈ పథకం కేవలం రక్షణపని. పై మూడు తాలూకాలలోను వర్షాభావంవల్ల ఎప్పుడూ కరువు వచ్చే ప్రమాదం ఉంటుంది. దాన్ని నివారించి వెనుకబడిన ఆ ప్రాంతం అభివృద్ధికి ఇది దోహదం చేయగలదు.

స్థలం

తుంగభద్రా నదిలో నిర్మితమయిన ఈ ఆనకట్ట తుంగభద్రా డామ్‌కు ఇంనుమించు 80 మైళ్ళ దూరంలో ఉంది—అక్షాంశం 77°–11′, దీర్ఘాంశం 15°–57′.

తూములతోసహా ఆనకట్ట ఎడమభాగం మైసూరు రాష్ట్ర రాయచూరు జిల్లా మాన్వీ తాలూకా రాజోలిబండ గ్రామం సరిహద్దులలో ఉంది. అది రాయచూరు జిల్లా ముఖ్య పట్టణానికి 30 మైళ్ళ దూరంలో ఉండి, దానితో పబ్లిక్ వర్క్సు శాఖ కంకర రోడ్డుచే కలుపబడింది.

ఆనకట్ట కుడిభాగం ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా ఆదోని తాలూకా కందుకూరు గ్రామం సరిహద్దులలో ఉంది.

ముఖ్యాంశాలు

మొత్తం పథకం ముఖ్యాంశాలు దిగువ ఇవ్వబడినవి.

మైసూరు రాష్ట్రంలోగల ఆనకట్ట, తూములు :

1.	ఆరగాణి	23,717 చ. మైళ్ళు
2.	వరద నీటి గరిష్ఠం	7,50,000 క్యూసెక్కులు
3.	ఆనకట్ట పొడవు	2,690 అడుగులు
4.	ఆనకట్ట అగ్ర భాగం	+ 1,090·00
5.	వరద కట్టల పొడవు	4,400 అడుగులు
6.	వరద కట్టకొన మట్టం	+ 1,107·00

స. మ.

7. గరిష్ఠ వరద మట్టం ఆన కట్టపైన స. మ. + 1,104·50

ఆనకట్ట దిగువ స. మ. + 1102·06

8. పునాదిలో మిక్కిలి లోతైన భాగం నుంచి ఆనకట్ట ఎత్తు గరిష్ఠం. 31 అడుగులు

9. మిక్కిలి కనిష్ఠ నీటి మట్టం స. మ. + 1,050·00

10. ప్రధాన తూము అడుగు స. మ. + 6,082·00

11. ప్రధాన తూము నిర్గమన ద్వారాల ప్రమాణం. 6′×7′ గల 5 ద్వారాలు

12. గొయ్యి తూముల అడుగు స. మ. + 1,080·00

13. గొయ్యి నిర్గమన ద్వారాల ప్రమాణం. 6″×7′ గల 3 ద్వారాలు

14. ఆనకట్టపై రాతిపని పరిమాణం. 1·25 మిలియను ఘ. అ.

15. వరద కట్టల పరిమాణం 1·60 మిలియను ఘ. అ.

కాలవ:

1. ప్రవాహ శక్తి
   అ. హెడ్‌వర్క్సువద్ద 850 క్యూసెక్కులు.
   ఆ. ఆంధ్ర ప్రదేశ్ హద్దులో 771 క్యూసెక్కులు.

2. కాలవ పొడుగు—
   (అ). సిమెంటు అంచుకట్టిన భాగం. 68 మైళ్ల 1 ఫర్లాంగు
   (ఆ). సిమెంటు అంచుకట్టని భాగం. 16 మైళ్ల 7 ఫర్లాంగులు

3. గర్భం వెడల్పు—
   (అ) సిమెంటు అంచుకట్టిన భాగం. 23 అడుగులు 17 అడుగుల మధ్య.
   (ఆ). సిమెంటు అంచుకట్టని భాగం. 32 అడుగుల 14 అడుగుల మధ్య.

4. పూర్తి సరఫరా మట్టం—
   (అ). సిమెంటు అంచుకట్టిన మధ్య భాగం. 7 అ. 5 అ.–9 అం.
   (ఆ). సిమెంటు అంచుకట్టని భాగం. 5 అం, 3 అ. మధ్య

5. గర్భం వాలు—
   (అ). సిమెంటు అంచుకట్టిన భాగం. 6,000 లో 1
   (ఆ). సిమెంటు అంచుకట్టని భాగం. 5,000 లో 1

6. రూగోసిటీ కొయిఫిషెంటు—
   (అ). సిమెంటు అంచుకట్టిన భాగం. 0·015
   (ఆ). సిమెంటు అంచుకట్టని భాగం. 0·0225

7. ప్రవాహ వేగం—
   (అ). సిమెంటు అంచుకట్టిన భాగం. సెకనుకి 2·01 అ.
   (ఆ). సిమెంటు అంచుకట్టని మధ్య భాగం. సెకనుకి 2·24; 2 అ

8. ఆంధ్రప్రదేశ్‌లో మొత్త భూమి. 1,61,034 ఎకరాలుము

9. ఆంధ్రప్రదేశ్‌లో సాగులాయకయిన నికరం భూమి. 91,289 ఎకరాలు

10. ఆంధ్ర ప్రదేశ్‌లో నీటి పారుదల సంకల్పించిన భూమి. 35,700 ఎకరాలు
    (అ) అబీవరి 32,700 ఎకరాలు
    (ఆ). సార్వకాలిక పంటలు (చెఱకు వగైరా) 4,500 ఎకరాలు
    ఇ. నీటిపారుదలగల మెట్ట (రాబీ). 48,500 ఎకరాలు
    85,700 ఎకరాలు

11. మొత్తం పథకానికి పూర్వ హైదరాబాదు ప్రభుత్వంచే మంజూరు చేయబడిన అసలు అంచనా ఖర్చు. రూ. 162·86 లక్షలు

12. ఆంధ్రప్రదేశ్‌లోని వను లకు 26·42 మైలు నుంచి 85 మైలు వరకూ కాలువ నిర్మాణానికి పునఃపరిశీలనవల్ల కాగల ఖర్చు. రూ. 293·30 లక్షలు

కాలవ మార్గం:

పెద్దకాలవ 85 వ మైలువరకూ పూర్తిగా కాంటూరువారే ప్రవహిస్తుంది.

పెద్దకాలవ సిమెంటు అంచుగల భాగం 51 మైళ్ల 380 అడుగుల వద్ద ఎరిగిర—అలంపూరు పబ్లిక్ వర్క్సుశాఖ రోడ్డును దాని 27 వ మైలువద్ద దాటుతుంది,


సిమెంటు అంచులేని కాలవ 70 మై. 2 ఫ. వద్ద మధ్య రైల్వే సికిందరాబాదు–ద్రోణాచలం మీటర్‌గేజ్ రైల్వే మార్గాన్ని–మోనపాడు రైలుస్టేషనుకు పైన 134/15, 134/16 తంతి స్తంభాల మధ్యగా దాటుతుంది.

ఇంకా దిగువకు సిమెంటు అంచులేని కాలవ జాని 74 మై, 5 ఫ, వద్ద నిర్మాణంలో నున్న హైదరాబాదు–కర్నూలు రోడ్డు కహ-దారిని దాటుతుంది.

నిర్మాణాంశాలు.

వల్లూరు అక్విడెక్టు ప్రారంభం నుంచి 68/1 మైలువరకూ యీ కాలవకు పూర్తిగా సిమెంటు అంచు కట్టాలని సంకల్పం. వల్లూరు అక్విడెక్టు నిష్క్రమణ ప్రదేశం నుంచి 85 వ మైలు వరకూ సిమెంటు అంచులేని మట్టి కాలవ నిర్మించబడుతుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో మొదటనే పూర్తిగా సిమెంటు అంచు కట్టబడే బహుస్వల్పమైన ప్రాజెక్టులలో యిది ఒకటి.

గర్భానికి సిమెంటు అంచు కట్టడానికి 1 : 6: 10 నిష్పత్తిలోనున్న సిమెంటు కాంక్రీటు ఉపయోగించ బడుతుంది. దీని మందం 4 అం. బెడ్ బాంకింగ్ భాగాలలో దీని మందం 9 అం. ఉంటుంది. ఇందుకు 4 అం. మందానికి సిమెంటుతోసహా ప్రతి 100 చ. అ. లకు రూ 35·00 ఖర్చు కాగలదు.



పంట నీరు—3-7-59 న పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు మహబూబునగరం జిల్లా, గద్వాల తాలూకా ఉప్పలలో రాజోలిబండ మళ్లింపు పథకం ప్రధాన కాలువలోకి నీరు వదలుతున్న దృశ్యం.

పక్కల అంచు కట్టడానికి 3 అం. మందంగల ప్రీకాస్ట్ వైబ్రేటెడ్ సిమెంటు కాంక్రీటు పలకలు ఉపయోగించ బడతాయి. ఇవి జి. సి. 1 : 3 : 6 నిష్పత్తిలో తయారు చేయబడతాయి. ఈ పలకలను 2 అ × 1½ అ × 3 అం. పరిమాణంలో ముందు తయారుచేస్తారు. తరువాత గట్టువాలులో వాటిని పరచి 1 : 3 నిష్పత్తిలోనున్న సిమెంటు మోర్టారుతో ఒకదానితో ఒకటి కలుపుతారు. పైన 1½ అ. వెడల్పుగల వి. సి. సి. పలకలతో అంచుకడతారు. ఈ రకం పనికి ప్రతి 100 అ. రూ 60 లు ఖర్చు అవుతుంది. ఇందులో తయారు, రవాణా, పలకలను పరచి అతకడంతోసహా అన్నిటికి అయ్యే ఖర్చు చేరి వుంటుంది.

కాలవ నిమిత్తం రాతినేలలు, మరీ గట్టి నేలలు త్రవ్వేటప్పుడు కాలవ పక్క అంచుకి 6 అం. మందం రాళ్లు వుపయోగించ బడతాయి. ఈ సందర్భంలో 1 : 8 నిష్పత్తిలోనున్న సిమెంటు మోర్టారు వుపయోగించ బడుతుంది. పైన 1 : 6 నిష్పత్తిలోనున్న సిమెంటు 1 అం. మందాన్ని వుపయోగించబడుతుంది. ఈ రకం కట్టుబడికి ప్రతి 100 చ. అ. కు రూ 75·00 ఖర్చు అవుతుంది. ఇందులో సిమెంటు ఖరీదుకూడా చేరివుంటుంది.

నీటి పారుదల సౌకర్యాలు.

58 మైళ్ళ 4 ఫర్లాంగుల 432 అడుగుల నిడివివుండగల పెద్ద కాలవ, దాని పంపిణీ కాలవలక్రింద ఆంధ్ర ప్రదేశ్‌లో నికరం 1,16,034 ఎకరాలభూమి వుంటుంది. ఇందులో స. మట్టం 885·00 కి దిగువనగల 1,200 ఎకరాలభూమి చేరిలేదు. ఇది కర్నూలు జిల్లాలో సంకల్పించిన సిద్ధేశ్వరం జలాశయం క్రింద మునిగిపోవచ్చు.

భూమి స్వభావం, నీటి పారుదలకు అవి తగివుండటం, రైతుల శక్తి, అందుబాటులోనున్న నీరు. నీటిని పొదుపుగా వాడుకుంటూ సాధ్యమైనంత ఎక్కువ భూమికి నీటి పారుదలను సమకూర్చ

టానికిగల అవకాశాలను దృష్టిలో పెట్టుకొని మొత్తం 85,700 ఎకరాలకు నీటి పారుదల లభింపచేయాలని నిర్ణయించ బడింది. ఇందులో 32,700 ఎకరాలు ఆబీ వరి, 4,500 ఎకరాలు చెఱకువంటి సార్వకాలిక పంటలు, 48,500 ఎకరాలు రాబీ ఋతువు నీటి పారుదల మెట్ట పంటలక్రింద ఉంటాయి. ఈ రకమైన [illegible] [illegible] ప్రయోజనం [illegible]

పెద్ద కాలవ క్రింద 29 పంపిణీ కాలువలున్నాయి. అవి రాష్ట్రంలో నీటికై తపిస్తున్న 85,700 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యాలు కల్పిస్తాయి. ఈ భూములు గద్వాల తాలూకాలో 6 గ్రామాలలోను, అలంపురం తాలూకాలో 66 గ్రామాలలోనూ, తుంగభద్ర ఎడమగట్టునగల కర్నూలు జిల్లా గ్రామాలు నాలుగింటి లోనూ వున్నాయి. నీటి పారుదల తీవ్రత 75 శాతం. ఇది మిక్కిలి ఎక్కువ.

జరుగుతున్న కృషి.

పెద్ద కాలవ త్రవ్వకం పని, అంచుకట్టడం పని 66 వ. మైలు వరకు దాదాపు పూర్తయింది. అయితే కొన్ని వంతెనల పనులు మాత్రం తరవాయి వున్నాయి. 53 వ మైలులో జుల్కాల్ వాగును దాటడానికి ఒక అడ్డకట్ట (అక్విడెక్టు), 59 వ మైలులో రంపూరువాగును దాటడానికి మరొక అడ్డకట్ట నిర్మించబడాలి. అలాగే 52, 53 మైళ్ళలో రెండు చిన్న వంతెనలు, 55 వ మైలులో 2 చిన్న వంతెనలు నిర్మింపబడాలి. 66 వ మైలు వరకు పూర్తి చేయవలసిన పనులు యివి మాత్రమే. వీటిలో జుల్కాల్ అడ్డకట్ట, 4 చిన్న వంతెనల పని బాగా జరుగుతున్నది. రంపూరు అడ్డకట్ట డిజైనులు, అంచనాలు కూడా అందాయి. ఈ పనిని కూడా 1959 అక్టోబరులో ప్రారంభించి చురుగ్గా జరపాలని సంకల్పించ బడింది. పెద్ద కాలవ త్రవ్వకం పని 67 మైలు నుంచి 70 మైలు వరకు చురుగ్గా జరుగుతున్నది.

ఇంత వరకు 13 పంట కాలవలు అన్ని విధాలా పూర్తిచేయ బడినవి. 17 వ కాలవ, 25 వ కాలవ సగం పూర్తి అయినవి. 28 వ కాలవ వరకు-దానితోసహా-గల మరి నాలుగు కాలవల పని బాగాజరుగుతున్నది. వీటి త్రవ్వకం పూర్తి అయింది. అడ్డంగా నిర్మించవలసిన రాతి పనులు, పొలాలకు నీటిని అందించే శాకోపశాఖల నిర్మాణం మాత్రం మిగిలివుంది.

పరిశీలన.

70 వ మైలు నుంచి 78 వ మైలు వరకు పెద్ద కాలవ మార్గం నిర్ణయించబడింది. మిగిలిన భాగం అనగా 78 నుంచి 85 వ మైలు వరకు పరిశీలనలు చురుగ్గా జరుగుతున్నాయి.

28 వ కాలవ వరకు పంపిణీ కాలవల పరిశోధన, డిజైను పూర్తి అయాయి. వాటి నిర్మాణం చేపట్టబడింది కూడా. 29 నుంచి 40 వరకు గల పంపిణీ కాలవల మార్గ నిర్దేశం డిజైన్ల విషయంలో కూడా పని జరుగుతున్నది.

ఆయకట్టు మట్టం కొలత, స్థిరీకరణ.

1,55,050 ఎకరాల మట్టం కొలత (ఆయా భూముల [illegible] పూర్తి అయింది. [illegible] జలాశయం పూ. జ. మ. అయిన స. మ. 855.00 కాంటూర్‌కు దిగువనగల 12,000 ఎకరాలు చేరి లేవు. మట్టం కొలత పని 1958 జూన్‌లో ఆరంభమయింది. యావత్తు భూమి విషయం లోనూ ఈ కొలత పని పూర్తి అయింది.

ఆయకట్టు స్థిరీకరణ విషయంలో వ్యవసాయ శాఖ భూసార రసాయన వేత్తలతో సంప్రదించబడుతున్నది. వారు పొలాం లోను, ప్రయోగశాలల్లోను జరిపిన ప్రయోగాల ద్వారా భూమి గుణాలను నిర్ణయించి, దాని స్వభావం, వాలు, మురుగు పారుదల సౌకర్యాలు—వీటి దృష్ట్యా నీటి పారుదల క్రింద పండే మూడు రకాల పంటలలోను ఒక్కొక్కదానికి మిక్కిలి అనువయిన భూమిని నిర్ణయిస్తారు. ఈ విధంగా ఆయకట్టును నిర్ణయించే పద్ధతి యీ రాష్ట్రంలో యీ ప్రాజెక్టుపై మొట్టమొదటి సారిగా ఆరంభించబడింది. 30,098 ఎకరాల విషయంలో స్థిరీకరణకు తుది రూపమివ్వబడింది. ఈ భూమి 12/ఎ నుంచి 28 వరకూ గల పంపిణీ కాలువల క్రింద వుంది. ఇంకా 55,602 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవలసి వుంది. ఈ 55,602 ఎకరాలలోను 29—39 పంపిణీ కాలవల క్రిందగల 36,000 ఎకరాలు తాత్కాలికంగా స్థిరీకరించబడ్డాయి. 33—40 పంపిణీ కాలవల క్రిందగల భూమి పరిశీలనకూడా చకచక నడుస్తున్నది. స్థిరీకరణ పని 1958 జూన్‌లో ఆరంభమయింది. సంవత్సరం తిరిగేసరికి యావత్తు ఆయకట్టు భూమిలోను 76 శాతం పరిశీలించబడి స్థిరీకరించబడింది.

నీటి పారుదల అభివృద్ధి.

పెద్ద కాలవలో 41 వ మైలు వరకూ నీటి పారుదలకు నీరు తొలుదొల్త 7-7-58 తేదీన వదలబడింది. అప్పటికి 19·17 మైళ్ళ పంపిణీ కాలువలు, 4·50 మైళ్ళ పిల్ల కాలువలు, 21·28 మైళ్ళ పొలం కాలువలు ఏర్పాటయినవి. ఇవి పూర్తయిన 9 పంపిణీ కాలవల-12/ఎ నుంచి 19/ఎ-క్రింద మొత్తం 1,302 ఎకరాల ఆబీ వరి పంటకు ఉపకరిస్తాయి.

ఇందులో క్రిందటి ఋతువులో 541 ఎకరాల మాగాణీ భూమి మాత్రమే అభివృద్ధి పరచబడింది.

ఈ ఋతువులో మొత్తం 30 మైళ్ళ పంపిణీ, ఉపపంపిణీ కాలువలు, 36—60 మైళ్ళ పొలం కాలువలు పూర్తి చేయబడినవి. ఇందువల్ల ఆబీ వరికి 5,284 ఎకరాలకు, నీటి పారుదలగల మెట్ట పంటలకు 4,262 ఎకరాలకు, నీటి పారుదల లభించే అవకాశ

మేర్పడింది. ఈ భూములు గద్వాల తాలూకాలో 6 గ్రామాల లోను, అలంపురం తాలూకాలో 11 గ్రామాలలోను ఉన్నాయి.

రెవిన్యూ, వ్యవసాయ శాఖలకు సంబంధించినంతవరకూ అభివృద్ధి ఏర్పాట్లు పూర్తి అయినవి. ఈ ఋతువులో యీ భూమిలో కనీసం సగమయినా తప్పక అభివృద్ధి చేయబడుతుందని భావించబడుచున్నది

తెలంగాణా ప్రాంతంలో మొట్టమొదటి సారిగా ఏలం రాయితీ మాగాణి భూముల విషయంలో 25 ఎకరాల వైవారం వరకును, నీటి పారుదల పొందే మెట్ట ప్రాంతం విషయంలో ఒక్కొక్క సర్వే నెంబరు వరకును త్రవ్వబడుతున్నాయి. ఈ అదనపు సౌకర్యంతో అభివృద్ధి వేగం హెచ్చుటం తథ్యం

వ్యయం.

ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దులలో పునర్విమర్శించిన ఖర్చు రూ 293·30 లక్షలు వుండగలదని భావించబడుతున్నది. మిగిలిన పనిని పూర్తి చేయడానికి ఇంచుమించు రూ 65.00 లక్షలు కావాలి.

క్రితం సంవత్సరం యీ ప్రాజెక్టుకి రూ 42.00 లక్షలు కేటాయించబడ్డాయి. అంతా ఖర్చు పెట్టబడింది. ఇంతవరకూ ఈ ప్రాజెక్టుపై ఏ ఒక్క సంవత్సరంలోనూ యింత హెచ్చు మొత్తం ఖర్చు కాలేదు.

పబ్లిక్ వర్క్సు శాఖ డివిజన్.

నిర్మాణం పనిని 4 శాఖలుగల పబ్లిక్ వర్క్సు శాఖ డివిజన్ చూస్తున్నది. దాని ముఖ్య కార్యాలయం ఉప్పల్ ప్రాజెక్టు శిబిరంలో వుంది.

పెద్ద కాలువ, పంపిణీ కాలవల ఆయకట్టు మట్టం కొలత, స్థిరీకరణ, పరిశీలనకు సంబంధించిన పనులను మరొక ప.వ.శా. డివిజన్ చూస్తున్నది. దాని ముఖ్యకార్యాలయం అలంపురంలో వుంది. దానిక్రింద మూడు శాఖలు పని చేస్తున్నాయి. భూమి పరిశీలన, ఆయకట్టు స్థిరీకరణ, అభివృద్ధి, భూ సంపాదనలకు సంబంధించిన పనులను ఒక స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, ఒక భూసార రసాయనవేత్త, ఒక వ్యవసాయ సహాయకుడు చూస్తున్నారు. వారిక్రింద తగినంత సిబ్బంది ఉంది.

భావి కార్యక్రమం.

మట్టం కొలత పని పూర్తి అయింది. కనుక ప్రాజెక్టు మిగిలిన పనిని సాధ్యమైనంత శీఘ్రంగా పూర్తి చేయటానికై అలంపురంలోని మట్టం కొలత డివిజన్‌నికూడా పూర్తి వికాసం పొందిన నిర్మాణం డివిజన్‌గా మార్చి దానికి మిగిలిన పనులను-వల్లూరు అక్విడెక్టుకి ఆవల 68/1 మైలునుంచి, 26 వ పంపిణీ కాల్వ మొదలు పంపిణీ కాలవల పూర్తి-అప్పగించాలని నిర్ణయించబడింది.

ఇప్పుడు నిర్మాణం డివిజన్లు రెండు ఉంటాయి కాబట్టి యావత్తు ప్రాజెక్టు అన్ని విధాలా ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరినాటికి పూర్తి కాగలదని ఆశించబడుతున్నది.

1960 జూన్ ఆఖరి నాటికి పెద్ద కాలవ 60 వ మైలువరకూ నీటి పారుదల సౌకర్యాలు విస్తరించబడతాయి. అప్పుడు మొత్తం 36,370 ఎకరాలకు నీటి పారుదల లభించే అవకాశం ఉంటుంది. ఈ భూమి సంకల్పించిన మొత్తం ఆయకట్టులో 44·80 శాతం.

లాభం పొందే గ్రామాలు.

గద్వాల తాలూకా.

1. తొత్తినేరిదొడ్డి, 2. సింధనూరు, 3 పులికాల్, 4. చిన్న తాండ్రపాడు, 5 కేశవరం, 6 ఉప్పల్.

అలంపురం తాలూకా.

7. వేణిసోంపురం, 8. పెద్ద ధన్వాడ, 9. చిన్న ధన్వాడ, 10. నాగనూరు, 11. మందొడ్డి, 12. వహసెర్ల, 13. టంగాల్, 14. కొంకాల్, 15. పెదమాటిగర్లపాడు, 16. ముండ్లదిన్నె, 17. పెద్ద తాండ్రపాడు, 18. రాజోలి, 19. తుమ్మెళ్ల, 27. జులికాల, 21. వడ్డపల్లి 22. తూర్పు గార్లపాడు, 23. బుడరాసు, 24. సైసాడు, 25. కలుకుంట్ల, 26. బుడ్డిపాడు, 27. కోయిల్‌దిన్నె, 28. జిల్లేడుదిన్నె, 29. మద్దూరు, 30. అమర్‌వాయ్, 31. కుర్విపాడు, 32. గోకులపాడు, 33. మోనపాడు, 34. చిన్నిపాడు, 35. పొడేల్‌పాడు, 36. బొంకూరు, 37. మిన్నిపాడు, 38. ఆమదాలపాడు, 39. నారాయణపురం, 40. చందాపురం, 41. చిన్న పొట్లపాడు, 42. పెద్ద పొట్లపాడు, 43. కలుగొట్ల, 44. పుల్లూరు, 45. బొర్వాయిపల్లి, 46. ధర్మవరం, 47. జల్లపూరు, 48. చందూరు, 49. మరమంగల్, 50. ఇటికలపాడు, 51. రామక్కులగుంట, 52. ఖానాపురం, 53. షాలిపురం, 54. తక్కశిల, 55. సెరిపల్లి, 56. ప్రగటూరు, 57. కంసుపాడు, 58. ఉండవల్లి, 59. చిన్న ఆమిదాలపాడు, 60. నంగన్వాయ్, 61. క్యాతూరు, 62. కోనేరి, 63. భికాపురం, 64. గొండిమల్ల, 65. భీమవరం, 66. ఊటుకూరు, 67. బైరపురం, 68. దానపురం, 69. గొండిపర్ల, 70. ఇమాంపురం, 71. కోనిపురం, 72. అలంపురం.

కర్నూలు జిల్లా.

73. పంచలింగాల, 74. ఇ. తాండ్రపాడు, 75. నింగవరం, 76. రేవమడ.

1961 జనాభా లెక్కలు

“జనాభా లెక్కల తయారీకి సిబ్బంది, ప్రజలు యిరుపక్షాలు వుండాలి. ఆపని విజయానికి సేకరణ వుద్యోగి ఎంత బాధ్యుడో అతనికి వివరాలు చెప్పే ప్రతి పౌరుడూకూడా అంతే బాధ్యుడు. భారతీయ జనాభా లెక్కల చట్టం ప్రకారం ప్రతి వ్యక్తి, జనాభా లెక్కల అధికారి వేసిన ప్రశ్నలన్నిటికీ సరైన జవాబులు చెప్పాలి. జనాభా లెక్కల సేకరణ సందర్భంలో తెలుసుకున్న వివరాలు ఖచ్చితంగా గుప్తంగా వుంచబడతాయి, వాటిని స్టాటిస్టికల్ ప్రయోజనాలకు మాత్రమే వినియోగిస్తారు. జనాభా లెక్కల సందర్భంలో సేకరించబడిన వివరాలు దేశఆర్థికాభివృద్ధికి మన నిపుణులు తయారుచేసే ప్రణాళికలకు ప్రాతిపదికగా ఎంతో ముఖ్యమయినవి. ఈ జాతీయ కృషిలో సహకరించి పూర్తిగా తోడ్పడమని ప్రతి పౌరునికి విజ్ఞప్తి చేస్తున్నాను” అని 1961 జనాభా లెక్కల ముసాయిదా ఎన్యూమరేషన్ షెడ్యూళ్ల పూర్వ పరీక్ష సందర్భంలో యిచ్చిన ఒక సందేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు.—

‘ మన దేశంలో 1961 జనాభా లెక్కల సేకరణకై సన్నాహాలు జరుగుతున్నాయి. ఇది స్వాతంత్ర్యసిద్ధి పిమ్మట రెండవ సేకరణ కాగలదు.”

“స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి మన దేశం శరవేగంతో పురోగమిస్తున్నది. స్వాతంత్ర్య లబ్ధి, అటు తర్వాత వరుసగా అమలు జరిగే పంచవర్ష ప్రణాళికలవల్ల మన జాతీయ జీవిత దృక్పథంలో సమూలమయిన మార్పులు వచ్చినవి. దేశంలో ఇప్పుడు విప్లవాత్మకమైన మార్పులు జరుగుతున్నాయి. క్రిందటి జనాభా లెక్కల సమయంలోలేని ప్రబలమైన పరిణామ శక్తులు ఇప్పుడు పనిచేస్తున్నాయి. అవి బహుశా వచ్చేకొన్ని దశాబ్దాలలో తమ పనిని పూర్తిచేయవచ్చు. కాబట్టి ఇప్పుడు మనం ప్రారంభిస్తున్న దేశ జనాభా లెక్కలకు వారికొంత ప్రాముఖ్యమేర్పడుతున్నది. 1961 జనాభా లెక్కల నిమిత్తం తయారుచేసిన ముసాయిదా జనాభా లెక్కల ప్రశ్నావళిలో కాలానుగుణమైన గమనార్హమైన కొన్ని మార్పులు చేయబడినవి. ఇది ముదావహం. వెనుకటి జనాభా లెక్కలతో సంబంధాన్ని కొనసాగిస్తూనే మన దేశ ఆర్థిక వ్యవస్థలో అతి ప్రధానమైన కుటుంబ ఆర్థిక వ్యవస్థా సిద్ధాంతానికి యీ ప్రశ్నావళిలో తగిన ప్రాముఖ్యమివ్వబడింది. వృత్తులు, పరిశ్రమల తరగతుల పూర్తి వివరాలను, మనుష్య బలగం వనరుల సరైన లెక్కలను తెలుసుకొనటానికి ప్రయత్నం జరిగింది. పట్టణాలకు తరలి వెళ్లే ప్రజల వివరాలు, నిరుద్యోగం, సరిపడ వుద్యోగం లేకపోవడంవంటి అతిముఖ్య విషయాలను విశదపరచగలనని అది ఆశిస్తున్నది. ఈ విధంగా నేడు జనాభా లెక్కలు అంటే కేవలం మనుష్యుల లెక్కకాక ప్రజల సాంఘిక, ఆర్థిక వ్యవస్థ పరిశీలనగా మారింది.

“జనాభా లెక్కల ప్రశ్నావళి విజయం దాని సిద్ధాంతాన్ని జనాభా లెక్కలను సేకరించేవారు, ప్రజలు అర్థం చేసుకొనటంపైనా, వాటిద్వారా ప్రజలనుంచి సరైన సమాచారాన్ని పొందడానికిగల వీలుమీద ఆధారపడి వుంటుంది. రాష్ట్రంలో నిర్ణీతమైన ప్రాంతాలలో యీ ప్రశ్నావళి పూర్వ పరీక్ష చేపట్టబడింది. ఇంచుమించు 6,450 కుటుంబాలు పూర్వపరీక్ష చేయబడగలవు. ఈ పూర్వ పరీక్ష చాలా ముఖ్యమైనది. ఇది జనాభా లెక్కల సంస్థకు అవసరమైన అనుభవాన్నిచ్చి ప్రశ్నావళి వుపయోగంలో ఆచరణలో ఏమైనా చిక్కులున్నట్లయితే సూచిస్తుంది. దానిని బట్టి ఆఖరున మిక్కిలి అనుగుణమైన ప్రశ్నావళిని తయారుచేసి అసలు జనాభా లెక్కల సేకరణకు దానిని వుపయోగించడానికి వీలు కలుగుతుంది.

“జనాభా లెక్కలు బృహత్తరమైన జాతీయ కృషి దానికి అందరి సహకారం శ్రద్ధాసక్తులు అవసరం. ఇప్పుడు పూర్వ పరీక్షకు నియమితులైన సిబ్బంది చక్కగా పనిచేస్తారనే విశ్వసిస్తున్నాను.”

కొత్త విషయాలు.

నేడు మనదేశంలో పరిస్థితులు బాగా మారిపోయాయి. ఇప్పుడిక్కడ పరిణామ శక్తులు పనిచేస్తున్నాయి. ఇదే పద్ధతిలో యీ మార్పులు కనీసం యీ శతాబ్దాంతానికి ఇంకా ఎక్కువ కావచ్చు. కాబట్టి జనాభా లెక్కల విషయంలో నిజమైన ప్రాముఖ్యంగల మార్పును కొంత తేవడానికి

ప్రయత్నించవలసీవచ్చింది. ఇదివరలో జనాభా లెక్కలకు ప్రధానంగా వ్యక్తులకు సంబంధించిన సమాచారం సేకరించబడేది ఈ సారి కుటుంబ ఆర్థిక వ్యవస్థా సిద్ధాంతానికి తగినంత ప్రాముఖ్యమివ్వబడింది. ఒకవంక బ్రహ్మాండమైన పారిశ్రామిక విప్లవం జరుగుతూనేవుంది. కాని మన జనాభాలో చాలామందికి ఇంకా సాంప్రదాయసిద్ధమైన కుటుంబ వ్యాపారమే [illegible] ఆధారపడివున్నారు. ఈ విషయం [illegible] ఆర్థిక వ్యవస్థ స్వభావాన్నిబట్టి గృహ పరిశ్రమలను రక్షించి అభివృద్ధి చేయుటకు అవకాశం [illegible] క్లిష్టదశలోవుంది. కాబట్టి ఇప్పుడు వివిధ రకాల వ్యవసాయం, గృహ పరిశ్రమలు లేక వ్యాపారాన్ని ఎన్ని కుటుంబాలు, ఎంత మంది ప్రజలు అనుసరిస్తున్నారో తెలుసుకొనటం అవసరం. అనగా డబ్బు సంపాదనకై ఎన్ని కుటుంబాలు, ఎందరు ప్రజలు ఇంకా మన పాత కార్యకలాపాలకు కట్టుబడివున్నారో తెలుసుకోవాలన్నమాట. కేవలం వ్యక్తులకు సంబంధించిన వివరాలు సేకరిస్తే యీ విషయం తెలియదు. కాబట్టి ప్రస్తుత జనాభా లెక్కలలో మొత్తం కుటుంబానికి సంబంధించిన సమాచారం తెలుసుకోవాలని సంకల్పించబడింది. ఎందువల్లనంటే వ్యవసాయం కాని గృహ పరిశ్రమకాని వైయక్తికంగా కాక మొత్తం కుటుంబం చేత సమిష్టిగా నిర్వహించబడుతుంది. ముఖ్యంగా స్వంత ఉపయోగానికి, వస్తుమార్పిడి నిమిత్తముచేసే ఉత్పత్తి విషయంలో ఇది మరీ నిజం. కుటుంబ వ్యవసాయం, కుటుంబ పరిశ్రమలు లేక వ్యాపారానికి సంబంధించిన వివరాలు కుటుంబ షెడ్యూలులో వ్రాయబడతాయి. దేశంలోని ప్రతి వ్యక్తిని లెక్కపెట్టి, ప్రతి వ్యక్తికి సంబంధించిన వివరాలు వ్రాయనిదే జనాభాలెక్కలు పరిపూర్ణం కావు. కాబట్టి, 1961 జనాభాలెక్కల నిమిత్తం ప్రవేశపెట్ట సంకల్పించిన ఫారమ్‌లలో ప్రతి కుటుంబ షెడ్యూలుకు వ్యక్తి స్లిప్పులు అంటించబడతాయి.

1961 జనాభాలెక్కలలో ప్రజలవలస, వ్యవస్థా నిర్మాణాలకు సంబంధించిన సమస్య పరిశీలించబడుతుంది, ఇది చాలా ముఖ్యమైన పరిశీలన. దేశంలో పరిశ్రమలు వృద్ధిపొందటంతో, పట్టణాలకు తరలివెళ్ళే ప్రజల సమస్యకు ఎంతోప్రాముఖ్యం వచ్చింది. ఈ విషయంలో 1961 జనాభాలెక్కలలో విలువైన సమాచారం కొంత లభించవచ్చు.

1961 జనాభాలెక్కలలో పరిశ్రమలలో పనిచేసేవారికి సంబంధించి విపులమైన, నిర్దుష్టమైన సమాచారాన్ని తెలియజేయాలని ఆశయం. కార్మికులందరూ రెండు రకాలుగా విభజించబడతారు. ఒకటి, వ్యక్తుల వృత్తి ననుసరించిన విభజన. రెండు, ఆ వ్యక్తి పనిచేస్తున్న పరిశ్రమకు సంబంధించినది. క్రిందటి జనాభాలెక్కలలో జనాభా స్థూలంగా 8 జీవనోపాధి తరగతుల క్రింద విభజించబడింది. ఒక్కొక్క తరగతి క్రింద డబ్బు సంపాదించేవారు, వారి ఆశ్రితులు పేర్కొనబడ్డారు. అది అప్పటి ఆర్థికపరిస్థితికి తగివుంది. కాని 1961 లోను, అటు పిమ్మటకూడా మనుష్య బలగం అవకాశాలను స్పష్టాతి స్పష్టంగా విపులంగా తెలియచేయటం అవసరం. జనాభా లెక్కల టేబుల్సు ఇప్పుడు ఢిల్లీలో రిజిస్ట్రారు-జనరల్ కార్యాలయంలో పరిశీలించబడుతున్నాయి. 1961 జనాభా లెక్కలలో సేకరించిన సమాచారం ప్రకారం, వృత్తి, పరిశ్రమల రకాలదృష్ట్యా కార్మికులను [illegible] 1500 [illegible] [illegible] [illegible].

[illegible] మార్చటం ఒక సమస్య. విపులమైన యీ తరగిలవారీ విభజన యీ సమస్యా పరిష్కారానికి తోడ్పడుతుంది. మోట వ్యవసాయ పరికరాలను తయారుచేసే ఒక కమ్మరిచేత అతిక్లిష్టమైన ఫౌండ్రి లేక మెషిన్ టూల్ ఫ్యాక్టరీలోనూ, బెనారస్‌లో చేనేత మగ్గాలమీద చీరలు నేసుకునే వ్యక్తిచేత మద్రాసులోని సూపర్ హైడ్రాఫ్టు నూలు, నేత ఫ్యాక్టరీలోనూ పనిచేయించటం సాధ్యమేనా అన్న విషయం తెలుసుకొనటం ప్రణాళికా నిర్మాతలకు చాల ముఖ్యం. వంశపారంపర్యమైన వృత్తులలో ఎందరువున్నారో తెలిసినప్పుడే ఆ వృత్తులలో ఎంతమంది కొనసాగాలో ప్రభుత్వానికి తెలుస్తుంది. అది తెలియక ఆ వృత్తులనుంచి కొందరిని తొలగిస్తే అందువల్ల పారిశ్రామిక రంగానికి లాభం కలగదు సరికదా ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది.

వృత్తి, ఉద్యోగాలులేని ప్రజలు తగినవిధంగా విద్యార్థులు, గృహిణులు, ఆశ్రితులు, ఉద్యోగ విరమణచేసినవారు, నిరుద్యోగులు వగైరా తరగతులుగా విభజించబడుతారు.

జనాభా లెక్కల చరిత్రలో మొట్టమొదటిసారిగా ఇప్పుడు కుటుంబ పనిమనిషిని లెక్కలోకి తీసుకొనడం జరుగుతుంది. ఈ మనిషికి రొక్కంగా ప్రతిఫలం ముట్టదుకాని ఆమనిషి లేనిదే మన దేశంలో పని జరుగదు. ఈ కుటుంబ పనిమనుషులు స్త్రీ పురుషులుగా, స్థూలమైన వయస్సు వర్గాలుగా విభజించబడతారు. వారు యేరకం వృత్తి లేక పరిశ్రమలో వున్నారో తెల్పబడుతుంది. ఈ వివరాలవల్ల చాలీచాలని పని పరిమాణం ఎంతో పరోక్షంగా సూచితమవుతుంది.

పైన చెప్పిన కొత్త విషయాలుకాక ఇంకా అక్షరాస్యత, తెలిసిన భాషలు, మతం, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు మున్నగు వివరాలు కూడా సేకరించబడతాయి. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులుకాక తదితరమైన కులాల వివరాలు సేకరించబడవు. కారణం అది భారత రాజ్యాంగానికి అనుగుణమైన చర్యకాదని భావించబడటమే.

సేకరణ వ్యవస్థ.

జనభా లెక్కలసేకరణ వ్యవస్థ పది సంవత్సరాలకోసారిపుట్టి తన పని పూర్తిచేసుకొని అంతర్ధానమవుతుంది. మళ్లీ పది సంవత్సరాల అనంతరం అంతకు రెట్టింపు బలంతో పుడుతుంది. జనభా లెక్కల చట్టం 1948 లోనే శాశ్వత శాసన గ్రంథంలో చేర్చబడింది.

ఆ చట్టమే యీ సేకరణకవసరమైన శాసనబలాన్ని ఇస్తుంది. జనాభా లెక్కలసేకరణ ప్రధానంగా పరిపాలనాసంబంధమైన చర్య. కొంతకాలంపాటు యావత్తు పరిపాలనా యంత్రంశక్తి సామర్థ్యములు ఇందుకు వినియోగించబడతాయి. ఆతరువాత ఇక వాటి అవసరం ఉండదు. అపైన యీవిషయంలో ప్రతిఫలంలేకుండా చాల మంది పనిచేయాలి. జనాభా లెక్కల చట్టం ప్రకారం అన్ని రంగాలలో వీరు ఇంచుమించు 10 లక్షల మంది ఇందుకు తీసుకోబడతారు. వారు తగినంతకాలం చేసిన చక్కని పనికి ప్రతిఫలమేమీ యుండదు. భారతీయ జనాభా లెక్కల చట్టం ప్రకారం జనాభా లెక్కల అధికారులుగా నియమితులైనవారు బాధ్యతనువహించాలి. అలాగే పౌరులు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాలి. ఏమైనా జనాభా లెక్కలసేకరణ జయప్రదంకావటానికి సేకరణోద్యోగులు, ప్రజలు పరస్పరసహకారంతో సద్భావంతో మెలగాలి.

జనాభా లెక్కల చట్టం క్రింద కేంద్రంలో ఒక జనాభా లెక్కల కమిషనరు ఉంటాడు. ఈయన దేశమంతటా జరగవలసిన కార్యక్రమాన్ని నిర్దేశిస్తాడు. రాష్ట్రంలో పనికి ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కొక్క సూపరింటెండెంటు నియమింపబడతాడు. జనాభా లెక్కల కార్యక్రమం ఎక్కువగా జిల్లాలోని శాశ్వత పరిపాలనాయంత్రంద్వారా జరగాలి. జనాభాలెక్కల చట్టంక్రింద రాష్ట్ర ప్రభుత్వం వివిధ స్థాయిలలో జనాభా లెక్కల అధికారులను నియమిస్తుంది.

జిల్లాలో జనాభా లెక్కల వ్యవస్థకు పెద్ద జిల్లా జనాభా లెక్కల అధికారి, ఈయన సామాన్యంగా జిల్లా కలెక్టరు అయివుంటాడు. ప్రాంతాలు, సేకరణోద్యోగుల శిక్షణ మొదలగువాటికి యీయన ఏర్పాట్లుచేస్తాడు. కలెక్టరికి ముఖ్యకార్యాలయంలో ఆయన పర్సనల్ అసిస్టెంటు లేక జనాభా లెక్కల చట్టం క్రింద జనాభా లెక్కల అధికారిగా ప్రకటించబడి ఉప జిల్లా జనాభాలెక్కల అధికారియని పేరుపెట్టబడిన అధికారి సహాయం చేస్తారు. డివిజనల్ జనాభా లెక్కల అధికార్లు, అనగా సబ్-కలక్టరు, రెవిన్యూ డివిజనల్ అధికార్లుకూడా ఆయనకు తోడ్పడుతారు.

ప్రతిజిల్లా కొన్ని జనాభాలెక్కల చార్జీలుగా విభజింపబడుతుంది. మామూలుగా ఒక్కొక్క రెవిన్యూ తాలూకా ప్రత్యేకమైన చార్‌గా చేయబడుతుంది. తహశీల్‌దారు దానికి చార్జిసూపరింటెండెంటుగా నియమింపబడుతాడు. ప్రాజెక్టు ప్రాంతం, పెద్ద రైల్వే కాలనీ, మిలిటరీవ్యవస్థలు వగైరా కొన్ని ప్రత్యేక రకం ప్రాంతాలలో జనాభా క్రిక్కిరిసివుంటే వాటికి ప్రత్యేక చార్జీలను ఏర్పరచటం అవసరం కావచ్చు. చార్జి సూపరింటెండెంటు తన చార్జిలో జనాభా లెక్కల సేకరణకవసరమైన ఏర్పాట్లు చేయాలి. సమర్థులైన సూపర్‌వైజర్లు, సేకరణోద్యోగుల నియామకంలో కూడా చార్జి సూపరింటెండెంటు తోడ్పడతాడు. సేకరణోద్యోగులకు శిక్షణ యివ్వటం, వారిచే పనిచేయించటం, జనాభా లెక్కల కార్యక్రమాన్ని నిర్ణీతమైన కార్యక్రమం ప్రకారం ఖచ్చితంగా నడిపించటం ఆయన బాధ్యత.

చార్జి సూపరింటెండెంటు తరువాత 'జనాభాలెక్కల సూపర్‌వైజర్' వస్తాడు. సూపర్‌వైజర్ అజమాయిషీలో సాధారణంగా 4, 5 మంది సేకరణోద్యోగులు పనిచేస్తారు. అతని ఆధిపత్యం క్రింద ఒక సర్కిల్ ఉంటుంది. జనాభా లెక్కల అధికార్ల వరుసలో సూపర్‌వైజర్ ముఖ్యమైన లింకు. వీరు జనాభా లెక్కలకు సంబంధించిన ఆదేశాలను, నిబంధనలను క్షుణ్ణంగా తెలుసుకుని సేకరణోద్యోగులను పర్యవేక్షించే పనిచేయుదురు. అభివృద్ధి కేంద్ర సిబ్బందికి ప్రజలతో సన్నిహితమైన సంబంధముండి వారు ప్రజలలో విశ్వాసాన్ని పొందించే అవకాశం ఎక్కువ వుంది. కాబట్టి అభివృద్ధి కేంద్ర ప్రాంతాలలో బ్లాకు విస్తరణాధికార్లను, సాంఘిక విద్యా ఆర్గనైజర్లను, గ్రామస్థాయి కార్యకర్తలను సూపర్‌వైజర్లుగా తీసుకోవాలని సంకల్పించబడింది. మిగిలిన ప్రాంతాలలో పాఠశాలల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు, ఆరోగ్య ఇన్‌స్పెక్టర్లు మున్నగువారు సూపర్‌వైజర్లుగా నియమింపబడతారు.

ఆఖరి మెట్టు సేకరణోద్యోగి జనాభా లెక్కల వ్యవస్థలో వీరి సంఖ్య చాలా యెక్కువ. వీరు యిళ్లను లెక్కపెట్టి, యిళ్ల జాబితాలు తయారుచేసి జనాభా లెక్కల సేకరణ సమయంలో ప్రతి యింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారు. సేకరణ విజయం వీరి నేర్పు, వీరు పొందిన శిక్షణలపై ఆధారపడివుంటుంది. సేకరణోద్యోగి అధ్వర్యంలో వుండే ప్రాంతాన్ని బ్లాకు అంటారు. బ్లాకులో ఒక్కొక్క వుద్యోగి పల్లె ప్రాంతాలలో యించుమించు 1000 మందికి, పట్టణ ప్రాంతాలలో 750 మందికి సంబంధించిన వివరాలను సేకరించాలి, యీ సేకరణ క్రింద పల్లె ప్రాంతాలలో యించుమించు 150-200 కుటుంబాలు, పట్టణ ప్రాంతాలలో అంతకంటె కొంచెం తక్కువ వుండవచ్చు. సాధ్యమయినంత వరకూ వచ్చే జనాభా లెక్కలలో సేకరణోద్యోగులను ఒకే ఏజన్సీద్వారా తీసుకోవాలని రిజిస్ట్రారు జనరల్ అన్నారు. బహుశా గ్రామాలలో పాఠశాలల వుపాధ్యాయులను తీసుకోవాలి. విద్యాపథకాల శీఘ్రవిస్తరణతో పల్లె ప్రాంతాలలో తగినన్ని ప్రాథమిక పాఠశాలలు వున్నట్టు కనబడుతుంది. కాని తగినంతమంది ఉపాధ్యాయులు లభించక పోతే గ్రామాధికారులను తీసుకోవలసి రావచ్చు.

సేకరణ సెలవులు యివ్వబడవు. జనాభా లెక్కల సిబ్బంది మామూలుగా ఆఫీసుకు వెడుతూ వుదయం, సాయంత్రము కొన్ని గంటలు యీ విషయంలో పనిచేస్తూ వుండాలి. ఈ అదనపు పనికి ప్రతిఫలం కూడా యేమీ వుండదు. అయితే యీ విషయం రిజిస్ట్రారు జనరల్ పరిశీలనలో వుంది. ఇది బ్రహ్మాండమయిన జాతీయ కృషి, యీ విషయంలో బహుసంఖ్యాకమయిన అధికార అనధికారులు ప్రతిఫలాపేక్ష రహితులై శ్రద్ధాళువులై పనిచేసేభారతీయ సాంప్రదాయాన్ని నిలబెట్టవలసిరావచ్చు.

నాలుగు ఘట్టాలు

జనాభా లెక్కల కార్యకలాపాలను నాలుగు ఘట్టాలుగా విభజించవచ్చు. (1) ఇళ్లకు వరుస సంఖ్యలు వేయటం, (2) వివరాల సేకరణ, (3) పట్టీల తయారీ, (4) పరిశీలన, నివేదిక. రాష్ట్ర

ప్రభుత్వ యంత్రాగం ముఖ్యంగా మొదటి రెండు పనుల బాధ్యత వహించాలి. ఆఖరి రెండు ఘట్టాల పని జనాభా లెక్కల కార్యకలాపాల సూపరింటెండెంటు కార్యాలయంలో చూడబడుతుంది.

1961 జనాభా లెక్కలకు 1961 వ సం॥ మార్చి 1 వ తేది లక్ష్యంగా నిర్ణయించ బడింది. సేకరణ 1961 ఫిబ్రవరిలో కొన్ని రోజులు జరిగి ఆ నెల 7గవ తేదీనాటికి పూర్తి చేయబడుతుంది. ఆ తరువాత యింటింటిగను మూడు రోజులు మళ్లీ ఒకసారి చుట్టి కొత్తగాపుట్టినవారి సంఖ్య లెక్క పెట్టబడుతుంది. ఫిబ్రవరి 28 రాత్రిలోగా మరణించిన వారి సంఖ్య తీసివేయబడుతుంది.

వరస సంఖ్యలు

ఇళ్లకు వరస సంఖ్యలు వేయటం చాల ముఖ్యం. సేకరణ ప్రారంభించకముందే యీ పనిని చేపట్టాలి. 1948 లో యిళ్లకు వరుస సంఖ్యలు వేయబడ్డాయి. వాటిని శాశ్వతంగా వుంచాలని ఆలోచనచేయబడింది. వాటి నిర్వహణ సాలుసరి సర్టిఫికెట్లను తహశీలుదారు, స్థానికాధికారులు యిస్తూనే వున్నారు. అయినా జిల్లాలనుంచి వచ్చే వార్తలనుబట్టి పెక్కు ప్రాంతాలలో యిళ్లవరుస సంఖ్యలు పోయినట్లు తెలుస్తున్నది. 1961 జనాభా లెక్కల సేకరణ ప్రారంభానికి పూర్వం కొత్తగా యిళ్లకు వరుస సంఖ్యలను వేయటం అవసరం కావచ్చు. 1960 వర్షాకాలం దాటిన తరువాత యీ పనిని చేపడితే సేకరణ సమయానికి వరుస సంఖ్యలు చక్కగా వుంటాయి. సేకరణోద్యోగులు తమతమ ప్రాంతాలలో యిళ్లకు వరుస సంఖ్యలు వేసే పనిని చేపట్టడం వాంచనీయం. మునిసిపలు పట్టణాలు చాల వాటిలో యిళ్ల వరస సంఖ్యలు బాగానే వున్నాయి. కొన్నికొన్ని చోట్ల మాత్రం అవి చెరిగిపోయాయి. కొత్త యిళ్లకు సరయిన సంఖ్యలు యివ్వబడలేదు. 1961 జనాభా లెక్కలకు యిళ్లకు వరుస సంఖ్యలు యే సూత్రాలపై వేయబడాలో త్వరలోనే నిర్ణయించబడుతుంది. చాల భాగం ప్రస్తుత పద్ధతినే అవలంభించవలసి రావచ్చు.

పట్టణాలు

1961 జనాభా లెక్కల నిమిత్తం కొన్ని ప్రదేశాలను పట్నాలుగా పరిగణించే విషయంలో చిక్కు కలుగుతుంది. గతంలో పట్నం నిర్వచనం కొంత అనిశ్చయంగా వుంది. అంతర్జాతీయ పోల్చుల ప్రయోజనానికేమి, పట్నాలకు సంబంధించి నిర్దుష్టమయిన విషయ పరిశీలనకేమి పట్టణాన్ని దిగువ విధంగా నిర్వచించాలని సంకల్పించబడింది. 5,000 మందికాని అంతకు మించికాని జనాభా కలిగివుండి అందులో మూడవ వంతు ప్రజలు వ్యవసాయేతర వృత్తులలోనున్న ప్రదేశం పట్టణం. పట్టణాల జాబితాకు యింకా తుది రూప మివ్వవలసివుంది.

స్థల విభజన.

జనాభా లెక్కల సేకరణకై ప్రతి సేకరణోద్యోగి అధ్వర్యంలోనూ యెంత ప్రదేశం వుందో స్పష్టంగా చెప్పబడాలి. జిల్లానంతనూ ఒక క్రమపద్ధతిలో విభజించి, ఆయా ప్రాంతాల ఆధిపత్యాన్ని, బాధ్యతను ఆయా వ్యక్తులకు క్రమపద్ధతిలో అప్పగించాలి. ఇది జనాభా లెక్కల సేకరణకు చాల ముఖ్యం. 1951 జనాభా లెక్కలకు ఒక లొకేషన్ కోడ్ తయారుచేయబడింది. ఈ సందర్భంలో జిల్లాల మామూలు విభాగాలు అనగా రెవిన్యూ తాలూకాలు, పట్టణాలు, గ్రామాలు లెక్కలోకి తీసుకోబడినవి. ప్రస్తుత సందర్భంలో కూడా యెక్కువగా యీ కోడ్ అనుసరింపబడుతుంది. అయితే 1961లోని జిల్లా అన్నిటి వరుస సంఖ్యలు ఒకే వరుసలో వుండాలా అన్న విషయం రిజిష్ట్రారు-జనరల్ పరిశీలనలో వుంది. లొకేషన్ కోడ్‌లో జిల్లా, తాలూకా, గ్రామం లేక పట్టణాలకి, యిళ్లకి సంఖ్యలు వుంటాయి. వాటి సహాయంతో జనాభా లెక్కల యింటిని గుర్తించటం సులభం. ప్రస్తుత పూర్వ పరీక్షకు 1951 జనాభా లెక్కల లొకేషన్ కోడ్‌ను అనుసరించవచ్చు.

ఇళ్ల జాబితాలు.

ఇళ్లకు వరుస సంఖ్యలు వేసేటప్పుడే యిళ్ల జాబితాలు కూడా తయారు చేయబడతాయి. జాతీయ భవన నిర్మాణ సంస్థకు కావలసిన సమాచార సేకరణకై యిళ్లు దేనితో నిర్మింపబడినవి, ప్రతి యింటికి యెన్ని గదులున్నాయి మొదలగు వివరాలను కూడా సేకరించాలని సంకల్పించబడింది.

పద్ధతి.

మన దేశంలో జనాభా లెక్కల సేకరణకై కాన్వాసర్ పద్ధతి అవలంబింపబడుతుంది. దీని ప్రకారం సేకరణోద్యోగి ఒక నిర్ణీత కాలంలో తనకు కేటాయించిన బ్లాకులో ప్రతి యింటికి వెళ్లి సమాచారం సేకరిస్తాడు. కుటుంబంలోని ఒకరిద్దరు ముఖ్యుల ద్వారా అతడు సమాచారాన్ని సేకరిస్తాడు. ప్రశ్నలను సాధారణంగా నిర్ణీతమయిన క్రమంలో నిర్ణీతమయిన పద్ధతిలో అడగాలి.

ప్రశ్నావళి రెండు భాగాలుగా విభజించబడింది. మొదటిది కుటుంబ షెడ్యూలు. ఇందులో యావత్తు కుటుంబానికి సంబంధించిన వివరాలు చేర్చబడతాయి. రెండవది వ్యక్తి స్లిప్పులు. వీటిలో కుటుంబంలో వ్యక్తుల ప్రత్యేక లక్షణాలు చేర్చబడతాయి.

పూర్వ పరీక్ష.

ఇప్పుడు కొన్ని నిర్ణీత ప్రాంతాలలో యీ ముసాయిదా యింటి జాబితాలు, యెన్యూమరేషన్ షెడ్యూళ్లు పూర్వ పరీక్ష చేయబడుతున్నాయి. ఇంచుమించు 6,450 కుటుంబాలు పూర్వ పరీక్ష చేయబడతాయి. ప్రతి ప్రాంతంలోను ప్రశ్నావళి, ముసాయిదా ఆదేశాల పూర్వపరీక్షకు 15 రోజులు కేటాయించబడ్డాయి. ఈ సందర్భంలో దిగువ కార్యక్రమం తయారు చేయబడింది.

జూలై మూడు, నాలుగు వారాలు.—కృష్ణా, తూర్పు గోదావరి, విశాఖపట్నం జిల్లాలు.

ఆగస్టు ఒకటి, రెండు వారాలు.—నెల్లూరు, చిత్తూరు, కర్నూలు జిల్లాలు.

అగస్టు మూడు, నాలుగు వారాలు.—హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతం, సికిందరాబాదు మిలిటరీ ప్రాంతం, నల్గొండ ఆదిలాబాదు జిల్లాలు.

ఇప్పుడు రూపొందించబడిన ప్రశ్నావళి బాగా పనిచేస్తున్నదా, యిప్పుడు యివ్వబడిన ముసాయిదా ఆదేశాలు తగిన విధంగా ఉన్నాయా, తెలుగులోకి అనువదించబడిన ఆదేశాలు, ప్రశ్నావళి సులభంగా అర్థమవుతున్నాయా అనే ప్రశ్నలకు సమాధానాలు అన్ని విషయాలు తెలుసుకోవటానికై ప్రాథమిక పరీక్ష జరిపించ బడింది. పూర్వ పరీక్ష ఫలితాలు పరిశీలించిన తర్వాత సెప్టెంబరులో ఢిల్లీలో జనాభా లెక్కల సూపరింటెండెంట్లంతా సమావేశమయి జనాభా లెక్కల సేకరణకు సంబంధించిన పూర్తి కార్యక్రమానికి తుది రూపమిస్తారు.

1961 జనాభా లెక్కల సందర్భంలో సేకరించబడే సమాచారం దేశానికెంతో ముఖ్యమయినది. బ్రహ్మాండమయిన యీ జాతీయ కార్యక్రమానికి అధికారులు, అనధికారులు, సర్వులు పూర్తి సహాయ సహకారాలను అందిస్తారని ఆశించబడుతున్నది.

ఉపయోగం.

జనాభా లెక్కల వివరాలను కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖలు దిగువ ప్రయోజనాలకై వాడుకున్నాయి.

1. పార్లమెంటు:—జనాభా మొదలగు వివరాల ననుసరించి లోకసభ, రాజ్యసభల నియోజకవర్గాల విభజనకు, స్థానాల కేటాయింపుకు

2. ఇండియా సుప్రీం కోర్టు:—దేశమంతటా న్యాయస్థానాల ఆధిపత్య నిర్ణయానికి

3. ప్లానింగు కమిషను:—మానవ బలగం వనరులు, ఆరోగ్య స్టాటిస్టిక్సు, జనాభా పెరుగుదల, వివిధ వయోవర్గాల జనాభా, స్త్రీ పురుషుల సంఖ్య, పనిచేసే యీడు ప్రజల సంఖ్య, సాంకేతిక విద్యార్హతలు గల ప్రజల సంఖ్య, జనాభా పెరుగుదల రేటుల మార్పు, వలస, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వివిధ వృత్తులు, పరిశ్రమలలోనున్న వారి వివరాలు తెలుసుకొనటానికి

4. వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ.—జనాభా లెక్కలను దిగువవారు వాడుకున్నారు.—టారిఫ్ కమిషన్, ఎగుమతి, దిగుమతుల కంట్రోలరు వాణిజ్య ఇంటెలిజెన్సు, స్టాటిస్టిక్సు శాఖ, వస్త్ర పరిశ్రమ కమిషనరు, అఖిల భారత చేనేత సంఘం, పీచు పరిశ్రమ సంఘం, చిన్న రకం పరిశ్రమల అభివృద్ధి కమిషనరు నూలు వస్త్రాల కమిటీ, రబ్బర్ బోర్డు, కేంద్ర సిల్కు పరిశ్రమ పరిశోధన కేంద్రాలు, ఉప్పు సంస్థ, ప్రభుత్వ విభాగంలోని వివిధ పరిశ్రమలు, అఖిలభారత చేతిపనుల సంఘం, ఖాదీ, గ్రామ పరిశ్రమల కమిషనరు, కాఫీ బోర్డు, ప్రభుత్వ వ్యాపార సంస్థ, జనపనార కమిషనరు, వివిధ యితర సంస్థలు.

5. సమాజాభివృద్ధి మంత్రిత్వ శాఖ.—ఈ మంత్రిత్వ శాఖ దాదాపు తన కార్యరంగాలన్నిటిలోను జనాభా లెక్కల వివరాలను వినియోగిస్తుంది.

6. రక్షణ మంత్రిత్వ శాఖ.—ఈ శాఖ జనాభా లెక్కల వివరాలను చాల విషయాలలో వినియోగిస్తుంది. వాటి పరిమాణం తెలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఇక్కడ వాటిని పేర్కొనడం సముచితం కాదు.

7. విద్యా మంత్రిత్వ శాఖ.—విద్యా సంస్థల అవసరాల నిర్ణయానికి యీ శాఖ ప్రజల వయస్సు, స్త్రీ, పురుషుల సంఖ్య, అక్షరాస్యత, వృత్తులు, రెండవ భాష మొదలగు వివరాలు తెలుసు కుంటుంది.

8. ఆర్థిక మంత్రిత్వ శాఖ.—మింట్లు, ఆర్థిక వ్యవహారాల శాఖ, రెవిన్యూ శాఖ, రాబడి పన్ను, సుంకాలు, కేంద్ర అబ్కారీ, మత్తు పదార్థాలు, జాతీయ పొదుపు, భీమా, పారిశ్రామిక పెట్టుబడి అమలుల నిమిత్తం జనాభా లెక్కల వివరాలను వాడుకుంటుంది. మరొక విశేషమేమంటే రాష్ట్రాలకు కేటాయింపులు చేయటానికి ఫైనాన్సు కమిషన్ జనాభా లెక్కల వివరాలను ఆధారంగా తీసుకుంటుంది.

9. ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ.—ఆహారం కేటాయింపుకి, వ్యవసాయం, అరణ్యాల అభివృద్ధికి, చిన్న ప్రదేశాలకు కూడా యీ శాఖ జనాభా లెక్కల వివరాలను చూస్తుంది.

10. ఆరోగ్య మంత్రిత్వ శాఖ.—ఈ శాఖ వయస్సు, వృత్తులు, పరిశ్రమలు మున్నగు విషయాలలో జనాభా లెక్కల వివరాలు చూస్తుంది. నీటి సరఫరా, మురుగు పారుదల, గృహ నిర్మాణం, పారిశుద్ధ్యం, బి. సి. జి. టీకాలు, మలేరియా నిర్మూలనవంటి ప్రజారోగ్య చర్యలు, ఆహార పరిశోధన, ప్రజారోగ్య సంస్థలు, ఆస్పత్రుల అభివృద్ధివంటి నిర్దిష్టమైన ఆరోగ్య కార్యక్రమాల విషయంలోను, దేశమంతటా ఆరోగ్యాభివృద్ధి పథకాల కేటాయింపుల విషయంలోను యీ వివరాలను చూస్తుంది.

11. దేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ.—ఈ శాఖ చాల విషయాలలో జనాభా లెక్కల వివరాలను వాడుతుంది. వాటిలో ముఖ్యమైన విషయాలు ఇవి.—మానవబలగం, వనరుల నిర్ణయం, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు, వెనుకబడిన తరగతులకు ప్రత్యేక ఏర్పాట్లు. అల్ప సంఖ్యాకుల అవసరాల విషయంలో కూడా యీ శాఖ పై వివరాలను వాడుతుంది.

12. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ.—ప్రచారం, ఉద్యమాల విషయంలో యీ శాఖ జనాభా లెక్కల వివరాలను వాడుతుంది. ఫిల్ములు, సంచార ప్రచార కార్యక్రమాలు, ఆలిండియా రేడియోల విషయంలో కూడా యీ వివరాలు వాడబడతాయి. వార్తా పత్రికలు, ప్రెస్సుల రిజిస్ట్రేషన్ సందర్భంలో కూడా యీ శాఖ యీ వివరాలను చూస్తుంది.

13. నీటి పారుదల, విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖ.—భారీ, చిన్న రకం నీటి పారుదల ప్రాజెక్టుల విషయంలో యీ శాఖ యీ వివరాలను వాడుకుంటుంది.

14. కార్మిక మంత్రిత్వ శాఖ.—ఈ శాఖ జనాభా లెక్కల వివరాలను విరివిగా వాడుకుంటుంది. ఉద్యోగం, శిక్షణా కేంద్రాలు, కార్మిక న్యాయస్థానాలు, వేతనాల సంఘాలు, పారిశ్రామిక న్యాయ సానాలు, ఫ్యాక్టరీలు, కార్మిక బ్యూరోల అజమాయిషీ, ఉద్యోగుల ప్రభుత్వ భీమా, వివిధ రకాల గనులు, ఉద్యోగుల ప్రావిడెంటు ఫండు వ్యవస్థ, జాతీయ ఉద్యోగ సర్వీసుల సందర్భంలో పై వివరాలు ఉపయోగించబడతాయి.

15. న్యాయ మంత్రిత్వ శాఖ.—జనాభా లెక్కలను విరివిగా వాడుకొనే వాటిలో ఎన్నికల కమిషన్ ఒకటి.

16. రైలు మార్గాల మంత్రిత్వ శాఖ.—రాక పోకలు, సౌకర్యాలకల్పన మొదలగు వివిధ విషయాలలో జనాభా లెక్కల వివరాలు వాడబడతాయి.

17. పునరావాస శాఖ.—ఈ శాఖ 1951 జనాభా లెక్కలను బాగా విస్తృతంగా వాడుకుంది. ఈ శాఖ ఉపయోగార్థం 1951 లో ప్రత్యేకమైన జనాభా లెక్కల ప్రశ్నలు రూపొందించబడినవి.

18. వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ.—ఈ శాఖ వయస్సు, స్త్రీ పురుషుల సంఖ్య, అక్షరాస్యత, సాంకేతిక విద్యార్హతలకు సంబంధించిన వివరాల నిమిత్తం జనాభా లెక్కలను వాడుకుంటుంది. విద్యా ప్రమాణంపై సేకరించిన జనాభా లెక్కల సమాచారం దీనికి మరీ ఉపయోగం.

19. ఉక్కు, గనులు, ఇంధన మంత్రిత్వ శాఖ.—ఈ శాఖ జనాభా లెక్కల వివరాల ఆధారంతో ప్రజలకు తలసరి లక్ష్యాలను నిర్ణయిస్తుంది. ఉత్పత్తి భావి ప్రణాళికలను నిర్ణయించి ఆ విధంగా ప్లానింగు కమిషన్‌కి కూడా తోడ్పడుతుంది.

20. రవాణా, రాకపోకల సౌకర్యాల మంత్రిత్వ శాఖ.—ఈ మంత్రిత్వ శాఖలో రవాణా శాఖ, రోడ్లు, రాకపోకల సౌకర్యాల సంస్థ, రేవులు, రైలు మార్గాలు, తంతి, తపాలా, పౌర విమాన యానం, విదేశాల రాకపోకల సౌకర్యాలు మొదలగు శాఖలన్నీ జనాభా లెక్కల వివరాలను వాడతాయి.

21. పనులు, గృహ నిర్మాణం, సరఫరా మంత్రిత్వ శాఖ.—జాతీయ భవననిర్మాణ సంస్థ, పబ్లిక్‌వర్క్సు, ప్రింటింగు, స్టేషనరీ, సరఫరాలు మున్నగు విషయాలలో జనాభా లెక్కల వివరాలు వినియోగించబడతాయి.

రాష్ట్రాలు కూడా యిలాగే ప్రతిశాఖలోను వాటి స్థాయిలో జనాభా లెక్కల వివరాలను ఉపయోగించుకుంటాయి.


జిల్లాల వార్తలు

నెల్లూరు


పంచాయతీ అధ్యక్షుల సమావేశం.—నెల్లూరు జిల్లాలో 99 పైగాగల పంచాయతీల అధ్యక్షులందరూ నెల్లూరు పట్టణంలో 5-7-59 న సమావేశమయారు పంచాయతీపాలన సమస్యల చర్చ యీ సమావేశం విశయం ఈ సందర్భంలో స్థానిక పరిపాలన, కార్మిక శాఖామంత్రి శ్రీ డి సంజీవయ్య అధ్యక్షత వహించారు రాష్ట్ర ముఖ్యమంత్రి యీ సమావేశాన్ని ప్రారంభిస్తూ గ్రామీణుల సంక్షేమంపట్లయింకా ఎక్కువ శ్రద్ధ తీసుకోమని పంచాయతీ అధ్యక్షుల నుద్బోధించారు స్థానిక పరిపాలనాశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ జి సింహాద్రి కూడా సమావేశానికి హాజరయారు

మురుగు పారుదల పథకం.—1959 వ సం॥ జూలై 5 వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి నెల్లూరులో భూగర్భ మురుగుపారుదల పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం అంచనా ఖర్చు రూ 76 లక్షలు ఇది తుదకు 18 లక్షల జనాభాకు వుపకరిస్తుంది ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించిన శ్రీ డి సంజీవయ్య యీ పనికి పూనుకున్నందుకు మునిసిపలు కౌన్సిలును అభినందించారు.

హరిజన కాలనీ.—1959 వ సం॥ జూలై 4 వ తేదిన స్థానిక పరిపాలన శాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్య యిందుకూరుపేట పంచాయతీ సమితి బ్లాకు రాజుపాలెంలో హరిజన కాలనీకి శంకుస్థాపనచేశారు ఇందులో 13 యిళ్ళు వుటాయి రూ 97 500



నెల్లూరు మురుగు నీటి పథకం—5-7-59 న ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు



నెల్లూరు జిల్లా, వెంకటగిరి తాలూకా జయంపు మాధ్యమిక పాఠశాల—5-7-59 న ముఖ్యమంత్రి ప్రారంభించారు.

ఖర్చుతో మంజూరైన యీ పథకం సాంఘిక సంక్షేమ శాఖది. కాని, ప్రజాస్వామిక వికేంద్రీకరణ పథకంక్రింద ప్రభుత్వ శాఖల పథకాలన్నీ పంచాయతీ సమితికి బదిలీ చేయబడినందున దానిని బ్లాకు ఏజన్సీ చేపట్టింది. శంకుస్థాపనోత్సవంలో శా. స. స. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

కొండపి కేంద్రం—1959 వ సం॥ జూలై 16 వ తేదీన రాష్ట్ర ప్రణాళికలు, ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి కందుకూరు తాలూకాలో కొండపి మొదటి అంచె అభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంలో జరిగిన వుత్సవానికి విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు అధ్యక్షత వహించారు.

విద్యామంత్రి అదేరోజున కందుకూరులో మాధ్యమిక పాఠశాలకు ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంలో ప్రణాళికలు, ఆర్థిక శాఖామంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.


గ్రామ సహాయకుల శిక్షణా కేంద్రం.—గూడూరు మొదటిఅంచె అభివృద్ధి కేంద్ర గ్రామం సిద్ధవరంలో 1959 జూలై 28 నుంచి 30 వరకూ వ్యవసాయ వర్గ విషయాలలో గ్రామ సహాయకుల శిక్షణా శిబిరం జరిగింది.

1959 వ సం॥ జూలై 30 వ తేదీన గూడూరు సబ్-కలెక్టరు శ్రీ పి. సీతాపతి సిద్ధవరంలో కొత్త పాఠశాలా భవనాన్ని ప్రారంభించారు.

కర్నూలు

క్షయ వార్డు—1959 వ సం॥ జూలై 16 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి కర్నూలులో క్షయవార్డులను ప్రారంభించారు. రూ 77,000 ఖర్చుతో నిర్మించబడిన దీనికి శా. స. స. శ్రీ బి. పి. శేషారెడ్డి రూ 8,000 శ్రీ కాశిరెడ్డి రూ 10,000 విరాళమిచ్చారు.

లొద్దిపల్లి మాధ్యమిక పాఠశాల.—1959 వ సం॥ జూలై 17 వ తేదీన రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు లొద్దిపల్లిలో మాధ్యమిక పాఠశాలను ప్రారంభించారు. ఈ వుత్సవానికి ఆర్థిక శాఖా మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భములో స్థానిక పరిపాలన శాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్య, శా. స. స. శ్రీ ఇ. అయ్యపురెడ్డి, శా. మం. స. శ్రీ ఎం. సుబ్బారెడ్డి, పా. స. శ్రీ పి. వెంకటసుబ్బయ్య గారలు ప్రసంగించారు.



సహకార గ్రామీణ బ్యాంకి భవనం—పశ్చిమ గోదావరి జిల్లా కవిత్తంలోనున్న దీనిని రాష్ట్ర ముఖ్యమంత్రి 11-8-59 న తెరిచారు.

శిక్షణా శిబిరం.—సంజామల అభివృద్ధి కేంద్రంలో బేలంలో 21-6-59 నుంచి 23-6-59 వరకూ గ్రామ సహాయకుల శిక్షణా శిబిరం నడిపింది.

చిత్తూరు

గ్రామ సహాయకుల శిక్షణా శిబిరం —చినగొట్టిగల్లు అభివృద్ధి కేంద్రం బాంధరో 28-6-59 నుంచి 30-6-59 వరకూ గ్రామ సహాయకుల శిక్షణా శిబిరం నడిచింది

తంబళ్లపల్లి కేంద్రం —ఒక నివేదిక ప్రకారం, తంబళ్లపల్లి మొదటి అంచె అభివృద్ధి కేంద్రంగా 1958-59 లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం సహకార రంగాలలో సర్వతోముఖమైన అభివృద్ధి సాధించబడింది

కృష్ణా

నీటిపారుదల సహకార సంఘం —తిరువూరు కేంద్రం వామకుంటలో 27-6-59 న లిఫ్టు యిరిగేషన్ సహకార సంఘం ప్రారంభింపబడింది. ఆ సందర్భములో శా. స. స. శ్రీ పేట బాపయ్య అధ్యక్షత వహించారు.

బాలికల శిబిరం —పశ్చిమ కృష్ణా భారత సేవక్ సమాజ్ అధ్వర్యాన, నందిగామ కేంద్రం కొణకంచిలో జిల్లా భారత్ సేవక్ సమాజ్ బాలికల శిబిరం 1959 జూన్ 4 నుంచి 10 వరకూ నడిచింది. శిబిరం రోజూ హరిజనవాడలో పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నది.

నందిగామ కేంద్రం వ్యవసాయ వర్గం వారి గ్రామ సహాయకుల శిక్షణా శిబిరం 1959 జూన్ 14 నుంచి 16 వరకూ జరిగింది. ఈ సందర్భములో ఒక ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.

పశ్చిమ గోదావరి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం —శ్రీ పి. రామమూర్తినాయుడు పెంటపాడు మొదటి అంచె కేంద్రం ముదునూరులో 18-5-59 న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. శ్రీమతి వల్లి నాగరత్నమ్మ రూ 10,000 ఖరీదుచేసే భూమిని, రూ 10,000 రొక్కాన్ని విరాళమిచ్చారు

గ్రామ సహాయకుల రెండవశిక్షణా శిబిరం రేచర్లలో మే ఆఖరి వారంలో జరిగింది.

పెంటపాడు మొదటి అంచెకేంద్రం అధ్వర్యాన అకుతీగపాడు గ్రామశివారు రేపిసుంటలో 1959 మే లో ఒక ప్రాథమిక పాఠశాల తెరువబడింది.

దండగర్ర—ఆరుగొలను రోడ్డుపై దండగర్రవద్ద రూ 10,000 తో ఒక వంతెన నిర్మించబడింది. ఈ ఖర్చులో రూ 3,000

గ్రామస్థులు ఇచ్చారు. ఈ గ్రామం పెంటపాడు మొదటి అంచె కేంద్రంలో ఉంది.

పోలవరం రెండవ అంచె కేంద్రం ప్రగడపల్లి గ్రామంలో 1959 వ సం॥ జూన్ 28 వ తేది నుంచి 1959 వ సం॥ జూన్ 30 వ తేది వరకూ గ్రామ సహాయకుల శిక్షణా శిబిరం నడిచింది. శా. స. స శ్రీ వి. కోదండరామయ్య ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఇందులో వ్యవసాయం, సహకారం, పశుపోషణ, సాంఘిక విద్యలవంటి అభివృద్ధికార్యక్రమాలలో 50 మందికి శిక్షణ ఇవ్వబడింది.

తూర్పు గోదావరి

సీతానగరం కేంద్రం.—1959 వ సం॥ జూన్ 20 వ తేదీన రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు సీతానగరం రెండవ అంచె కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో అదనపు అభివృద్ధి కమిషనరు శ్రీ సి. నరసింహం, ఐ. ఎ. ఎస్. ప్రసంగించారు.


పాఠశాలా భవనాలు.—కోరుకొండ రెండవ అంచె కేంద్రం కేశవరం గ్రామంలో శ్రీ ముంగాడ సూర్యనారాయణ సత్యవతిదేవి ప్రభుత్వ ఉన్నతపాఠశాలా భవనాలను విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు 1959 వ సం॥ జూన్ 20 వ తేదీన ప్రారంభించారు. కేశవరంలో ఉన్నత పాఠశాల ప్రారంభానికై రూ 10,000 రొక్కాన్ని, ఏడున్నర ఎకరాల భూమిని విరాళమిచ్చిన ముంగాడ కుటుంబాన్ని ఆయన అభినందించారు. అదనపు అభివృద్ధి కమిషనరు శ్రీ సి. నరసింహం సభికుల నుద్దేశించి ప్రసంగించారు.

కేశవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.—కోరుకొండ రెండవ అంచె కేంద్రం కేశవరం గ్రామంలో రూ 40,000 ఖర్చుతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 1959 వ సం॥ జూన్ 20 తేదీన పా. స. కర్నల్ రాజు ప్రారంభించారు. ఈ ఉత్సవానికి విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు, అదనపు అభివృద్ధి కమిషనరు శ్రీ సి. నరసింహం, పెద్ద అనధికారులు హాజరయ్యారు.


అముజూరు పంచాయతీ భవనం.—రామచంద్రపురం తాలూకాలో అముజూరులో కొత్తగా నిర్మింపబడిన పంచాయతీ భవనాన్ని విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు 1959 వ సం॥ జూన్ 21 వ తేదీన ప్రారంభించారు.

శ్రీకాకుళం

గ్రామ సహాయకుల శిబిరం.—సీతంపేట మొదటి అంచె ఏజన్సీ కేంద్రం పొనాంగిలో 1959 వ సం॥ జూన్ 21 వ తేదీ నుంచి



11-7-59 న రాష్ట్ర ముఖ్యమంత్రి పేరవరం పంపింగ్ పథకాన్ని చూశారు (ఇది తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేట తాలూకాలో వుంది).



నాగార్జునసాగర్ సాంకేతిక శిక్షణా కేంద్రంలో శిక్షణలో ఉత్తీర్ణులయినవారికి ముఖ్యమంత్రి సర్టిఫికెట్లను ఇస్తున్నారు.

1959 వ సం॥ జూన్ 23 వ తేదీ వరకూ ప్రత్యేకరకం గ్రామ సహాయకుల శిక్షణా కేంద్రం నడిచింది. గిరిజనులకు చెందిన 48 మంది పురుషులు 2 స్త్రీలకు శిక్షణ ఇవ్వబడింది. ఒక వస్తు ప్రదర్శనకూడా ఏర్పాటు చేయబడింది.

మౌంటు అబూనిర్ణయాల అమలు మార్గాల చర్చకై అభ్యుదయ రైతులు, శిక్షితులైన గ్రామ సహాయకులు, శిక్షితుల సమావేశం జరుపబడింది.

శిబిరం ఆఖరున శిబిరం పనిసమీక్షకై సిబ్బంది సమావేశంకూడా జరపబడింది.

ఖమ్మం

జిల్లా ఉద్యోగుల శ్రద్ధాసక్తులు.—ఖమ్మంజిల్లా పాలేరుకేంద్రంలో ప్రణాళికా అమలుయంత్రాన్ని చురుకుచేయటానికి జిల్లా ఉద్యోగుల జట్టు ఒకటి పని ప్రారంభించింది. ఇందులో జిల్లా కలక్టరు సయ్యద్ హాషీమాలీకూడా ఉన్నారు. ఈ జట్టువారు గోకినపల్లి, నేలకొండపల్లి గ్రామాలకు వెళ్ళి గ్రామాభివృద్ధి విషయాలను గురించి గ్రామీణులతో చర్చించారు.

1959 వ సం॥ జూన్ 26 వ తేదిన బీరవోలులో పెద్దరకం సహకార సంఘం ప్రారంభించబడింది.

మశూచినివారణకు మూకుమ్మడి టీకాల ఉత్సవం సందర్భములో పైరా కేంద్రం బొమ్మకల్లు, పాలడుగు, ముస్తికుంట్ల గ్రామాలలో ఉపఅభివృద్ధి కమిషనరు శ్రీ పి. వి. రత్నం పర్యటించారు.


ఉప అభివృద్ధి కమిషనరు బొమ్మకల్లులో హరిజన వాడను, పాలడుగులో గ్రామీణ గృహ నిర్మాణ కాలనీని దర్శించారు.

నల్గొండ

భువనగిరిలో.—ప్లానింగ్ కమిషన్ సభ్యులు శ్రీ సి. ఎం. త్రివేది 1959 వ సం॥ జూలై 18 వ తేదిన భువనగిరి పంచాయతీ సమితి కేంద్రాన్ని దర్శించారు. ఆయనవెంట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్, ఐ. సి. ఎస్, ప్రణాళికం శాఖకార్యదర్శి శ్రీ సి. నరసింహంగారలు వున్నారు. శ్రీ త్రివేది పంచాయతీ సమితి అధ్యక్షుడు, సభ్యులతో చర్చలు జరిపారు. ఆయన అంజపురం గ్రామాన్నికూడా దర్శించారు.

నారాయణపురం కేంద్రం.—నారాయణపురం మొదటి అంచె కేంద్రంలో 1959-60 లో చేపట్ట సంకల్పించిన వివిధ అభివృద్ధిపనులకై రాష్ట్ర ప్రభుత్వం రూ 1.17 లక్షలను మంజూరు చేసింది.

చవుటుప్పల్ మొదటి అంచె కేంద్రం సంగంగ్రామంలో 1959 సం॥ మే 29 నుంచి 1959 వ సం॥ మే 31 వ తేది వరకూ గ్రామ సహాయకుల శిక్షణా కేంద్రం నడిచింది.



26-7-59 న మహబూబునగరం జిల్లా నల్లసాగర్ ప్రాజెక్టునుండి నీరు వదలబడింది.

మహబూబునగరం

జిల్లా స్థాయిగోష్ఠి.— రాష్ట్ర ప్రణాళికలు, ఆర్థిక శాఖామంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి 1959 వ సం॥ జూన్ 30 తేదీన మహబూబునగరంలో జిల్లా స్థాయిమూడవ గోష్ఠిని ప్రారంభించారు. రెండు రోజులు జరిగిన గోష్ఠికి ఉప అభివృద్ధి కమిషనరు శ్రీ కె. బి. లాల్ అధ్యక్షత వహించారు.

గ్రామదానం.— సమన్వయం చేయబడిన గ్రామదాన, సమాజాభివృద్ధి కార్యక్రమం అమలుకై జడచెర్ల పూర్వవిస్తరణ కేంద్ర గ్రామ శివారు నర్సింగపురం ఎన్నబడింది. ఈ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపట్టటానికై ప్రభుత్వం రూ 15,000 అప్పును, రూ 10,000 గ్రాంటును మంజూరు చేసింది.

ఆరోగ్య కేంద్రం.—ప్రాజెక్టు అమలు సంఘం అధ్యక్షురాలు శ్రీమతి బి. వెంకటరత్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు ఇది పాలెం గ్రామప్రజలకు వ్యాధిచికిత్స, వ్యాధి నిరోధాలు రెంటికీ ఉపకరిస్తుంది జిల్లా కలక్టరు శ్రీ బి. వెంకటరత్నం సభికులనుద్దేశించి ప్రసంగించారు.

కమ్యూనిటీ హాలు.—జడచెర్ల పూర్వవిస్తరణకేంద్రం తాడిపర్తి గ్రామస్థులు ఆ గ్రామంలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికై 4 ఎకరాల భూమిని విరాళమిచ్చారు.

గ్రామ సహాయకులు —వెలిజాలలో 1959 వ సం॥ జూలై 18 వ తేదీ నుంచి 1959 వ సం॥ జూలై 20 తేదీ వరకు వ్యవసాయవర్గ విషయాలపై ప్రత్యేక రకం గ్రామ సహాయకుల శిక్షణాశిబిరం జరిగింది.

పాఠశాలాభవనం.—ప్రాజెక్టు అమలు సంఘం అధ్యక్షురాలు శ్రీమతి బి వెంకటరత్నం 1959 వ సం॥ జూలై 18 వ తేదీన పాలెంలో ఒక పాఠశాలాభవనాన్ని తెరిచారు.

నిజామాబాదు

పాఠశాలాభవనాలు —నిజామాబాదు జిల్లా కలక్టరు శ్రీ జి. నారాయణశెట్టి 1959 వ సం॥ జూలై 12 వ తేదీన కల్లూరు, అక్బర్ నగరాలలో పాఠశాలా భవనాలను తెరిచారు. 1959 వ సం॥ జూన్ 13 వ తేదీన నర్సోరాలో ఆయన మరొక పాఠశాలాభవనాన్ని తెరిచారు. ఈ భవనాలకు ప్రజలు ఇచ్చిన విరాళాలు చాలా ప్రోత్సాహకరంగా ఉన్నాయి.

మెదక్

ముఖ్యమంత్రి ఆగమనం —రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ ఎన్ సంజీవరెడ్డి 1959 వ సం॥ జూలై 25 వ తేదీన పరాన్‌చెర్వు పంచాయతీ సమితి కేంద్రాన్ని దర్శించి సమితి సభ్యులనుద్దేశించి ప్రసంగించారు. ఆయన యీకేంద్రంలో లక్డారం గ్రామాన్ని కూడా దర్శించి అక్కడ ఒక పాఠశాలా భవనాన్ని తెరిచారు

1959 వ సం॥ జూలై 24 వ తేదీన ఆయన సంగారెడ్డిలో బేసిక్ ట్రైనింగ్ పాఠశాలకు శంకుస్థాపన చేశారు.

స్త్రీ సంక్షేమ ప్రాజెక్టు.—రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘం సభ్యురాలు శ్రీమతి రాజామణీదేవి స్త్రీ సంక్షేమ ప్రాజెక్టు ఏర్పాటుకై 1959 వ సం॥ జూన్ 27 వ తేదీన జోగిపేట దర్శించారు. ఆమె 1959 వ సం॥ జూన్ 28 వ తేదీన రామాయణపేట కేంద్రాన్నికూడా దర్శించారు. ఒక ప్రాజెక్టు


అమలుసంఘం ఏర్పాటు చేయబడింది. అందులో స్త్రీ సంక్షేమ కార్యకలాపాలలో శ్రద్ధగల స్త్రీలు 17 మంది ఉన్నారు.

జిల్లా స్థాయిగోష్ఠి.—మెదక్ జిల్లా కలక్టరు శ్రీ ఎస్. కె. సేట్ ఐ.ఎ.ఎస్. అధ్యక్షతన జిల్లా స్థాయి రెండవ గోష్ఠి జరిగింది.

హైదరాబాదు.

మలేరియా నివారణ ఉద్యమం.—రెవిన్యూ శాఖా మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి అభివృద్ధి కేంద్ర ముఖ్యస్థానం చేవెళ్లలో 1959 జూన్‌లో మలేరియానివారణ ఉద్యమాన్ని ప్రారంభించారు. ప్రజారోగ్య డైరెక్టరు శ్రీ సి. ఆర్. నాయుడు సభికులనుద్దేశించి ప్రసంగించారు.

ఉప అభివృద్ధి కమిషనరు శ్రీ కె. బి. లాల్ 1959 వ సం॥ జూన్ 11 వ తేదీన తాండూరు మొదటి అంచె కేంద్రాన్ని దర్శించారు. ఆయన యీ కేంద్రం ఆదర్శగ్రామం చెంగోలును దర్శించారు.



హిమాయత్ సాగర్‌లో ఓరియెంటేషన్ ట్రైనింగు పొందుతున్న నాలుగవజట్టు భీమడోలు స్టేషన్‌లో దిగినప్పటి చిత్రం. ఈ జట్టులో మైసూరు, మధ్యప్రదేశ్, ఆంధ్ర ప్రదేశ్, మద్రాసు, బొంబాయి రాష్ట్రాలకు చెందిన బ్లాకు అభివృద్ధి అధికార్లు, విస్తరణాధికార్లు మొత్తం 54 మంది వున్నారు. ఆచరణ పూర్వకమయిన శిక్షణను పొందటానికి, గ్రామాలవని మున్నగువాటిలో ప్రత్యక్షానుభవం సంపాదించటానికి వీరు భీమడోలు అభివృద్ధి కేంద్రానికి వెళ్లారు. హైదరాబాదులో హిమాయత్ సాగర్ ఓరియెంటేషన్ ట్రైనింగు కేంద్రం వైస్-ప్రిన్సిపాలు శ్రీ బి. ఎమ్. పన్వారీ ఈ జట్టుకి నాయకుడు. భీమడోలు జిల్లా ప్రణాళికల అధికారి శ్రీ సి. ఆదినారాయణ రెడ్డి, బ్లాకు అభివృద్ధి అధికారి శ్రీ వి. బాలకృష్ణ, పెదపాడు బ్లాకు అభివృద్ధి అధికారి శ్రీ పి. భావనారాయణగారలు వారికి స్వాగతం చెప్పారు.

కొత్త కోవెలలు

"మీరు దేశ నిర్మాతలు. ఈ దేశానికి అమూల్యమైన నిధివంటివారు" అంటూ హైద్రాబాదులో 1959 జూలై నెలలో జరిగిన అరవ నీటి పారుదల విద్యుచ్ఛక్తి గోష్ఠిలో ప్రారంభోపన్యాసం చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచ్చార్ ఇంజనీర్ల నుద్దేశించి అన్నారు. 'మీరు గొప్ప నిధి నిక్షేపాలు ప్రజలకిస్తున్నారు. ప్రధానమంత్రి మాటల్లో చెప్పాలంటే 'మీరు నిర్మిస్తూవున్నవి కొత్త కోవెలలు. అవి దేశప్రజల ఆశయాలకూ, ఆకాంక్షలకూ చిహ్న ప్రాయమైనవి' అనికూడా గవర్నరు ఇంజనీర్ల సేవలను ప్రస్తుతించారు.

గవర్నరు ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఇవి—

"ఒక పథకమూ ప్రణాళికా అంటూ వేసుకొని ఆ ప్రకారం జరిపే పనులన్నిటికీ ఈనాడు సమన్వయ పూర్వకమైన సాముదాయక కృషి అవసరం. మనది చాలా విశాలమైన దేశం. ఇక్కడ ప్రవహించే నదులు ఒక్కొక్క సందర్భంలో ఒక రాష్ట్రంనుంచి మరొక రాష్ట్రంలోకి ప్రవహిస్తూవున్నవి. కేవలం ఒక రాష్ట్రంవరకే పరిమితమై లేవు. కొన్ని పెద్ద ప్రాజెక్టులకు పెద్ద పెట్టుబడి అవసరం. ఇట్టి గొప్ప ప్రయత్నాలకు దేశవ్యాప్త సంఘటితకృషి ఎంతైనా అవసరం. ఇటువంటి సహకారం అమలులోకి వస్తూవున్న సూచనలు కన్పిస్తూనే ఉన్నాయి. ఒక చోట ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయిన తరువాత అక్కడి యంత్రసామగ్రిని మరోచోటికి తరలిస్తూ ఉన్నారు. అమాత్రమే చాలదు. గడించిన అనుభవము, సాంకేతిక పరిజ్ఞానముకూడా స్వేచ్ఛగా అన్ని రాష్ట్రాలవారికీ లభించాల్సిన అవసరం ఈనాడు ఎంతైనావుంది. దేశంలోవున్న ఇంజనీర్లందరి పేర్లను ఒక పట్టికగా వ్రాసివుంచి వారి సేవలను దేశంలో ఏ భాగం వారికైనా లభింపజేసేందుకు వీలుగా భారత ప్రభుత్వం ఒక పథకం తయారుచేస్తూవుంది. బహుశా హీరాకుడ్‌లో జరిగిన ఇంజనీర్ల గోష్ఠిలో కామోలి, రిటైరయిన ఇంజనీర్ల పట్టిక నొకదానిని సిద్ధంచేసి, ఆ ఇంజనీర్లు సలహాదార్లుగా లభించేందుకు తగు ఏర్పాటు చేయాలని మీరే సూచించి ఉన్నారు. రిటైరయ్యే ఇంజనీర్లందరినీ గుర్తు పెట్టుకోవడం మంచి ఆలోచనే. ఒక రిజిష్టరులో వారి పేర్లను, యోగ్యతలను, అనుభవము మొదలగు వివరాలను వ్రాసివుంచడం మంచిదేమో. ఎక్కడే కొత్త ప్రాజెక్టు కట్టవలెనన్నా ఇటువంటి ఇంజనీర్ల పట్టిక చాలా ఉపయోగపడుతుంది.

ఒక గోష్ఠిలో మీరు ఈనాడు ఉపయోగింపబడుతూవున్న సామగ్రికిబదులుగా ప్రత్యామ్నాయ సామగ్రి ఉపయోగావకాశాలనుగూర్చి చర్చించారు. నిర్మాణ కార్యాలకు అవసరమైన ముఖ్య సామగ్రి కొరతగావున్నప్పుడు వాటి వినియోగంలో పొదుపు చేసుకోవాలి. ఉదాహరణకు—ఉక్కు నిర్మాణానికి బదులు రీ-ఇన్‌ఫోర్స్‌డ్ కాంక్రీటునూ, రీ-ఇన్‌ఫోర్స్‌డ్ కాంక్రీటు స్థానంలో రాతికట్టడములను, సిమెంటుకు బదులు సున్నపురాయినీ ఉపయోగించేందుకు శ్రద్ధచూపాలి. మీరు పాత మార్గాలనుంచి బైటపడి దేశీయమైన సామగ్రినే, ముఖ్యంగా ప్రాజెక్టు సమీప ప్రాంతంలో లభించే సామగ్రినే ఉపయోగించుకోవాలి. అనవసరమైన అలంకారాలకు, ప్రయోజనంలేని పనులకూ డబ్బు ఖర్చుపెట్టడం నివారించాలి. ఈ విషయాలన్నీ ఇంతకు పూర్వం జరిగిన గోష్ఠులలో చర్చించే వున్నారనుకుంటాను. ఈ గోష్ఠులద్వారా మనం తెలుసుకున్న అంశాలను అమలులో పెట్టాలి. లేకపోతే అవలంబనలేని కారణంచేత చేయబడ్డ సిఫారసులన్నీ కాలదోషంపట్టి విస్మృతి గర్భంలో పడిపోతాయి.

చవుక పద్ధతులు

"మనది పేద దేశం. మన ప్రజలు పేదవారు. అటువంటప్పుడు డాములు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాలు నిర్మించేందుకై మనం చవుకగా, సత్వరంగా పనులుజరిగే పద్ధతులను కనుగొనాలి. నీటి పారుదలకూ, విద్యుచ్ఛక్తికీ రూ. 1,574 కోట్లు కేటాయించాము. అంటే మొత్తం ప్రథమ పంచవర్ష ప్రణాళికపై ఎంత

ఖర్చు పెట్టామో అందులో దాదాపు 70 శాతాన్ని ఇప్పుడు నీటి పారుదలకూ, విద్యుచ్ఛక్తికీ ఖర్చు పెడుతున్నామన్నమాట. మనం పెట్టే ఖర్చులో ప్రతి రూపాయవల్లా హెచ్చు ప్రయోజనాన్ని పొందాలి. అలా జరగాలంటే సక్రమమైన ప్రణాళికా రచన కావాలి. సమగ్రమైన పరిశోధనలు జరగాలి. ఎంత నీరు లభిస్తుందో, సప్లయి డిమాండు ఎంత ఉంటుందో, అరగాణి ప్రాంత మెంతో, వర్షపాతమెంతో మొదలైన వివరాలన్నీ స్పష్టంగా తయారుచేయాలి. గతంలో కొన్ని స్కీములు సవివరంగా నివేదికలు తయారుచేయకుండానే, సరియైన సాంకేతిక పరిశీలన లేకుండానే తయారుచేయబడ్డవి. కొంచెం శ్రద్ధ తీసుకున్నట్లయితే ఇంకా అంతకంటె బాగా నిర్మాణాలు జరుపవచ్చు అనుకుంటాను.

"బహుళార్థ సాధకమైన పెద్ద ప్రాజెక్టును నిర్మించాలంటే దానిసమగ్ర పరిశోధనకూ, పథక రచనకూ రెండేండ్లు మొదలుఅయిదేండ్లు పడుతుంది. నిర్మాణానికి ఐదేండ్లు మొదలు పదేండ్లుపడుతుంది. దానికి ఎంతో ఖర్చు, ఎంతో విదేశమారక ద్రవ్యం కావలసివుంటుంది. దానికయ్యే మొత్తం ఖర్చుతో అన్ని ప్రాంతాలలోనూ చిన్నచిన్న ప్రాజెక్టులు నిర్మిస్తే అంత ప్రయోజనమూ మనకు కలుగదా? ఇలా చేయడంవల్ల ప్రాజెక్టు ప్రయోజనాలు కేవలం ఒక మండలం వరకే లేదాఒక సీమ వరకే పరిమితమై వుండక రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు మేలు కలుగుతుందే. కాబట్టి ఏదేని పెద్ద ప్రాజెక్టు ప్రతిపాదన వొచ్చినప్పుడల్లా, ఏం అది లేకపోతే మరో వీలులేదా? దానికి బదులు చిన్నచిన్న ప్రాజెక్టులు కట్టుకోలేమా? ఈ ప్రశ్నలను మనం వేసుకోవాలి. ఒక్కొక్కప్పుడు భారీ ప్రాజెక్టుల అవసరం వుండేమాట నిజమే. ఎందుకంటే వాటివల్ల బహుళప్రయోజనాలుంటాయి. అట్టి బహుళ ప్రయోజనాలను సిద్ధింపజేసుకోవడానికే భారీప్రాజెక్టు ఉద్దేశింపబడుతుంది. నీటి పారుదల, వరదలనరికట్టడం కాలువల ద్వారా రవాణా, విద్యుత్తు ఉత్పాదన మొదలైన ప్రయోజనాలెన్నో దానివల్ల కలుగుతాయి. అయితే సాధ్యమైనంత వరకు మనం చిన్న ప్రాజెక్టులకూ, మధ్య రకం ప్రాజెక్టులకే ప్రాధాన్యమివ్వాలి. అటు వంటి వాటికి ఖర్చు తక్కువగా వుంటుంది. త్వరలో ప్రయోజనాలు సిద్ధిస్తాయి. వాటికి భారీ యంత్రసామగ్రి అక్కరలేదు. మరి భారీ యంత్రసామగ్రిని పొందాలంటే మాటలు కాదు. ఎక్కడికో ఆర్డరివ్వాలి, వారు సప్లయిచేయాలి. అది ఈ దేశానికి చేరాలి, ఈ చిక్కులన్నీ వుంటాయి. కాబట్టి మన ఇంజనీర్లు కొంచెం శ్రమ పడి స్థానిక వనరులను స్థానిక ప్రయోజనాల కొరకు తక్కువ ఖర్చుతో వినియోగానికి తెచ్చే పద్ధతులను ఆలోచించాలి, పెద్దపెద్ద స్కీముల కంటె చిన్నచిన్న నదులకూ వాగులకు కట్టలు కట్టడం, ఇప్పుడున్న చెరువులనూ బావులనూ మరమ్మతుచేసి వాటి వల్ల తగుఫలితాలు పొందడం, వీలైన చోట్ల కొత్త బావులు త్రవ్వి భూమిలోని నీటిని వినియోగానికి తెచ్చుకోవడం—ఇలాంటి పనులకు ఈ నాడు మనం ప్రాధాన్యమివ్వాలి. అయితే దూరపు కొండలునునుపు అన్నట్లు ఏదో పెద్ద ప్రాజెక్టు అనే సరికిమనం ఇక దాన్నేపట్టుకొని కాలయాపనచేస్తూ వుంటాము గాని, సద్యోఫలితాన్ని ఆలోచించము. వెంటనే దేశానికి ఏం కావాలో చూడము, ఏవో ఒకటి రెండు చక్కని పెద్ద ప్రాజెక్టులు కట్టినంత మాత్రం చేత దేశ ఉత్పాదక శక్తి హెచ్చదు. ఉత్పాదనాశక్తి పెరగాలంటే జాత్యభివృద్ధికి సంబంధించిన వివిధ రంగాలలో రాశి ప్రధానంగా, పరిమాణం ముఖ్యలక్ష్యంగా కృషి జరగాలి. మనకు గల మానవశక్తి అపారమైంది. మన ప్రకృతి సంపద ఎనలేనిది. మానవశక్తినంతా ఉత్పాద్యానా కారానికి సమీకరించినట్లయితే ఇంత వరకు అనుకుంటూవున్న లక్ష్యాలకంటె ఇంకా పెద్ద లక్ష్యాలనే సాధించగలం. దేశంలో దూరదూర ప్రాంతాలలో వ్యాపితమైవున్న మానవ బలగాన్నీ, ప్రకృతి వనరులనూ స్వయం సహాయం, పరస్పర సహాయం మొదలగు కార్యక్రమాల ద్వారా జాతీయాభివృద్ధిని సాధించగలం.

పథక రచన సమయంలోనూ, పథకాన్ని అమలు జరుపునపుడూ, ప్రజాసహకారాన్ని ఎలాపొందాలో ఆలోచించాలి. దేశంలో అభివృద్ధిపని జరుగుతూవుందన్న భావం ప్రజాల్లో కలుగాలి. అవి తమ మేలుకేనని విశ్వసించివారు ఆ కార్యక్రమాల్లో పాల్గొనాలి. కొన్ని చోట్ల సహకార సంస్థలు, పంచాయతీలు ప్రశంసనీయమైన కృషిచేశాయి. ప్రజోత్సాహం కార్యరూపం ధరించేట్టు చేయడానికి పెద్ద కృషి అవసరం. ఒక ప్రాజెక్టును ప్రజలు ఆమోదించి, దానివల్ల కలిగే లాభాలను తెలుసుకొన్నారంటే వారు ఎంత సుంకం విధింపునైనా సంతోషంగానే చెలిస్తారు. కాబట్టి మనముందున్న ప్రతిపాదనలనూ పథకాలనూ ప్రజలముందు పెట్టి వారికి నచ్చజెప్పి వారి ఆమోదం పొందడంలో శక్తివంచన ఏమైనా వుంటే అదిమనలోనే వుంటుంది. ఇందుకు కొన్ని ప్రాజెక్టులలో విని యోగం లేకుండా నిలవవుండిపోతూవున్న నీరే సరియైన నిదర్శనం.

నీటిని సద్వినియోగానికి తెచ్చుకోవడం ఈ నాడు మనముందున్న సమస్య. మన నీటి వనర్లను భూమికి చెరుపు కలుగకుండా ఎలా ఉపయోగించాలో ఆలోచించాలి. నీరు వ్యర్థమైందంటే భూములు కూడా వ్యర్థమయ్యాయన్నమాటే. కనుక పొలాలకు నీరు గొని పొయ్యే పద్ధతి నిర్దుష్టంగా వుండాలి. చుక్కనీరు వృధాపోకూడదు. మన ప్రాజెక్టుల నీటిలో దాదాపు నూటికి 40 వంతులు నీటిని కాలువలే పీల్చుకుంటాయని ప్రవీణుల అంచనా. అందుచేత కాలువలకు లైనింగువేసి ఈ నష్టాన్ని నాలుగింట మూడు వంతులు తగ్గించవచ్చు. ఈ విషయంలో జాతీయ వికాస కేంద్రాలు సామాజికాభివృద్ధి కేంద్రాలు సహాయపడవొచ్చు. కాలువల వల్ల లాభం పొందే వారు గ్రామస్తులు కాబట్టి లైనింగు పనివారు చేసుకోవడం మంచిదని ప్రోత్సహించవచ్చు. ఈ విధంగా చేయడం వల్ల అనీటినే ఇంకా హెచ్చు భూములకు సర్దవచ్చు. నీటి పారుదల పద్ధతులు భూమికీ, అందులోవేసే పైరులకూ అనుగుణంగా వుండాలి. చక్కని నీటి పారుదల విధానమేదంటే రైతు ఎక్కడ, ఎప్పుడు, ఏ పరిమాణంలో నీరు కావాలని అనుకొంటే అక్కడికి సప్లయి చేసేదే ఉత్తమవిధానం.

భూమిలోపలి నీటి వినియోగం

"నదీజలాలతో పాటు భూమిలోపలి నీటిని కూడా మనం వినియోగించుకోవాలి. భూమిలో ఎంతో నీరు వుంది. ఈ వనర్లు అంచెనా వేయబడాలి. గొట్టపు బావులవల్ల మనకు కొంత అంచెనా తెలుస్తూవుందిగాని అది పరిమితంగా వున్నది. ఇంకా హెచ్చు సమాచార సేకరణకు ప్రయత్నాలు జరగాలి.

"ప్రస్తుతం అతిగతీ లేకుండా పడివున్న నీటివనర్లను బాగుపరచి వినియోగానికి తెచ్చుకోవడం చాలాముఖ్యమైన అంశం. మీ చర్చనీయాంశాలలో కృషించి ఎండిపోతూన్న నదులను గూర్చిన విషయం వుందనుకొంటాను. మన రాష్ట్రంలో 58,527 చెరువులున్నవి. వాటిలో కొన్ని చాలా యేండ్లనుంచీ నిరుపయోగంగా పడివున్నాయి. నీటి పారుదల పనులఅ అవుతూవున్న హెచ్చు ఖర్చు దృష్ట్యా ఎంత చిన్న నీటి వనరు అయినా సరే, దానిని జాగ్రత్తగా కాపాడుకొని దానివల్ల ప్రయోజనం పొందుతూవుండాలి. కనుక చెరువుల నిర్వహణలో పంచాయతీలు సహాయపడవచ్చు. చెరువులు పంచాయితీలలోనే వుంటాయి గనుక ఈ పనివారికి సులభసాధ్యమే. అట్టి చెరువుల మరమ్మతుకు ప్రభుత్వం తోడ్పడాలి. పాత నీటి వనర్లను మరమ్మతు చేస్తూపోతే మనకు కొన్నివేల ఏండ్లనాటి చెరువులు, కుంటలు కన్పిస్తాయి. అసలు మనదేశంలో చరిత్ర ఎంత ప్రాచీనమైనదో నీటి పారుదల నిర్మాణాలు కూడా అంతే పురాతనమైనవి. తుంగభద్ర డామువద్ద కొన్ని శతాబ్దాలనాటి సాగు నీటి కాలువలు కన్పిస్తాయి. దక్షిణ భారతదేశంలో దాదాపు 2,000 ఏండ్లక్రిందటే నీటి పారుదల విధానం అమలులో వుండేది. ఒకానొక నది నీరు ఒక శతాబ్దం క్రిందట ఒక్క చుక్కకూడా సముద్రంలో పడేదికాదని ఈ మధ్య ఒకరు నాతో అన్నారు. మన పూర్వీకులు నీటిని అంత జాగ్రత్తగా వాడుకొనేవారు.

దేశంలో అన్ని ప్రాంతాలలో కొత్తనీటి పారుదల సౌకర్యాలను కల్పించడానికి ప్రయత్నాలు సాగవలసిందే. దానితోపాటు ప్రస్తుతమున్న వనర్లు కూడా సద్వినియోగం కావాలి. ఇందుకు సమన్వీకృత కృషి జరగాలి. ఒక ప్రాజెక్టును నిర్మించేముందు, దాన్ని పూర్తిచేసే ముందు, దాని నీటిని, దానివల్ల లభించే విద్యుచ్ఛక్తిని ఎలా వినియోగించుకోవాలో ఆహార వ్యవసాయ శాఖలు, సామాజికాభివృద్ధి శాఖ, పరిశ్రమలు, నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖలు ముందుగానే పథకాలు వేసుకోవాలి. ఒక్కొక్కచోట వివిధ పైరులను, కొత్త పరిశ్రమలను లేదా కొత్త వృత్తులను ప్రవేశపెట్టవలసి వుంటుంది. ఇలాంటి కృషివల్ల ప్రజాజీవితానికి సంబంధించిన అన్ని అంశాలకూ ఉపయోగపడే సమగ్ర కార్యక్రమం రూపొందే వీలుంది.

వరదల అదుపు.

"ఒక్కొక్కప్పుడు నీరు ఎక్కువైనా ప్రమాదమే. నేను అనేది నీరు నిలిచి వుండడంకాదు. అదికూడా దేశంలో కొన్నిచోట్ల సమస్యగానే వుందనుకోండి. నేను చెప్పేది నదులలో వచ్చే వరదలను గూర్చి. అట్టి వరదలవల్ల ఆ ప్రాంతంలో వుండేవారికి ఏంతో నష్టం కలుగుతూ వుంటుంది. ఈ యేడు అస్సాంలో, కాశ్మీరులో వరద లొచ్చాయి. గత సంవత్సరం బీహారులో, ఉత్తర ప్రదేశ్‌లో వరద లొచ్చాయి. అంతకు క్రితం పంజాబులో. వర్షాలు ఎక్కువగా వున్న యేడు వరదలవల్ల మన పైరు పంటలకూ, మన జీవనానికీ నష్టం కలుగకుండా తగు పద్ధతులు ఆలోచించాలి. ఈ పని ఏ ఒక్క రాష్ట్రమో చేయలేదు. బహుశా ప్రాంతీయ మండళ్లు ఈ పని చేయగలవనుకుంటాను. మూడు లేదా నాలుగు రాష్ట్రాలు సమైక్యంగా తమ వనరులను సమీకరించి వరదలను అదుపులో పెట్టవచ్చు. ఈ సందర్భంలో అడవులు చాలా ఉపయోగపడతాయి. అడవులను నరికేస్తూ పోకూడదు. వాటిని ఎప్పటి కప్పుడు దీక్షతో పెంపొందించుకుంటూ పోవాలి.

"వర్షాలకూ, నీటికీ రాష్ట్రీయ ప్రాంతీయ సరిహద్దులంటూ వుండవు. ఈ మధ్య కొంతకాలం క్రితం పాకిస్తానులో పెద్ద పెట్టున వరద లొచ్చాయి. ఆ వరదలే ఇవతలి ప్రాంతం మీద కూడా పడి ఇటువైపువారి ఇండ్లను, ఆస్తిపాస్తులను నష్టపరిచాయి. మొత్తంపై రెండు దేశాలకూ గొప్ప నష్టం, పెద్ద విపత్తు సంభవించాయి. శాశ్వతమై పోయిన యీ విపత్తు నివారణకై ఉభయ దేశాలవారు ఒకచోట సమావేశమై సమర్థమైన ఒక పద్ధతి ఆలోచిస్తే ఎంత బాగుండు. దీనివల్ల ప్రతి సంవత్సరం మూటాముల్లే కట్టుకొని ఒక గమ్యమంటూ ఒక భవిష్యత్తంటూ లేకుండా పసిబిడ్డ బాలాదితో దుఃఖంతో ఏడ్పులతో తరలిపోయే జనానికి ఎంతైనామేలు కలుగుతుంది."


అవినీతి లంచగొండితనం ఏ రూపంలోనూ వుండకూడదని హెచ్చరిక చేసిన మీదట గవర్నరు తమ ప్రసంగాన్ని ఇలా ముగించారు.—

"ఈ ప్రాజెక్టులను మనం మన కొత్త కోవెలలుగా భావిస్తున్నాము. అటువంటప్పుడు వాటి నిర్మాణానికి ఉపయోగింపబడే ప్రతి రాయి పవిత్రత కలిగివుండాలి. అది మన నిజాయితీ నుంచి, కృషినుంచీ రూపొందినదై వుండాలి. ధనపిశాచం ఆరాధనా దైవం కాకూడదు. రాబోయ్యే తరాలవారు మనం చేసిన పనిని చూచి 'మన పూర్వీకులు మనం సుఖంగా, నిజాయితీతో, సత్ప్రవర్తనతో జీవించడానికి ఎలా నిర్విరామ కృషిచేసి ఎంత సంపత్సమృద్ధమైన దేశాన్ని మనకిచ్చి పోయారు', అనుకునేట్టుగా వుండాలి".

ప్రణాళికా ప్రచార వారోత్సవాలు

రాష్ట్రమంతటా 1959 వ సం॥ జూలై 12 వ తేదీ మొదలు 1959 వ సం॥ జూలై 18 వరకు ప్రణాళికా ప్రచార వారోత్సవాలు మహోత్సాహపూరితంగా జరిగాయి. సర్వ ప్రాంతాల ప్రజలు ఈ వారోత్సవాల సందర్భంలో ప్రణాళికపట్ల, అది అమలు జరుగుతూవున్న వైనంపట్ల మిక్కిలి శ్రద్ధాసక్తులు కనబరిచారు.

హైద్రాబాదు, సికింద్రాబాదు, జంటనగరాలలో ఈ వారోత్సవాలను జరుపడానికై చాలా విస్తృతమైన కార్యక్రమం సిద్ధంచేయబడింది. 1959 వ సం॥ జూలై 12 వ తేదీ ఆదివారం సాయంత్రం బర్కత్‌పూరాలోని ఆంధ్ర యువతీమండలి హాలులో ఆహూతులైన ప్రేక్షకుల సమక్షంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ఈ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సభలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళికల శాఖల మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, విద్యామంత్రి శ్రీ యస్ బి. పి పట్టాభి రామారావుగారలు ప్రణాళికల అమలులో ప్రజలు భాగస్వాములు కావలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. పార్లమెంటు సభ్యులు శ్రీ మీర్ అక్బరలీఖాన్, సుప్రసిద్ధ సినీతార శ్రీమతి అంజలిదేవి



12-7-59 న హైదరాబాదులో గవర్నరు ప్రణాళికా ప్రచారోత్సవాన్ని ప్రారంభించారు.

గారలు కూడా ప్రసంగిచారు. గవర్నరు '1959 వ రిపబ్లిక్ దినోత్సవం' బహుమతులను పంచిపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ ఐ. సి. ఎస్. గారు కృతజ్ఞతాభివందనాలు సమర్పించడంతో సభ ముగిసింది.

మరుసటి రోజు పాఠశాలల దినోత్సవం. ఆనాడు సకల కళాశాలల, ఉన్నత పాఠశాలల, మాధ్యమిక పాఠశాలల, ప్రాథమిక పాఠశాలల, ట్రెయినింగు పాఠశాలల్లోని విద్యార్థులు, అధ్యాపకులు తరగతివారీగా ప్రణాళికను గూర్చి వక్తృత్వగోష్టులు జరుపుకున్నారు. వస్తు ప్రదర్శన మైదానంలో బహిరంగ సభ జరిగింది. ఈ పాఠశాలల దినోత్సవ కార్యక్రమంలో ప్రణాళికను గూర్చిన ప్రసంగాలు, గీతావళి, నృత్యాలు కూడా జరిగాయి.

మూడవరోజు స్త్రీలు, బాలల దినోత్సవం స్త్రీ జనాభ్యుదయ శాఖ, ఆంధ్ర యువతీ మండలి, రాష్ట్ర సంఘ సంక్షేమ సలహా బోర్డుల సంయుక్తాధ్వర్యాన జరిగింది. శ్రీమతి యన్. సంజీవరెడ్డి ప్రదర్శనాన్ని ప్రారంభించారు. స్త్రీ జనాభ్యుదయ శాఖ డైరెక్టరు కుమారి జమునాబాయి, డా. జుబేదాయజ్దాని, శ్రీమతి ప్రేమలతా గుప్త, శ్రీమతి అమ్మన్నరాజా యం. యల్. ఎ., శ్రీమతి రోధామిస్త్రీ, శ్రీమతి అసీమా కమల్, శ్రీమతి సీతాకుమారి యం. యల్. ఎ. గారలు ప్రసగించారు. బాలలకు బహుమతులు, మిఠాయీలు పంచిపెట్టబడ్డవి.

నాల్గవ రోజు మునిసిపల్ కార్పొరేషనుల దినోత్సవం - హైదరాబాదు కార్పొరేషన్ హాలులో బహిరంగ సభ జరిగింది. రాష్ట్ర స్థానిక పరిపాలనా మంత్రి శ్రీ డి. సంజీవయ్య, కార్పొరేషన్ మేయరుగారలు ప్రసంగించారు. వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో గెలుపొందినవారికి బహుమతి ప్రదానంగా వింపబడింది.

ఐదవ రోజు ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు ప్రణాళిక వేదికను జరిపారు. విశ్వవిద్యాలయోపాధ్యాయులు శ్రీ డి. యస్. రెడ్డి గారి అధ్యక్షతన చర్చా గోష్టి జరిగింది. అందులో పలువురు విశ్వవిద్యాలయోపన్యాసకులు భారత దేశ పంచవర్ష ప్రణాళికను గూర్చి ప్రసంగించారు.

ఆరవ రోజు వ్యవసాయకుల దినోత్సవం ప్యాలెస్ టాకీసులో రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ వి. తిమ్మారెడ్డిగారి అధ్యక్షతన ఫిలిం ప్రదర్శనం జరిగింది.

చివరి రోజు సంగీత నాటక అకాడమీ వారిది. ఆనాడు ఆంధ్ర యువతీ మండలి హాలులో పద్మశ్రీ స్థానం నరసింహారావుగారి దర్శకత్వాన శ్రీ మల్లాది వెంకట కృష్ణశర్మగారిచే రచింపబడ్డ "గ్రామ సీమ" అను నాటకం ప్రదర్శింపబడింది. రాష్ట్ర విద్యా సంఘసంక్షేమ, సమాచారశాఖల మంత్రి శ్రీ యస్. బి. వి. పట్టాభి రామారావుగారు సభకు అధ్యక్షులుగా వ్యవహరించారు.

జిల్లాలలో కూడా గొప్ప సంరంభంతో ప్రణాళిక ప్రచార వారోత్సవాలు జరిగినట్లు వార్తలు తెలుపుతూ వున్నాయి.

శ్రీకాకుళం.

జిల్లా కలెక్టర్ శ్రీ హాషిం అలీఖాన్ ఐ. ఎ. ఎస్. 1959 వ సం॥ జూలై 12 వ తేదీన మునిసిపల్ హైస్కూలులో శ్రీ ఆర్. యల్. యన్. దొర. ఎం. ఎల్. ఎ. గారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ప్రణాళిక ప్రచార వారోత్సవాలను ప్రారంభించారు. శ్రీ పి. యస్. నారాయణ ఎం. ఎల్. ఎ. "స్వరాజ్యం" పత్రిక సంపాదకులు శ్రీ కె. వి. సుబ్బారావు, ఇతర అధికార్లు ప్రసంగించారు. ప్రజా భాగస్వామ్య దినోత్సవంనాడు జిల్లా కలెక్టరు వివిధ పోటీలలో గెల్చినవారికి బహుమతులు పంచిపెట్టారు. బహిరంగ సభకు శ్రీ యల్. లక్ష్మణదాసు ఎం. ఎల్. ఎ. అధ్యక్షత వహించారు. సభలో శ్రీ సి. హెచ్. సత్యనారాయణ ఎం.ఎల్.ఎ., శ్రీ కె. సుబ్బారావు, శ్రీ టి. రాఘవదాసు ఎం. ఎల్. సి. గారలు ప్రసంగించారు.

వారోత్సవాల చివరిరోజున షేర్ మహమ్మద్‌పురం బ్లాకులోని బుడుమూరు గ్రామంలో ఒక నీటిపారుదల సహకార సంఘస్థాపనకు జరగవలసిన ఏర్పాట్లకు తుది రూపమివ్వబడింది.

పాలకొండ 1 వ దశ బ్లాకు కేంద్రంలో ప్రభుత్వాధికార్లు శ్రమదానంలో పాల్గొని రోడ్డు పనిచేశారు. సాయంత్రం జరిగిన బహిరంగ సభలో పలువురు వక్తలు ప్రణాళిక అమలులో ప్రజల బాధ్యత అను అంశమును గూర్చి ప్రసంగించారు.

షేర్ మహమ్మద్‌పురం బ్లాకులోని అచ్చుపోలవలస గ్రామంలో ఒక బహుళార్థ సాధక సహకార సంఘానికి ప్రారంభోత్సవం చేయబడింది. వ్యవసాయోత్పత్తులను అధికం చేయడంలో సహకార సంఘాల పాత్రను గూర్చి శ్రీ సి. హెచ్. సత్యనారాయణ యం. యల్. ఎ. గారు ప్రసంగించారు.

కర్నూలు

జిల్లా కలెక్టరు శ్రీ బి. యఫ్. దిత్తియా, ఐ. ఎ. యస్. ఒక బహిరంగ సభలో వారోత్సవాలను ప్రారంభించారు. సభలో శ్రీ ఇ. అయ్యపరెడ్డి, యం. యల్. ఎ. ఇతర అధికార్లు ప్రసంగించారు.

పాఠశాలల దినోత్సవం నాడు కర్నూలు గవర్నమెంటు ట్రెయినింగ్ కాలేజీ ప్రిన్సిపాలు శ్రీ యల్. బుల్లెయ్యగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

ప్రజాభాగస్వామ్య దినోత్సవం నాడు హరిజన వాడలలో పారిశుద్ధ్య కార్యక్రమం అమలు జరుపబడింది. హరిజనుల పిల్లలకు స్నానాలు చేయించడం జరిగింది. శ్రీ యం. సుబ్బారెడ్డి యం. యల్. సి. గారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. డిస్ట్రిక్టు ప్రాజెక్టు ఇంప్లిమెంటింగ్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి పెరీన్ దిత్తియా బహుమతులు పంచిపెట్టారు.

అనంతపురం.

జిల్లా ప్లానింగ్, దెవలప్‌మెంటు కమిటీ వుపాధ్యక్షులు శ్రీ కె. వి. వేమారెడ్డి, యం.యల్.ఎ., గారు ప్రణాళిక ప్రచార వారోత్సవాలకు

ప్రారంభోత్సవం చేశారు. లలితకళా పరిషత్తు భవనంలో ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది. నాటి రాత్రి ప్రభుత్వ బహూకార్థ సాధకోన్నత పాఠశాల విద్యార్థులు నాటకం ప్రదర్శించారు.

నిజామాబాదు

పంచవర్ష ప్రణాళికల ప్రగతిని తెలిపే పటాలతో, అట్టలతో, ధ్వజాలతో ఊరేగింపు తీయబడింది. బహిరంగ సభకు శ్రీ హనుమంతరెడ్డి, యం. యల్. సి. అధ్యక్షత వహించారు. శ్రీ దావర్ హుసేన్ యం.యల్.ఎ. ఇతర అధికార్లు ప్రసగించారు. వైజ్ఞానిక ప్రదర్శనలుకూడా జరిగాయి.

బాన్స్వాడ పంచాయతీ సమితి బ్లాకులో కమ్యూనిటీ సెంటరులో సమితి అధ్యక్షులు శ్రీ యస్. లింగయ్య గుప్తగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. పలువురు ఉపన్యాసకులు ప్రజా జీవితంలో ప్రణాళికలకు గల ప్రాముఖ్యమును వివరిస్తూ ప్రసంగించారు.

పశ్చిమ గోదావరి

జిల్లా ప్లానింగ్ డెవలప్‌మెంట్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ పి. వెంకటనారాయణ, ప్రణాళిక వారోత్సవాలను ప్రారంభించారు. కుమారి మోతే వేదకుమారి, యం. పి. ప్రణాళికా ప్రదర్శనమును ప్రారంభించారు. ప్రణాళిక ప్రచార వారోత్సవ ప్రాముఖ్యతను గూర్చి, ప్రణాళిక ప్రగతి, సాధించిన, ఫలితములను గూర్చి ఒక కరపత్రం ద్వారా హెచ్చుగా ప్రచారం చేయబడింది. ఏలూరులోని కట్టమంచి రామలింగారెడ్డి కళాశాలలో కాలేజీ విద్యార్థుల వక్తృత్వ పోటీ జరిగింది. రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి విద్యార్థుల సభలో ప్రసంగించి, వక్తృత్వ పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు. ఈ సభకు జిల్లా కలెక్టరు శ్రీ దిల్ సుఖ్‌రామ్, శ్రీ ఎ. బాపినీడు, యం. యల్. ఎ. శ్రీ యం. రంగయ్య, యం. యల్. ఎ., శ్రీ కె. వి. కృష్ణావతారం, యం. యల్. ఎ., గోపన్న పాలెం ఎక్స్టెన్షన్ ట్రెయినింగ్ సెంటర్ ప్రిన్సిపాలు శ్రీ పి. వి. చింతామణి, జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ ఎ. గంగరాజు, తదితర అధికార ప్రముఖులు విచ్చేశారు. సభానంతరం "మానవుడు" అను నాటకం ప్రదర్శింపబడింది.

విశాఖపట్నం

ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిష్ట్రారు శ్రీ కె. వి. గోపాలస్వామి గారు ప్రణాళిక వారోత్సవాలను ప్రారంభించారు. సభకు జిల్లా కలెక్టరు శ్రీ ఐ. జె. నాయుడు, ఐ. ఎ. యస్. అధ్యక్షత వహించారు. సభలో ఆంధ్ర విశ్వవిద్యాలయ అర్థశాస్త్రాధ్యాపకులు డా. డి. వి. శ్రీరమణ, జి. జగన్నాధరాజు, యం. యల్. ఎ.



బాలల విన్యాసం—ఏలూరులో ప్రణాళికా ప్రచార వారోత్సవం సందర్భంలో ఏర్పాటు చేయబడింది.

యితర అధికార అనధికార ప్రముఖులు ప్రథమ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలలో దేశం సాధించిన సత్ఫలితాలను గూర్చి ప్రసంగించారు.

ఖమ్మం

జిల్లా కలెక్టరు శ్రీ సయ్యద్ హాషిమ్ అలీ జ్యోతిని వెలిగించి ప్రణాళిక వారోత్సవాలను ప్రారంభించారు. ప్రారంభోత్సవ సభకు ముందు అలంకృత వాహనాలతో ధ్వజములతో ఒక మైలు పొడవు ఊరేగింపు తీయబడింది.

ఖమ్మంలోని యస్. ఆర్. అండ్ బి. జి. యన్. ఆర్. కళాశాల ప్రిన్సిపాలు శ్రీ కె. వై. యల్. నరసింహారావుగారు పాఠశాలల దినోత్సవ సభలో అధ్యక్షోపన్యాసం గావించారు. శ్రీ హీరాలాల్ మోరియా తదితర అనధికార ప్రముఖులు సభలో ప్రసంగించారు.

ఈ వారోత్సవాల సందర్భంలో తిరుమలాయపాలెం గ్రామస్థులు శ్రమదానంలో పాల్గొని, ఒకటిన్నర మైలు పొడవు రోడ్డు వేశారు.

జిల్లా కలెక్టరు జిల్లా సమాచార కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవానికి అనేకమంది పురప్రముఖులు, జిల్లా అధికార్లు విచ్చేశారు.

ప్రజాభాగస్వామ్య దినోత్సవంనాడు అధికార్లు, అనధికార్లు శ్రమదానంతో డిప్యూటీ కలెక్టరు ఆఫీసు నుంచి నరసింహస్వామి ఆలయం వరకు మూడు ఫర్లాంగుల రోడ్డు వేశారు.

నల్లగొండ

జిల్లా కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ ఐ. ఎ. యస్. ప్రణాళిక ప్రచార వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సభకు చాలామంది ప్రేక్షకులు విచ్చేసినారు. సభలో జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ జి. యస్. రెడ్డి, తదితరులు ప్రసంగించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన వాహనాలతో, పోలీసు బ్యాండుతో ఊరేగింపు తీయబడింది.

నాగార్జున కాలేజీలో పంచవర్ష ప్రణాళికలను గూర్చిన గోష్ఠి జరిగింది. శ్రీ పి. వి. రంగారావు అధ్యక్షత వహించారు. కాలేజీ ప్రిన్సిపాలు శ్రీ జె. సి. కామేశ్వరరావు గోష్ఠిని ప్రారంభించారు.

పాఠశాలల దినోత్సవంనాడు నల్లగొండ బహుళార్థ సాధకోన్నత పాఠశాలలో నల్లగొండ సెషన్సు జడ్జి శ్రీ విఠల్‌రావు కోరట్కర్, బార్-అట్-లా గారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

మహబూబునగర్

జిల్లా కలెక్టరు శ్రీ బి. వెంకటరత్నం, ఐ. ఎ. యస్. గారి నాయకత్వాన హరిజనవాడలో శ్రమదానం జరిగింది. బాలబాలికలు, అధికార్లు, అనధికార్లు వీధులను వూడ్చి, శుభ్రపరిచారు. జిల్లా కలెక్టరు హరిజన కుటుంబాల సభలో ప్రసంగించారు.

ప్రభుత్వ బహుళార్థసాధకోన్నత పాఠశాలలో అనేక పాఠశాలల విద్యార్థులకు వక్తృత్వ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో గెల్చిన వారికి బహుమతు లివ్వబడ్డాయి.

దేవరకదరలో బహిరంగ సభ జరిగింది. కొన్ని వందలమంది గ్రామీణులు సభలో పాల్గొన్నారు.

జడ్చర్ల ప్రీ ఎక్స్‌టెన్షన్ బ్లాకులోని తాడిపత్రి గ్రామంలో వెయ్యి మంది గ్రామస్థులు శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

జడ్చర్ల ప్రీ ఎక్స్‌టెన్షన్ బ్లాకు అధ్వర్యాన జరిగిన శ్రమదానంలో ఒకటిన్నర మైళ్ళ నిడివి రోడ్డు వేయబడింది. కలెక్టరుకూడా శ్రమదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టరు, టౌన్ మునిసిపల్ చైర్మన్ శ్రీ కొత్త కేశవులు, మండల కాంగ్రెసు కమిటీకి చెందిన శ్రీ యోగానందం గారలు ప్రసంగించారు.

మెదక్

జిల్లా కలెక్టరు శ్రీ యస్. కె. సేట్, ఐ. ఎ. యస్. వారోత్సవాలను ప్రారంభించారు. పటన్‌చెర్వు బ్లాకు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ పి. రామచంద్రారెడ్డి, శ్రీ జె. రామారెడ్డి, యితర అధికార ప్రముఖులు సభలో ప్రసంగించారు.

పాఠశాలల దినోత్సవంనాడు సంగారెడ్డి ప్రభుత్వోన్నత పాఠశాలలో జిల్లా కలెక్టరు విద్యార్థుల సభలో ప్రసంగించారు.

సంగారెడ్డి జిల్లా జైలులో బుర్రకథ చెప్పబడింది. ఫిల్ము ప్రదర్శనం జరిగింది.

వారోత్సవాల చివరి రోజున శ్రీ జె. రామారెడ్డిగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులు, ఇతర అధికార్లు సభలో మాట్లాడారు.

వరంగల్

ప్రణాళిక ప్రచార వారోత్సవాలను జిల్లా కలెక్టరు శ్రీ మొహసిన్ బిన్ షబీర్, ఐ. ఎ. యస్. ప్రారంభించారు. సభకు శ్రీ కాళోజీ రామేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ షుకూర్‌బేగ్, ఎం. ఎల్. ఎ. శ్రీ హయగ్రీవాచారి, ఎం. ఎల్. ఎ., శ్రీమతి కనకరత్నమ్మ, ఎం. ఎల్. ఎ. గారలు ప్రసంగించారు.

పరకాల 1 వ దశ బ్లాకులో విద్యార్థులు, అధికారులు, అనధికారులు పంచవర్ష ప్రణాళికలు సాధించిన ఫలితాలను గూర్చిన నినాదాలు చేస్తూ పెద్ద వూరేగింపు తీశారు. సాయంత్రం శ్రీ కె. కేశవరెడ్డి, ఎం. ఎల్. ఎ. అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. పలువురు ప్రముఖులు ప్రసంగించారు.

కృష్ణా

మచిలీపట్నం పురమందిరంలో జిల్లా కలెక్టరు శ్రీ బి. సి. గంగోపాధ్యాయ, ఐ. ఎ. యస్. అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. శ్రీయుతులు చిట్టా బాలకృష్ణశాస్త్రి, ఏ. యస్. అవధాని, తది

తరులు ప్రసంగించారు. రాత్రి గూడూరు యువజన క్లబ్బువారు "ఆదర్శ యువకులు" అను నాటకమును ప్రదర్శించారు.

పారశాలల దినోత్సవంనాడు కళాశాలల విద్యార్థులకు వక్తృత్వ పోటీలు జరుపబడినవి. ఇందులో హిందూ కళాశాల, జాతీయ కళాశాల, విజయవాడ లయోలా కళాశాల, విజయవాడ యస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు బహుమతులు పంచిపెట్టారు.

18-7-58 తేదీన పట్టణంలోని స్థానిక సంస్థలు ప్రణాళిక ప్రచారవారోత్సవం జరుపుకున్నాయి. బందరు జాతీయ కళాశాల ప్రిన్సిపాలు శ్రీ యం శివకామయ్య అధ్యక్షత వహించారు. పలువురు పెద్దలు సభలో ప్రసంగించారు.

వారోత్సవ కార్యక్రమాలు సామాజికాభివృద్ధికి సంబంధించిన హరికథాకాలక్షేపాలతోను, బందరు ఆంధ్ర సిస్టర్సు భరతనాట్య ప్రదర్శనంతోను సమాప్తం చెందాయి.



రాష్ట్ర ముఖ్యమంత్రి 1-7-59 న వాల్తేరులో మల్టిపుల్ టెలిఫోను ఎక్స్ఛేంజిని ప్రారంభించారు.

స్వాతంత్ర్య దీప్తి

(శ్రీమతి వాడ్రేవు భానుమతీదేవి)

దేశ స్వాతంత్ర్య దీప్తి కనులార చూడు
వాసికెక్కిన చరిత వేనోళ్లపాడు

అవతార గౌతముని శాంతి రాగాలాప్తి
ఆచార్య శంకరుల సూత్ర భాష్యదీప్తి
ఆర్ష విజ్ఞానమే ఆదర్శ స్ఫూర్తి దేశ॥

ఆర్య చాణక్యుని ఆర్థికావటము
యౌగంధరాయని బుద్ధిపాటవము
అపర్తనీయమే ఆనాటి పరువము దేశ॥

ఛత్రపతి శివరాజు వీరవృత్తాంతము
విక్రమతి ప్రతాపుని మేలి దృష్టాంతము
ఆ యోధగాథలే కవుల కితివృత్తము దేశ॥

భక్త మీరాబాయి జ్ఞాన తులసీదాసు
వర త్యాగరాజు గీటుకొచ్చిన కాసు
సాహితీ తరంగ సంగీత రసధుని దేశ॥

నాయకీ నాగమ్మ రాజకీయ ప్రౌఢి
సాహిణీ చాంద్‌బీ రణరంగ రూఢి
ఆ మహగాథలే కీర్తించు కూడి దేశ॥

రెండు వందల ఏండ్లు పరదాస్యమందు
పండి ఎండిన ముసలి లేడింక నెందు
అండ నిలచిన కండచూపగల కామందు దేశ॥

ఆ మహా విజ్ఞాన ధనము నీ సొమ్ము
ఆ వీరగాథ నీజాతి పరువమ్ము
నిద్రాణమై మసలి కానీకు వమ్ము దేశ॥

శ్వేత జాతి నిన్ను అరచేతనొక్కు ?
స్వాతంత్ర్యమన్నది నా జన్మహక్కు
స్వాదు మూర్తులు తిలక్, దాదాలవాక్కు దేశ॥

రామరాజ్యమ్మనుచు గ్రామగ్రామాన
ఆ మంత్రమూదగా ప్రజల హృదయాన
బాపుజీ కలిగించె జాగృతి రయాన దేశ॥

స్వర్గమో స్వాతంత్ర్య లబ్ధియో నన్నదే
భారతీయుల వాణి తెల్లదొర విన్నదె
పరువు లెత్తిన తీరు మనజాతి కన్నదే దేశ॥

జాతిగతవిభవమ్ము మోసులెత్తాలి
వెదజల్లు దేశాల నీ కళల నెత్తావి
వెలయంగ నీజాతి క్రొత్త తళుకొత్తాలి

దేశ స్వాతంత్ర దీప్తి కనులార చూడు
వాసికెక్కిన చరిత వేనోళ్లపాడు.

అస్పృశ్యతా (నేరముల) చట్టము, 1955

(గత సంచిక తరువాయి)

తరువాతి నేర నిర్ధారణపై హెచ్చు శిక్ష.

11. ఈ శాసనముననుసరించి ఎవరైనను ఇదివరకు ఒక నేరమున దోషియని తీర్పు చేయబడిన అట్టి నేరమున సహాయమొనర్చెనని అపరాధ నిర్ధారణమొనర్పడిన అట్టి ఏదైన నేరము లేక సహాయమునకు సంబంధించి మరల అపరాధ నిర్ధారణ చేయబడిన అట్టి ప్రతి తరువాత నిర్ధారణపై కారాగారవాసము మరియు జుల్మానా రెంటితో శిక్షింపబడదగియుండగలడు.

కొన్ని సందర్భములలో న్యాయస్థానముల సంభావ్యత.

12. ఈ శాసనమును అనుసరించి నొక నేరముగా ఏర్పరుపబడు నేదైన కార్యము రాజ్యాంగము యొక్క అనుచ్ఛేదము 366 యొక్క కలము (24) లో నిర్వచింపబడిన ప్రకారము అనుబంధ జాతి సభ్యునికి సంబంధించి ఒనర్పబడిన వ్యతిరేకముగా ఋజువు పరుపబడిన తప్ప, అట్టి న్యాయస్థాన కార్యము అస్పృశ్యత కారణమున ఒనర్పబడెననుటకు నిశ్చయమని గ్రహింపగలదు.

వ్యావహారిక న్యాయాలయముల (దివానీ అదాలత్) అధికార క్షేత్ర పరిమితి.

13. (1) ఏదైన వ్యావహారిక న్యాయాలయము, ఏదైన దావా లేక చర్యను ఆలోచనకు గైకొనరాదు, లేక సాగింపరాదు, లేక ఏదైన డిక్రీని లేక వుత్తరువును జారీ చేయరాదు. లేక ఏదైన డిక్రీ లేక వుత్తరువును పూర్తిగా లేక కొంత భాగముగా అమలుపరుపరాదు. ఆ హక్కు అట్టి దావా లేక చర్యలో యిమిడియున్న లేక అట్టి డిక్రీ లేక వుత్తరువును జారీచేయుట లేక అట్టి అమలు శాసనముయొక్క షరతులకు ఏ విధముగానైన వ్యతిరేకముగా నున్నచో:

(2) ఏ న్యాయాలయమైనను ఏదైన వ్యవహారమును గూర్చి తీర్పుచేయుటలో లేక ఏదైన డిక్రీ లేక ఉత్తరువును అమలు పరచుటలో, అస్పృశ్యత కారణమున నే వ్యక్తిపైనైన, నేదైన అనర్హతను విధించి ఏదైన సాంప్రదాయమును లేక ఆచారమును గుర్తింపరాదు

వ్యాపార సంస్థలవలని నేరములు

14. (1) ఈ శాసనమును అనుసరించి నొక నేరమును చేయు వ్యక్తియొక్క సంస్థకు చెందినయెడల, ఆ నేరము చేయబడియున్న సమయమున ఆ సంస్థ అధికారములోనున్న ఆ వ్యాపార సంస్థ వ్యవహారము నడుపుటకు ఆ సంస్థ అధికారమునకు బాధ్యుడగు ప్రతి వ్యక్తియు ఆ నేరమునకు సంబంధించి దోషియని భావింపబడగలడు, మరియు వ్యతిరేకముగా చర్య జరుపుటకు పాత్రుడగును. మరియు ఆ ప్రకారముగానే శిక్షింపబడగలడు. షరతు ఏమనగా నీ యుప-పరిచ్ఛేదములో నున్న దేదియు ఆ నేరము అతనికి తెలియకుండగనే చేయబడినదని లేక అట్టి నేరమొనర్చుటను నివారించుటకై యతడు తగిన శ్రద్ధయంతయు గైకొనెనని యతడు రుజువు చేసినయెడల అట్టి యే వ్యక్తినైనను యేదైన శిక్షకు పాత్రుడుగా నొనర్పనేరదు.

(2) ఉప–పరిచ్ఛేదము (1) లో నేదియున్నప్పటికిని, ఈ శాసనము ననుసరించి నొక నేరము ఆ వ్యాపార సంస్థయొక్క యే సంచాలకుని (డైరెక్టరుని), వ్యవస్థాపకుని (మేనేజరుని), కార్యదర్శి లేక ఇతర అధికారి అంగీకారముతో చేయబడియున్న సందర్భమున అట్టి సంచాలకుడు (డైరెక్టరు), వ్యవస్థాపకుడు (మేనేజరు), కార్యదర్శి లేక ఇతర అధికారి కూడా ఆ నేరమునకు సంబంధించిన దోషియని భావింపబడగలడు, మరియు విరుద్ధముగా చర్య తీసుకొనబడుటకు పాత్రుడు కాగలడు; మరియు ఆ ప్రకారమే శిక్ష విధింపబడగలడు.

వివరణము:—ఈ పరిచ్ఛేదముయొక్క అవసరములకై—

(ఎ) "వ్యాపార సంస్థ" అనగా నేదైన సాముదాయక వ్యక్తిత్వముగల సంఘము మరియు ఇందు వ్యాపార సంస్థ లేక వ్యక్తుల ఇతర సంఘము చేరును; మరియు

(బి) ఒక వ్యాపార సంస్థకు సంబంధించి "సంచాలకుడు" అనగా, ఆ వ్యాపార సంస్థలోని యొక భాగస్వామి.

శాసనముననుసరించి విచారణకు పెట్టదగిన మరియు రాజీపరచదగిన నేరములు.

15. నేరప్రక్రియా సంహిత (క్రిమినల్ ప్రొసీజర్ కోడ్), 1908—5 సం॥ 1908 లో నేదియున్నప్పటికిని.—

(ఎ) ఈ శాసనమును అనుసరించి ప్రతి నేరము విచారణకు పెట్టబడదగియుండగలదు, మరియు

(బి) అట్టి ప్రతి నేరము న్యాయస్థానము అనుమతితో రాజీపరుప బడవచ్చును.

ఈ శాసనము ఇతర శాసనములపై అతిశయ ప్రభావము కలిగియుండును.

16 ఈ శాసనములో స్పష్టముగా మరొక విధంగా విధింప బడిననే తప్ప, అప్పటికి అమలులోనున్న ఏదైన శాసనము లేక అట్టి శాసనము లేక ఏదైన నిర్ణయము లేక ఏదైన న్యాయాలయము లేక యితర అధికారవర్గముమూలమున ప్రభావము కలదియైన సాంప్రదాయము, ఆచారము లేక దస్తావేజులో నున్నదానికి పరస్పర విరుద్ధమగు విషయమేదైన యున్నప్పటికిని యీ శాసనము యొక్క షరతులు అమలులో నుండగలవు.

రద్దు.

17. అనుసూచిలో నిర్దిష్టపరుపబడిన శాసనములు, అవి లేక అందులోనున్న నేదైన షరతులు ఈ శాసనము లేక అందులోని ఏదైన షరతులకు అనుగుణముగా లేక విరుద్ధముగా నున్నంత మట్టుకు నిందుమూలముగా రద్దు చేయబడినవి.

అనుసూచి.
(పరిచ్ఛేదము 17 చూడుడు)

1. బీహారు హరిజన పౌర అర్హతల నివారణశాసనము, 1949 (బీహార్ శాసనము 19, సం॥ 1949).

2. బొంబాయి హరిజన సాంఘిక అనర్హతల నివారణ శాసనము 1949 (బొంబాయి శాసనము 10, సం॥ 1947)

3. బొంబాయి హరిజన దేవాలయ ప్రవేశ శాసనము, 1947 (బొంబాయి శాసనము 37, సం॥ 1947).

4. మధ్య ప్రదేశముల మరియు బీరారు అనుసూచిత జాతుల పౌర అనర్హతల నివారణ శాసనము, 1947 (మధ్య ప్రదేశము మరియు బీరారు శాసనము 24, సం॥ 1947).

5. మధ్య ప్రదేశముల మరియు బీరారు దేవాలయ ప్రవేశ అధికార ప్రదాన శాసనము, 1947 (మధ్య ప్రదేశము మరియు బీరారు శాసనము 41, సం॥ 1947).

6. తూర్పు పంజాబు మత విషయక మరియు సాంఘిక అనర్హతల నివారణ శాసనము, 1948 (తూర్పు పంజాబు శాసనము 16, సం॥ 1948).

7. మద్రాసు పౌర అనర్హతల నివారణ శాసనము, 1938 (మద్రాసు శాసనము 20, సం॥ 1938).

8. ఒరిస్సా పౌర అనర్హతల నివారణ శాసనము, 1946 (ఒరిస్సా శాసనము 11, సం॥ 1946).

9. ఒరిస్సా దేవాలయ ప్రవేశ ప్రదాన శాసనము, 1948 (ఒరిస్సా శాసనము 11, సం॥ 1948).

10 సంయుక్త ప్రదేశ సాంఘిక అనర్హతల నివారణ శాసనము,1947 (సంయుక్త ప్రదేశ శాసనము 14, సం॥ 1947).

11. పశ్చిమ బెంగాలు హిందూ సాంఘిక అనర్హతల నివారణ శాసనము, 1948 (పశ్చిమ బెంగాలు శాసనము 37, సం॥ 1948).

12. హైద్రాబాదు హరిజన దేవాలయ ప్రవేశ శాసనము, 1358 ఫసలీ (సంఖ్య 55, సం॥ 1358 ఫసలీ).

13. హైదరాబాదు హరిజన సాంఘిక అనర్హతల నివారణ శాసనము, 1348 ఫసలీ (సంఖ్య 53, సం॥ 1358 ఫసలీ).

14. మధ్యభారత హరిజన అయోగ్యత నివారణ విధానము, సంవత్సరము 2005 (మధ్యభారత శాసనము సంఖ్య 15, సం॥ 1949).

15. పౌర అనర్హతల నివారణ శాసనము, 1943 (మైసూరు శాసనము 42, సం॥ 1943)

16. మైసూరు దేవాలయ ప్రవేశ అధికార ప్రదాన శాసనము, 1948 (మైసూరు శాసనము 14, సం॥ 1948).

17. సౌరాష్ట్ర హరిజన సాంఘికానర్హతల నివారణ అధ్యాదేశము (ఆర్డినెన్సు), (సంఖ్య 40, 1948).

18. తిరువాన్కూరు కొచ్చిను సాంఘికానర్హతల నివారణ శాసనము 14, సం॥ 1048, 1125 (తిరువాన్కూరు కొచ్చిను శాసనము 8, 1125).

19. తిరువాన్కూరు కొచ్చిను దేవాలయ ప్రవేశ అనర్హతల నివారణ శాసనము, 1950 (తిరువాన్కూరు కొచ్చిను శాసనము 37, సం॥ 1950)

20 కూర్గు అనుసూచిత పౌర మరియు సాంఘిక అనర్హతల నివారణ శాసనము, 1949 (కూర్గు శాసనము 1, సం॥ 1949)

21. కూర్గు దేవాలయ ప్రవేశ అధికార ప్రదాన శాసనము 1949 (కూర్గు శాసనము 2, సం॥ 1949).

కె. వై. భండార్కర్,
భారత ప్రభుత్వ కార్యదర్శి.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం

వైశాల్యం	1,060,41 చదరపు మైళ్ళు
జనసంఖ్య	3,12,60,133
పురుషులు	1,57,42,912
స్త్రీలు	1,55,17,221

సగటు వర్షపాతము:

ఆంధ్ర ప్రాంతం	34 6 అంగుళాలు
తెలంగాణా	36 7 ,,
అరణ్య ప్రదేశం	1,40,26,000 ఎకరాలు
జిల్లాలు ...	20
తాలూకాలు	183
రెవిన్యూ సర్కిళ్లు	1,000
పట్టణాలు ..	293
గ్రామాలు	26,450
పంటలక్రింది ప్రదేశం ...	2,93,81,000 ఎకరాలు
1955-56 లో నీటి పారుదలను పొందిన ప్రదేశం	66 8 లక్షల ఎకరాలు
కోళ్ళ సంఖ్య	42,42,655
1958-59 లో వుత్పత్తిఅయిన ఆహారధాన్యాలు	61 56 లక్షల టన్నులు
పాల వుత్పత్తి	15 5 లక్షల గాలన్లు
రైలు మార్గాలు	2,902 మైళ్లు
జాతీయ రహదార్లు	1,409 ,,
రాష్ట్ర రహదార్లు	2,072 ,,
జిల్లా పెద్ద రోడ్లు ..	2,527 ,,
జిల్లా ఇతర రోడ్లు ..	3,458 ,,
పాఠశాలలు .	28,000
కళాశాలలు ..	64
వృత్తి విద్యా కళాశాలలు .	31
ద్వితీయ పంచ వర్ష ప్రణాళిక ప్రమాణం ...	రూ 175 37 కోట్లు

1959-60 బడ్జెటు:

ఆదాయం .. .	రూ 71 29 కోట్లు
వ్యయం .. .	,, 71 66 ,,
పెట్టుబడి ఖర్చు .. .	,, 28·30 ,,

